

ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాలు

నగరంలోని కాకతీయ నగర్‌లో ఈనెల 9వతేదీ అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి.. ఇంటి ఎదుట ఉన్న బైక్‌ను తీసుకొని పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా అన్ని రోడ్లపై ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. శివారులోని ఒక పెట్రోల్ బంక్‌లో ఉన్న కెమెరాలో నిందితుడి దృశ్యాలు నిక్షిప్తమయ్యాయి. అతనిని గుర్తించి వారంలో పట్టుకుని చోరీ సొత్తు మొత్తం రికవరీ చేశారు.

ఇల్లు అద్దెకు కావాలంటూ వచ్చిన ఓ యువకుడు ఇంటి యజమాని అయిన వృద్ధురాలిపై దాడి చేసి దోపిడీకి పాల్పడ్డాడు. ఈ ఘటన కొద్ది రోజుల క్రితం నగరంలోని ఏనుగు చెట్టు సెంటర్ సమీపంలో చోటుచేసుకుంది. కేసు ఛేదనకు ప్రైవేటు సీసీ ఫుటేజీ ఆధారమైంది. దర్యాప్తు పురోగతిలో ఉంది.

బాతుల పెంపకం కోసం వచ్చి నగర శివారు ప్రాంతంలో గుడారాలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్న వారి వద్ద నుంచి చిన్నారిని కిడ్నాప్ చేశారు. ఈ కేసులో సీసీ ఫుటేజీ లేకపోవడంతో పురోగతి కరువైంది.

ఒంగోలు దక్షిణ బైపాస్ రోడ్డులో ఉన్న కల్యాణ మండపంలో జరిగిన బ్యాగ్ చోరీ కేసులో సీసీ ఫుటేజీ కోసం వెళ్లిన పోలీసులు అవాక్కయ్యారు. ఎక్కడా రోడ్లపై సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఆ కేసులో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.



నిఘా నేత్రం నిద్రాణం

నగరంలో లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల వ్యవస్థ మూలనపడింది. ఈ కెమెరాలకు సంబంధించిన కంట్రోల్ రూం జిల్లా పోలీసు కార్యాలయంలో ఉంది. కెమెరాలు పనిచేయకపోవడంతో ఉపయోగం లేకుండా పోయింది. గత వైసీపీ పాలనలో వీటి గురించి అసలు పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిఘా వ్యవస్థపై దృష్టి పెట్టింది. పాత వాటికి మరమ్మతులు చేయించడంతోపాటు కీలక ప్రాంతాల్లో కొత్త కెమెరాలు ఏర్పాటు చేసేలా ఎస్పీ దామోదర్ ఆధ్వర్యంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

సీసీ కెమెరాలపై దృష్టిపెట్టాం : ఎస్పీ



నగరంతోపాటు జిల్లా మొత్తం సీసీ కెమెరాల ఏర్పాటుపై దృష్టి సారించాం. ఆ మేరకు పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. నగరంలో కొన్ని కెమెరాలు మరమ్మతులకు గురయ్యాయి. వాటిని బాగు చేయిస్తాం. అలాగే ప్రతి వంద మంది వచ్చిపోయే దుకాణాలు, కార్యాలయాలు, కల్యాణమండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తాం. నిఘాను పటిష్ఠం చేసేందుకు సమగ్ర మార్పులు తీసుకొస్తాం. అపార్ట్‌మెంట్ల వద్ద కూడా తప్పనిసరిగా నిఘా ఉండేట్లు యాజమాన్యాలు బాధ్యత తీసుకోవాలి. తద్వారా నేరాలను అదుపుచేయడంతోపాటు ఎలాంటి చిన్న ఘటన జరిగినా వెంటనే పోలీసులు స్పందించే అవకాశం ఉంటుంది. సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారులు, ప్రముఖులు సహకరించాలి.

అనేక కేసుల్లో దొరకని సీసీ ఫుటేజీ

- నేర పరిశోధనలో అవే కీలకం
- పట్టించుకోని గత ప్రభుత్వం
- ఇప్పుడు దృష్టిసారించిన పోలీసు శాఖ
- మరమ్మతులపై మొదలైన కసరత్తు

తలనొప్పిగా మారిన నేర పరిశోధన

సీసీ కెమెరా వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడంతో నేర పరిశోధన పోలీసులకు తలనొప్పిగా మారింది. ఇటీవల నగర శివారు ప్రాంతంలో ఉన్న ఓ కల్యాణ మండపంలో వివాహం జరిగింది. అక్కడ పది


నగర శివారు ప్రాంతంలో అలంకారప్రాయంగా ఉన్న సీసీ కెమెరాలు

సవర్ల బంగారం, లక్ష రూపాయల నగదు ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను చిన్న పిల్లవాడు తీసుకొచ్చి దొంగల ముఠాకు ఇవ్వడం కల్యాణ మండపంలో ఉన్న సీసీ కెమెరాలలో కనిపించింది. అయితే వారు ఎక్కడకు వెళ్లారు? ఎటు వైపుగా వారి వాహనం వెళ్లింది? అని పరిశీలించిన పోలీసులకు చుక్కెదురైంది. మంగమూరు రోడ్డు జంక్షన్‌లో కెమెరాలు పనిచేయడం లేదు. దక్షిణ బైపాస్‌లో ఉన్న కెమెరాల పరిస్థితీ అంతే. దీంతో దర్యాప్తు ముందుకు సాగలేదు. అదేవిధంగా అగ్రహారం గేటు సమీపంలో బాతుల పెంచే కుటుంబానికి చెందిన చిన్నారి అపహరణ కేసులోనూ సీసీ ఫుటేజీ కోసం వెతికితే ఎక్కడా దొరకలేదు. చివరకు ఓ ప్రైవేటు వ్యక్తి ఇంట్లో ఉన్న కెమెరా ఆధారంగా ఫుటేజీ సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపితే అది సరిగా లేదని తిరిగి వచ్చింది.

ఒంగోలు (క్రైం), ఆగస్టు 21 : జిల్లాలో నిఘా నేత్రాన్ని పటిష్ఠం చేసేందుకు పోలీసు శాఖ సిద్ధమైంది. కేసుల దర్యాప్తులో సీసీ ఫుటేజీ కీలకంగా మారింది. ఆ కారణంగా ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాలను పరిశీలించి మరమ్మతులకు గురైతే వెంటనే చేయించడంతో పాటు పలు కీలక ప్రాంతాలలో సీసీ కెమెరాలను బిగించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. అలాగే జన సమ్మర్థం ఉండే దుకాణాలు, కార్యాలయాలు, అపార్ట్‌మెంట్లు, కల్యాణమండపాల్లో తప్పనిసరిగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసుకునేలా పోలీసులు కసరత్తు చేస్తున్నారు.

నిర్లక్ష్యంగా వదిలేసిన వైసీపీ ప్రభుత్వం

గతంలో లక్షల రూపాయలు ఖర్చుచేసి కీలక సెంటర్లలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు ప్రస్తుతం మసకబారాయి. వాటి ఆలనాపాలన విషయంలో గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ఆ కారణంగా నేర పరిశోధన పోలీసులకు తలనొప్పిగా మారింది. పలు కీలక కేసుల దర్యాప్తు క్లిష్టమైంది. నగరంలో మ్యాట్రిక్స్ సహకారంతో సుమారు 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా జిల్లా అంతటా 700కు పైచిలుకు ఉన్నాయి. గత నాలుగేళ్లుగా వాటి మరమ్మతులు పట్టించుకోకపోవడంతో అనేక కెమెరాలు మూలనపడ్డాయి. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కెమెరాలు అసలు పనిచేయడం లేదు. ఇటీవల ఒంగోలు నగరంలో జరిగిన అనేక నేరాలలో సీసీ ఫుటేజీ కోసం వెతికిన పోలీసులకు చుక్కెదురైందనే చెప్పాలి.

బస్టాండ్‌లో పనిచేయని కెమెరాలు

ఒంగోలు నగరం మధ్యలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. సుమారు ఏడు ఉండగా అవన్నీ అలంకారప్రాయంగా మారాయి. అక్కడ ఏర్పాటు చేసిన కెమెరాలు నాణ్యత సరిగా లేకపోవడం వల్ల సరైన ఫుటేజీ ఇవ్వడం లేదు. అవన్నీ పాతకాలం నాటివి. వాటి సమయం కూడా పూర్తయ్యింది. వాటిని మార్చి అధిక సామర్థ్యం ఉన్న కెమెరాలను ఏర్పాటు చేయాలంటూ పోలీసులు పలుమార్లు ఆర్టీసీ అధికారులకు లేఖలు రాశారు. అయినా ఇంతవరకూ స్పందించలేదు. వేలాది మంది ప్రయాణికులు ప్రతిరోజూ ఇక్కడకు వస్తారు. దొంగతనాలు కూడా సర్వసాధారణమే. అయినా ఆర్టీసీ యాజమాన్యం పట్టించుకోకపోవడం గమనార్హం.

శివారు ప్రాంతాల్లోనూ అంతే..

నగర శివారు ప్రాంతాల్లో ఉన్న కెమెరాలు ఎక్కడా పనిచేయడం లేదు. కొన్నిచోట్ల అసలు లేవు. దక్షిణ బైపాస్, ఉత్తర బైపాస్, ఇందిరమ్మ కాలనీ, మంగమూరు రోడ్డు, ఆశ్రమం వద్ద ఉన్న కెమెరాలు పనిచేయడం లేదు. మిగిలిన అనేక ప్రాంతాల్లో కెమెరాలు పరిస్థితి కూడా ఇలాగే ఉంది. దీంతో నేర పరిశోధనలో పోలీసులకు చుక్కలు కనిపిస్తున్నాయి. కాగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ దామోదర్ ఈ సమస్యపై దృష్టిసారించారు. భారీగా కెమెరాలను ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు.



పడకేసిన పాలన

- కీలక శాఖల్లో హెచ్‌వోడీలు లేక కొరవడిన పర్యవేక్షణ
- ఇన్‌చార్జిలతో నామమాత్రంగా కార్యకలాపాలు
- నెలాఖరుకు మరికొందరు ఉద్యోగ విరమణ
- బదిలీల వ్యవహారంలో ఇంకొందరు

ఒంగోలు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేత, ఆయా శాఖల ఉద్యోగుల పర్యవేక్షణలో కీలకమైన ఉన్నతాధికారుల (హెచ్‌వోడీ) పోస్టులు జిల్లాలో భారీ మొత్తంలో ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల సమయంలో కొందరు ఇతర ప్రాంతాలకు బదిలీ కాగా, మరికొందరు ఈ రెండు మూడు నెలల్లో ఉద్యోగ విరమణ చేశారు. ఇంకొన్ని శాఖల్లో దీర్ఘకాలంగా కిందిస్థాయిలోని అధికారులే పూర్తి అదనపు బాధ్యత (ఎఫ్ఏసీ)లతో నెట్టుకొస్తున్నారు దీంతో ఆయా శాఖలపై పర్యవేక్షణ కొరవడింది. ఇలాంటివి జిల్లాలో దాదాపు 20 శాఖలు ఉండగా అందులో కొన్ని అత్యంత కీలకమైనవే. మరోవైపు ఈ నెలాఖరుకు మరో ముగ్గురు ముఖ్యమైన అధికారులు ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ ప్రభావం జిల్లా పాలనా వ్యవస్థపై తీవ్రంగానే పడనుంది. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఆయా రంగాలు, శాఖలవారీగా లక్ష్యాలను నిర్దేశించింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ పెద్దల ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లాలో పురోగతి కత్తి మీద సాములా కనిపిస్తోంది.

ఉద్యోగ విరమణలు ఉన్నాయి

జిల్లాస్థాయిలో కీలకమైన మరో మూడు శాఖల ఉన్నతాధికారులు ఈ నెలలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. జలవనరుల శాఖలో కీలకమైన ఉమ్మడి జిల్లాలోని ఎన్నెస్పీ ఆయకట్టు, వెలిగొండ, గుండ్లకమ్మ ఇతర ప్రాజెక్టులను పర్యవేక్షించే చీఫ్ ఇంజనీర్ కె.రవికుమార్ నెలాఖరుకు రిటైర్ కానున్నారు. అలాగే సుదీర్ఘకాలం జిల్లాపై పూర్తి అవగాహనతో పనిచేస్తున్న గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ మర్దన్‌ఆలీ, హౌసింగ్ పీడీ పేరయ్య కూడా ఈ నెలాఖరులో ఉద్యోగ విరమణ చేస్తున్నారు. ఇక మరికొందరు జిల్లా అధికారులు బదిలీ జరిగే అవకాశాలు ఉన్నాయన్న ఆలోచనతో మొక్కుబడిగా పనిచేస్తున్నారు. మొత్తంగా జిల్లాస్థాయి కీలకమైన హెచ్‌వోడీ పోస్టులు భారీగా ఇన్‌చార్జిల పాలనలో సాగుతుండటంతో ఆయాశాఖలలో పర్యవేక్షణ లేకుండా పోయింది.

అంతా ఇన్‌చార్జిలే..

ఎన్నికల సమయంలో సొంత జిల్లాకు చెందిన అధికారుల బదిలీలలో భాగంగా జడ్పీ సీఈవో జాలిరెడ్డి, డీపీవో నారాయణరెడ్డి మరికొందరు బదిలీ అయ్యారు. అంతకు ముందే ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఉద్యోగ విరమణ చేశారు. గత రెండు మూడు మాసాల్లో కొందరు జిల్లా అధికారులు బదిలీలు, ఉద్యోగ విరమణలు చేశారు. అలా ప్రస్తుతం డీఆర్వో, జడ్పీ సీఈవో, డీపీవో, ఐసీడీఎస్ పీడీ, పంచాయతీరాజ్ ఎస్ఈ, డీఎంహెచ్‌వో, ఆత్మ పీడీ, బీసీ కార్పొరేషన్ ఈడీ, ఇంటర్ విద్య ఆర్ఐవో, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, స్టెప్ సీఈవో, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఎస్ఈ పోస్టులు ఖాళీగా ఉండి ఇన్‌చార్జిల పాలన నడుస్తోంది. కీలకమైన జడ్పీ సీఈవోతోపాటు ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వంటి రెండు పోస్టులకు డిప్యూటీ కలెక్టర్ హోదాలోని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్‌గా ఉన్న మాధురి ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అలాగే ఒంగోలు డివిజనల్ అభివృద్ధి అధికారిగా ఉన్న ఉషారాణి డీపీవోతోపాటు గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా నోడల్ అధికారిగా పనిచేస్తున్నారు. ఓడా వైస్ చైర్మన్‌గా ఉన్న విశ్వేశ్వరరావు డీఆర్వోగా ఇన్‌చార్జి బాధ్యతల్లో ఉన్నారు. పీఆర్ ఎస్ఈగా గుంటూరు ఎస్ఈ ఇన్‌చార్జిగా పనిచేస్తున్నారు. ఇరిగేషన్ ఎస్ఈ నాగమురళీమోహన్ ఏకంగా మూడు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇలా ఎక్కువ శాఖలకు ఇన్‌చార్జిలే బాధ్యతాల్లో ఉండటంతో ఆయా విభాగాల్లో అత్యవసర పనులు తప్ప క్రమ పద్ధతిలో వ్యవహారాలు నడవడం లేదు.


ఒంగోలు బస్టాండ్ వద్ద ఆందోళనకారులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

'సుప్రీం' తీర్పునకు నిరసనగా ఆందోళన

- ఆర్టీసీ బస్సులను అడ్డుకున్న మాలమహానాడు నేతలు
- జిల్లావ్యాప్తంగా బంద్ పాక్షికం

ఒంగోలు (కలెక్టరేట్), ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు నిరసనగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా బుధవారం బంద్ నిర్వహించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బిళ్లా వసంతరావు ఆధ్వర్యంలో తెల్లవారుజామున ఆర్టీసీ బస్టాండులో బస్సులను అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని నిలువరించారు. వసంతరావుతోపాటు మరికొంత మందిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే మరో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బిళ్లా చెన్నయ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్‌తోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయించేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆందోళనకారులు కలెక్టరేట్ నుంచి అద్దంకి బస్టాండు వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ మాల, మాదిగల మధ్య చిచ్చుపెట్టే విధంగా వర్గీకరణ చేపట్టడం దారుణంగా ఉందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. కాగా ఆర్టీసీ బస్టాండు వద్ద ఏఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. కాగా బంద్ ప్రభావం జిల్లాలో పెద్దగా కనిపించలేదు. బస్సులు, ప్రభుత్వ కార్యాలయాలు యథావిధిగా పనిచేశాయి.

పని సర్దుబాటులో అంతా గోప్యం

- ఎస్జీటీలను బలవంతంగా హైస్కూళ్లకు పంపుతున్న వైనం

ఒంగోలు (విద్య), ఆగస్టు 21 : జిల్లాలో ఉపాధ్యాయుల పని సర్దుబాటు వ్యవహారం అంతా గోప్యంగా సాగుతోంది. ఏ మండలాల్లో ప్రక్రియ పూర్తయ్యింది, ఎక్కడ ఇంకా కాలేదో తెలియడం లేదు. జిల్లాలో ఉన్న మొత్తం 38 మండలాల్లో మంగళవారానికి 23 మండలాల్లో మాత్రమే స్కూలు అసిస్టెంట్ల సర్దుబాటు పూర్తయ్యింది. ఏడు మండలాల్లో అసలు ప్రక్రియ మొదలుకాలేదు. ఒకే యాజమాన్యంలోని పాఠశాలలకు మ్యాపింగ్ ఏడు మండలాల్లో ముగిసింది. ఒక మండలంలో సబ్జెక్టు మ్యాపింగ్ పూర్తయ్యింది. మంగళవారం స్కూలు అసిస్టెంట్ల సర్దుబాటు కాని మండలాల్లో బుధవారం కౌన్సెలింగ్ జరుగుతుందని డీఈవో కార్యాలయ వర్గాలు తెలిపాయి. కానీ జిల్లాలోని అన్ని మండలాల్లో ఎంతమంది టీచర్లు మిగులుగా తేలారు, హైస్కూళ్లు, ఇతర పాఠశాలల్లో ఎంతమంది కొరత ఉంది అన్న వివరాలను రహస్యంగా ఉంచారు. అసలు స్థానిక అధికారుల ప్రమేయం లేకుండా పాఠశాల విద్య కమిషనర్ కార్యాలయమే సర్దుబాటు ప్రక్రియను పర్యవేక్షిస్తోంది. స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా సాగుతున్న సర్దుబాటు ప్రక్రియ వల్ల కొన్ని పాఠశాలలు తీవ్రంగా నష్టపోనున్నాయి.

ఎస్జీటీలలో ఆందోళన

హైస్కూళ్లలో అవసరమైన మేరకు సబ్జెక్టు టీచర్లను కేటాయించడం లక్ష్యంగా పని సర్దుబాటు జరుగుతోంది. దీంతో కొంతమంది టీచర్లను బలవంతంగా హైస్కూళ్లకు పంపుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. వివిధ కారణాలతో ఉద్యోగోన్నతులు వదులుకొని సెకండరీ గ్రేడ్ టీచర్లుగా కొనసాగుతున్న వారిని ప్రస్తుతం వారి సబ్జెక్టు మెథడాలజీని బట్టి హైస్కూళ్లకు కేటాయిస్తుండటంతో వారు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలల్లో మిగులు టీచర్ల గుర్తింపునకు విద్యార్థులను ప్రామాణికంగా తీసుకున్న తేదీ వల్ల కూడా కొన్ని పాఠశాలలు పూర్తిగా నష్టపోయాయి. సర్దుబాటుకు ముందు పాఠశాలల్లో 16వ తేదీ వరకు విద్యార్థులను చేర్చుకోమన్నారు. తీరా ఉత్తర్వుల్లో మాత్రం 9వతేదీ నాటి రోల్‌ను ప్రామాణికంగా తీసుకున్నారు. దీంతో ఒంగోలు మండలం వెంగముక్కలపాలెం యూపీ స్కూలులో ఆరు స్కూలు అసిస్టెంట్ పోస్టులు మిగులుగా తేలాయి. 10వతేదీ నాటికి ఈ పాఠశాలలో 3 నుంచి 8 తరగతుల రోల్ 98 ఉన్నా ఈ పాఠశాల నష్టపోయింది. ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్లను కూడా ఎస్జీటీలుగానే పరిగణించినందున కొన్ని పాఠశాలలకు నష్టం జరిగింది. సర్దుబాటును పునఃపరిశీలించి టీచర్లకు న్యాయం చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.




ఆలూరు వద్ద భూముల మ్యాప్‌ను పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ

విమానాశ్రయం భూముల పరిశీలన

అల్లూరు, ఆలూరు గ్రామాల్లో పర్యటించిన జేసీ గోపాలకృష్ణ

కొత్తపట్నం (ఒంగోలు నగరం), ఆగస్టు 21 : ఒంగోలుకు సమీపంలో విమానాశ్రయం ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. అందుకు అవసరమైన భూములను బుధవారం జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పరిశీలించారు. కొత్తపట్నం మండలం ఆలూరు-అల్లూరు గ్రామాల మధ్యన ఉన్న భూములను ఆయన చూశారు. గతంలో వాన్‌పిక్ సంస్థ సేకరించిన భూముల్లో ప్రస్తుతం విమానాశ్రయం ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో 600 ఎకరాల భూమిని విమానాశ్రయం కోసం సేకరించనున్నారు. కేంద్ర కమిటీ రెండు దశాబ్దాల క్రితం ఆ భూములను పరిశీలించి వెళ్లింది. అనంతరం ఆప్రక్రియ నిలిచిపోయింది. ప్రస్తుతం టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ కదలిక వచ్చింది. భూములను పరిశీలించిన జేసీకి కొత్తపట్నం తహసీల్దార్ మధుసూదనరావు, ఇతర రెవెన్యూ సిబ్బంది వివరాలను తెలియజేశారు. విమానాశ్రయ ప్రతిపాదిత భూమి సముద్రానికి ఎంత దూరంలో ఉంది? లోతట్టులో ఉందా? అన్న వివరాలను జేసీ అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన మ్యాపులను కూడా ఆయన పరిశీలించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు(కార్పొరేషన్), ఆగస్టు 21: పేర్నమిట్ట గ్రామానికి చెందిన షేక్ మస్తాన్‌వలి అనే వ్యక్తి ఈనెల 10వ తేదీన గుండెపోటుకు గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. అయితే వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు బుధవారం ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తన నివాసంలో మస్తాన్ వలికి రూ.1,58,275 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు మస్తాన్‌వలి మాట్లాడుతూ తనకు అనారోగ్యం కావడంతో ఒంగోలులో చికిత్స చేసే అవకాశం లేకపోవడంతో డాక్టర్లు హైదరాబాద్‌కు సిఫార్సు చేశారన్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే దామచర్ల తక్షణమే పార్టీ కేంద్ర కార్యాలయం వారితో మాట్లాడి వారం, పదిరోజుల్లోనే అవసరమైన ఆర్థికసాయం మంజూరు చేయించారన్నారు. ఈ సందర్భంగా నూర్‌బాషా/దూదేకుల బీసీ ముస్లిం సంక్షేమ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణకు సత్కారం



మందకృష్ణమాదిగను సత్కరిస్తున్న ప్రభుదాస్ తదితరులు

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 21 : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఒంగోలు నగర అధ్యక్షుడు గుంటూరి ప్రభుదాస్, నగర కమిటీ సభ్యులు బుధవారం సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను హైదరాబాద్‌లో కలిశారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుకూల తీర్పు ఇవ్వడంపై వారు కృష్ణమాదిగను సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీస్ పోరాట ఫలితంగా నేడు వర్గీకరణ ఫలాలు రాబోతున్నాయన్నారు. ఇకపై ప్రతి కార్యకర్త భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సారించాలన్నారు. ఒంగోలులో నగర కమిటీ చేపడుతున్న కార్యక్రమాలపై ప్రభుదాస్‌ను అభినందించారు. కార్యక్రమంలో బాబు, పాలడుగు రమేష్, శిఖామణి, అజయ్ బాబు, రామారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన బీఎన్



లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, ఆగస్టు 21: ఉండవల్లిలో రాష్ట్ర ఐటీ శాఖామాత్యులు నారా లోకేష్‌ను మంగళవారం రాత్రి సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ కలిశారు. ఈ సందర్భంగా బీఎన్ తన నియోజకవర్గ అభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్యలు, ప్రణాళికలపై మంత్రి లోకేష్‌తో చర్చించారు. అభివృద్ధి పనుల కోసం తగిన నిధులు మంజూరు చేయాలని బీఎన్ కోరారు.

హత్యాచారానికి పాల్పడిన వారిని శిక్షించాలి



దీక్ష చేస్తున్న యువనేస్తం ఫౌండేషన్ సభ్యులు

సింగరాయకొండ, ఆగస్టు 21 : కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై సామూహిక అత్యాచారం, హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని యువనేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు అంకిపల్లి బంగారుబాబు డిమాండ్ చేశారు. పాశవిక ఘటనను నిరసిస్తూ స్థానిక కందుకూరు రోడ్డు కూడలిలో బుధవారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బంగారుబాబు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులను కొంతమంది కిరాతకులు అతిదారుణంగా పొట్టనపెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై అత్యాచారానికి పాల్పడే క్రూరమృగాలకు ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాల నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను అమల్లోకి తీసుకురావాలని కోరారు. దీక్షలో ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీఎన్‌ను కలిసిన ఎస్ఐ



ఎమ్మెల్యే బీఎన్‌ను బొకే ఇస్తున్న శివరామయ్య

మద్దిపాడు, ఆగస్టు 21: ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్‌ను మద్దిపాడు ఎస్సై శివరామయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఒంగోలులోని బీఎన్ నివాసంలో ఎమ్మెల్యేను కలిసి బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మాట్లాడుతూ మద్దిపాడు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

చెరువులకు సాగర్ జలాలు

చీమకుర్తి, ఆగస్టు 21 : చీమకుర్తి మండలంలోని చెరువులను సాగర్‌జలాలతో నింపే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. పల్లామల్లి, నేకునంబాదు, చంద్రపాడు చెరువుల్లో చుక్కనీరు కూడా తలెత్తుతున్న ఇబ్బందుల గురించి ఆంధ్రజ్యోతిలో చుక్కనీరులేక చెరువుల వెలవెల అనే వార్తను ప్రచురించటం జరిగింది. దీనికి స్పందించిన అధికారులు వరుస క్రమంలో చెరువులను నింపుతున్నారు. పల్లామల్లి చెరువుకు నీరు సక్రమంగా సరఫరా కావటానికి ఇరిగేషన్ శాఖలో సిబ్బంది కొరత ఉంది. దీనిని అధిగమించటానికి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అరకొరగా ఉన్న ఇరిగేషన్ సిబ్బందికి నాయకులు చేదోడుగా వ్యవహరిస్తూ జలాలు చౌర్యానికి గురికాకుండా నేరుగా చెరువులోకి చేరేవిధంగా కృషి చేస్తున్నారు. తమ చెరువుకు నీరు నింపటం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పల్లామల్లి చెరువుకు చేరుతున్న సాగర్ జలాలు

విద్యను ప్రోత్సహించేందుకే 'తల్లికి వందనం'

● టీడీపీ దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

ముండ్లమూరు, ఆగస్టు 21 : విద్యాభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, అందుకే అమ్మకు వందనం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి చెప్పారు. ఆమె బుధవారం మండలంలోని పోలవరంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాలెంపాటి మల్లికార్జునరావు మనువడు అపర్వ సూర్య పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని 65 పాఠశాలలకు మెడికల్ కిట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే మల్లికార్జునరావు కుటుంబ సభ్యులు లాంటి దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ మాజీ సభ్యులు వరగాని పౌలు, మాజీ ఎంపీపీ కోడెల మస్తాన్‌రావు, జితేంద్ర, శాంతిప్రియ, తిరుపతి నాయుడు, తిరుపతి రాయుడు, కొర్రపాటి బుచ్చిబాబు, ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గిరిజనులకు సంక్షేమ పథకాలను అందించాలి

● కలెక్టర్ అన్సారియా ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 21: గిరిజనులు అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో దక్కేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. ప్రధానమంత్రి జన్‌మన్ యోజనలో భాగంగా సెప్టెంబర్ మొదటి వారంలో దేశవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ప్రత్యేక మెగా ఈవెంట్‌ను ప్రభుత్వం నిర్వహిస్తున్నది. బుధవారం ఢిల్లీ నుంచి గిరిజన మంత్రిత్వశాఖ అధికారులు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత శాఖల అధికారుల అధికారులతో కలెక్టర్ అన్సారియా సమీక్షించారు. గిరిజనుల జీవనస్థితిగతులు మార్చేలా ఆయా పథకాలను వాస్తవ స్ఫూర్తితో అమలు చేయాలన్నారు. అర్హులైన వారికి పక్కా గృహాలు నిర్మించడంతోపాటు ఆయా ప్రాంతాల్లో రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, వైద్యవిద్య, తాగునీరు, విద్యుత్, టెలిఫోన్ సదుపాయాలు మెరుగుపర్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా జిల్లాలో ఈ మెగా ఈవెంట్‌ను దోర్నాలలో నిర్వహించాలని కలెక్టర్ ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు జగన్నాథరావు, పేరయ్య, మాధురి, మర్దన్‌అలీ, సురేష్‌కుమార్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాన్ని కాపాడాలి

జిల్లాలో భూగర్భ జలాలను కాపాడుకోవడం, నీటిమట్టం పెంచడాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో బుధవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, ఫామ్ పాండ్స్, కందకాలు, ఇంకుడు గుంతల తవ్వకం, వాల్టా చట్టం అమలు తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో భూగర్భ జలమట్టం గణనీయంగా పడిపోయిందని, అధిక నీటి వినియోగమే దీనికి కారణమని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో సాగు, ఇతర వినియోగాలకు నీటి అవసరం, స్థానికంగా లభ్యత తెలియజేసేలా వాటర్ బడ్జెట్ రూపొందించాలన్నారు. అధికంగా భూగర్భజలాలను వినియోగించకుండా స్థానికంగా ఉన్న నీటి లభ్యత ఆధారంగానే పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగతంగా, సామూహికంగా ఇంకుడు గుంతలు తవ్వుకునేలా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. ఈ నెల 23న నిర్వహించే గ్రామసభల్లో ప్రజలతో చర్చించి స్థానిక అవసరాలకు తగిన విధంగా ఉపాధిపనులు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జలవనరులశాఖ అధికారి సాగర్, అధికారులు అర్జునరావు, మర్దన్‌అలీ, వసుంధర, శ్రీనివాసరావు, గోపీచంద్, పీవీ.రమణ, ఇరిగేషన్ డిప్యూటీ ఎస్ఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలి

టంగుటూరులో బంద్ సంపూర్ణం ● పలుచోట్ల మూతపడిన స్కూళ్లు, బ్యాంకులు, దుకాణాలు ● కేంద్ర ప్రభుత్వం తీరుపై నిరసన



టంగుటూరులో మానవహారం నిర్వహిస్తున్న దళిత సంఘాలు



ఉప్పుగుండూరులో దళితుల మానవహారం

టంగుటూరు, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం చేపట్టిన బంద్ టంగుటూరులో సంపూర్ణంగా జరిగింది. ఉదయాన్నే పురం సెంటర్‌కు భారీగా చేరుకున్న వివిధ దళిత సంఘాల నాయకులు అనంతరం పంచాయతీ పరిధిలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. షాపులు, హోటళ్లు, కిరాణా దుకాణాలు, పాఠశాలలు, గ్రామ సచివాలయాలు, బ్యాంకులను మూసివేయించారు. సినిమా హాళ్లలో మార్నింగ్ షోలను రద్దు చేయించారు. మండల కార్యాలయాల సముదాయానికి చేరుకుని.. తహసీల్దార్, మండల పరిషత్, వెలుగు, ఉపాధి హామీ, విద్యుత్, విద్యాశాఖ కార్యాలయాలను మూయించారు. అక్కడి నుంచి అంతా తిరిగి బస్టాండ్ సెంటర్‌కు చేరుకొని మానవహారం నిర్వహించారు. 'వర్గీకరణ వద్దు.. ఐక్యతే ముద్దు' అంటూ నినదించారు. కార్యక్రమానికి దళిత నాయకులు అశోక్, బొడ్డు సతీష్, పున్నారావు, కృష్ణారావు తదితరులు నేతృత్వం వహించారు. ఎం.నిడమలూరులోని పాఠశాలను స్థానిక మాల మహానాడు నాయకులు మూసివేయించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పిడుగురాళ్ల సురేష్, సంఘ ప్రధాన కార్యదర్శి యండ్రపాటి గోపి, కార్యనిర్వాహక కార్యదర్శి ఐనంపూడి రవీంద్ర, పిడుగురాళ్ల రవి, మేకం శ్రీను, చేగొండి రాంబాబు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో..

సంతనూతలపాడు: ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలని కోరుతూ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంతనూతలపాడులో బుధవారం నిరసన తెలిపారు. స్థానిక అంబేడ్కర్ భవన్ వద్దనున్న డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఎస్సీ వర్గీకరణ రద్దుచేయాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు ఆర్.అంకారావు, జనార్దన్, కొండలు, కోటేశ్వరరావు, రామాంజనేయులు, శ్రీనివాసరావు, సుబ్బారావు, ఆనంద్‌కుమార్, బాబూరావు, రాంబాబు నాగేశ్వరరావు, రామారావు, చేజర్లయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న మాలలు

ఉప్పుగుండూరులో

నాగులుప్పలపాడు: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ భారత్‌బంద్‌లో భాగంగా ఉప్పుగుండూరులో టీడీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తెలగతోటి జాన్సన్, తెలగతోటి పృథ్వి, దొడ్డా స్టాలిన్, సింగరయ్య, గారపాటి రాజేష్, కందుల రాజేష్‌లతో పాటు అంబేడ్కర్ కాలనీ వాసులు ప్లకార్డులు చేత బట్టి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో బ్యాంకులు మూసి వేయించారు. ఈదుమూడి రోడ్డు వద్ద మానవహారం నిర్వహించారు. నాగులుప్పలపాడు బస్టాండ్‌సెంటర్‌లో దళిత యువకులు నిరసన తెలియజేశారు.

చీమకుర్తిలో బంద్ ప్రశాంతం

చీమకుర్తి : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన బంద్ చీమకుర్తి పట్టణంలో బుధవారం ప్రశాంతంగా జరిగింది. వర్గీకరణ వ్యతిరేక ఉద్యమ సమితి నాయకులు బండ్ల డేవిడ్, చావాబత్తిన బ్రహ్మయ్య, వేమా బాలకోటి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. నిరసన ర్యాలీ జరిపారు. క్రిమిలేయర్‌తో అంటరానితనం పోదని వారు తెలిపారు. కార్యక్రమంలో సురేష్, బ్రహ్మనాయుడు, రామాంజనేయులు, శివాజీ, రామారావు, కొండలురావు, ఎలమందయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

సీబీఎస్ఈ, ఎఫ్ఏ-1 పరీక్షలు ప్రారంభం

● పరిశీలించిన డీఈవో



సంతనూతలపాడులో జరుగుతున్న పరీక్షను తనిఖీ చేస్తున్న డీఈవో సుభద్ర

ఒంగోలు(విద్య), ఆగస్టు 21: జిల్లాలో సీబీఎస్ఈ సిలబస్ అమలులో ఉన్న 63 పాఠశాలల్లో బుధవారం ఎఫ్ఏ-1 పరీక్షలు ప్రారంభయయ్యాయి. ట్యాబ్‌ఆధారంగా ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. 63 సీబీఎస్ఈ పాఠశాలల్లో 4,696 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతం వీరికి పరీక్షలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ముందుగా తమకు కేటాయించిన ట్యాబుల్లో సీజీయాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఫీమ్స్‌యాప్‌లో తమపేరు రిజిస్టర్ చేయాలి. విద్యార్థులు ఈ ప్రక్రియను సోమవారానికే పూర్తి చేశారు. దీంతో ట్యాబ్ ఆధారిత టెస్ట్ నిర్వహించేందుకు మంగళవారం ఉదయం, మధ్యాహ్నం నిర్వహించిన ట్రయల్ పరీక్ష వంద శాతం విజయవంతం కావడంతో వెంటనే ఆగమేఘాలమీద ఉత్తర్వులు జారీ చేసి బుధవారం నుంచి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్ష మధ్యాహ్నం 1.30 నుంచి 3.30 గంటల వరకు జరిగింది. అన్నీ ఒకేసారి కాకుండా ఒక ప్రశ్న తర్వాత మరో ప్రశ్న ట్యాబ్ తెరమీదకు వస్తుంది. ఈ ప్రక్రియకు విద్యార్థులు సమాధానం రాస్తారు. గురువారం గణితం, శుక్రవారం సైన్స్, శనివారం సోషల్ పరీక్ష నిర్వహిస్తారు.

పరీక్షను తనిఖీ చేసిన డీఈవో

సంతనూతలపాడు: సీబీఎస్ఈ ట్యాబ్‌బేస్ట్ పరీక్షలో భాగంగా సంతనూతలపాడు ఏపీఆర్ఎస్ స్కూల్‌లో బుధవారం జరిగిన ఇంగ్లీషు పరీక్షను డీఈవో డి.సుభద్ర తనిఖీ చేశారు. అనంతరం స్థానిక జడ్పీహైస్కూల్లో జరుగుతున్న పరీక్షను డీఈవో పరిశీలించారు.

నగర సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

● పలు సంఘాల డిమాండ్



సమావేశంలో పాల్గొన్న పలు సంఘాల నాయకులు

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 21: ఒంగోలు నగర సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో పాటు మంచినీటి సరఫరాలోని లోపాలను సరిచేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. పారిశుధ్య సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశానికి దామ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నగర కార్యదర్శి జి.రమేష్, సీపీఐ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు మాట్లాడుతూ నగరంలో మంచినీటి సరఫరాలోని సమస్యల వల్ల ప్రజలు ఏదో ఒక ప్రాంతంలో ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. తక్షణమే ఆయా సమస్యలను పరిష్కరించాలన్నారు. దోమల నియంత్రణలో నగర పాలక సంస్థ అధికారులు వైఫల్యం చెందారని ఆరోపించారు. పోతురాజుకాలువ ఆధునికీకరణ పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆ కాలువ పనుల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేయాలన్నారు. రిమ్స్‌లో మౌలిక సదుపాయాలతో పాటు మంచినీటి కొరతను తీర్చాలని కోరారు. అనంతరం పలు అంశాలపై చర్చించి పలు తీర్మానాలను చేశారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు మారెళ్ళ సుబ్బారావు, ఏవీ.పుల్లారావు, భక్తసింగ్‌రాజు, జి.నరసింహారావు, చీకటి శ్రీనివాసరావు, దేవత శ్రీరాములు, నార్నె వెంకటసుబ్బయ్య, బత్తుల ముసలారెడ్డి, డి.అంజిరెడ్డి, జి.ఉదయభాస్కర్, కోటేశ్వరరావు, జి.ఆదిలక్ష్మి, ఎస్‌డీ.హుస్సేన్, బీవీ.రావు, కె.బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు.

పని సర్దుబాటు పారదర్శకంగా ఉండాలి : ఏపీటీఎఫ్

ఒంగోలు(విద్య), ఆగస్టు 21 : జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటులో వస్తున్న సమస్యలను పరిష్కరించి సర్దుబాటును పారదర్శకంగా నిర్వహించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.జనార్దన్‌రెడ్డి, డి.శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పనిసర్దుబాటును ఈనెల 16న పాఠశాలల్లోని రోల్‌ను ప్రామాణికగా తీసుకొని చేయాలని కోరారు. మండల స్థాయిలో సబ్జెక్టు టీచర్ల కౌన్సెలింగ్‌తోపాటు ఎస్‌జీటీల కౌన్సెలింగ్ నిర్వహించిన తర్వాతే డివిజన్‌స్థాయిలో నిర్వహించాలని, ప్రాథమిక స్కూలులో ఎస్‌జీటీ ఉర్దూ, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు మినహాయించి మిగతా వాటినే మిగులుగా చూపించాలని, సీనియారిటీ జాబితాలు ప్రకటించాలని కోరారు.

అవీ..ఇవీ..

నేటి నుంచి డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్లు

ఒంగోలు(విద్య), ఆగస్టు 21: ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు జరుగుతుంది. డిగ్రీ అడ్మిషన్ కోరుకునే విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఈనెల 23 నుంచి చేసుకోవాలి. రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్లకు ఒంగోలు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని సహాయకేంద్రంకు వచ్చి తప్పులను సరిచేసుకోవచ్చు. కొత్త ఆప్షన్లు పెట్టుకోవచ్చుని జిల్లా నోడల్ అధికారి, ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డి.కళ్యాణి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహించాలి

మద్దిపాడు, ఆగస్టు 21: మండలంలో ఉపాధి హామీ గ్రామసభలు ఈనెల 23న తప్పనిసరిగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ గ్రామ పంచాయతీలో ఉపాధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో ఏపీడీ వెంకటస్వామి, ఏపీవో ధనుంజయవర్మ, కిరణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మోటార్‌సైక్లిస్టుకు గాయాలు

మద్దిపాడు, ఆగస్టు 21: మోటార్‌సైకిల్ అదుపుతప్పిన ఘటనలో యువకునికి గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం ఏడుగుండ్లపాడు వద్ద జరిగింది. అద్దంకి నుంచి ఒంగోలు వెళ్తున్న ద్విచక్రవాహనం గేదెలు అడ్డురావడంతో అదుపు తప్పింది. ఈ ఘటనలో అద్దంకికి చెందిన ఆర్.ప్రసాద్‌రావుకు గాయాలు కాగా చికిత్స కోసం ఒంగోలుకు తరలించారు.

టీచర్ల సర్దుబాటును నిలిపివేయాలి

ఒంగోలు(విద్య), ఆగస్టు 21 : ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా, అసంబద్ధంగా జరిగిన టీచర్ల సర్దుబాటును వెంటనే నిలిపివేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓవీ.వీరారెడ్డి, డి.వీరాంజనేయులు, ఎస్.రవి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్థానిక అధికారుల ప్రమేయం లేకుండా డిజిటలైజేషన్ పేరుతో సర్దుబాటు ప్రక్రియను గందరగోళంగా మార్చారని వారు ఆరోపించారు. వందలాది మందినుంచి వచ్చిన అభ్యంతరాలను ఖాతరు చేయకుండా సర్దుబాటు చేయడం దారుణంగా ఉందన్నారు. ఉద్యోన్నతులకు అన్ విల్లింగ్ ఇచ్చిన వారిని బలవంతంగా హైస్కూలుకు కేటాయించడం, 1,2 తరగతులకు బోధించే టిడిసి/డిఇడి టీచర్లను సర్దుబాటుకు చూపించడం, నిబంధనలకు విరుద్ధంగా ఉర్దూ పోస్టులను సర్దుబాటు చేయడం తగదన్నారు. ఈ విధానాన్ని వెంటనే నిలుపుదల చేయాలని వారు కోరారు.

కరవది విద్యార్థినికి ట్రిపుల్ ఐటీ సీటు



జాహ్నవికి బ్యాగును అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఒంగోలు(విద్య), ఆగస్టు 21 : ఒంగోలు మండలం కరవది జడ్పీ హైస్కూలు ప్లస్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కొంగర జాహ్నవి నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక హైస్కూలులో జాహ్నవికి అభినందన సభ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అభిలాషించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు జాహ్నవిని అభినందించారు.

కౌలు రైతులు గుర్తింపుకార్డులు పొందాలి



మాట్లాడుతున్న డీటీ జయలక్ష్మి

నాగులుప్పలపాడు, ఆగస్టు 21 : కౌలు రైతులు అందరూ గుర్తింపు కార్డులు పొందాలని డిప్యూటీ తహసీల్దార్ ఎస్.జయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఉప్పుగుండూరులో కౌలు రైతుల గుర్తింపు కార్డులమంజూరుపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కౌలు రైతు గుర్తింపు కార్డు ద్వారా భూ యజమానికి ఎటువంటి ఇబ్బంది లేదని తెలిపారు. ప్రతి ఒక్కరూ కౌలు రైతులకు సహకరించాలన్నారు. తద్వారా గుర్తింపు కార్డులు మంజూరు చేయడానికి త్వరగా వీలు కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో రీ సర్వే డీటీ శ్రీనివాసరావు, ఏఎస్‌వో శ్రీనివాసరావు, వీఆర్వో చంద్రమోహన్, శ్రవంతి, రైతులు పాల్గొన్నారు.

కనపర్తిలో మొక్కల పంపిణీ



మొక్కలను నాటుతున్న ప్రతినిధులు

నాగులుప్పలపాడు, ఆగస్టు 21 : తీర ప్రాంత గ్రామమైన కనపర్తిలో డాబర్ ఇండియా, సీఫోర్ ఐసీఆర్ఏఎఫ్, జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామస్థులకు పలు మొక్కలను పంపిణీ చేశారు. బుధవారం గ్రామానికి చేరుకున్న ఆయా సంస్థల ప్రతినిధులు ఎర్ర చందనం, అల్ల నేరేడు, ఉసిరి తదితర మొక్కలు అందించి నాటించారు. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడమే లక్ష్యంగా వివిధ రకాల మొక్కలను పంపిణీ చేసినట్లు డాబర్ ఇండియా శాస్త్రవేత్త సురేంద్ర భగత్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయ కర్త అజిత్ చేనాచలం, జిల్లా ఇన్‌చార్జి ప్రతాప్‌నాయక్, జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కిషోర్, సామాజిక సేవా కార్యకర్త కోమట్ల త్రినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందిపాడు సొసైటీలో డిపాజిట్లకు అధిక వడ్డీలు

మద్దిపాడు, ఆగస్టు 21: నందిపాడు ప్రాథమిక సహకార సంఘంలో రైతుల డిపాజిట్లకు అధిక వడ్డీలు ఇస్తున్నట్లు సీఈవో ఎస్.రామచంద్రారెడ్డి, మాదాల చిరంజీవి తెలిపారు. బుధవారం మద్దపాడులోని నందిపాడు సొసైటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు ఎరువులు అందజేస్తున్నామన్నారు. ప్రతి రైతు డిపాజిట్ చేసి అధిక వడ్డీని పొందవచ్చని చెప్పారు. సొసైటీ ద్వారా రైతులకు రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

సింగరాయకొండ ఎస్సై మహేంద్ర బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై మహేంద్ర

సింగరాయకొండ, ఆగస్టు 21 : సింగరాయకొండ ఎస్సైగా బి.మహేంద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సాధారణ బదిలీల్లో భాగంగా పుల్లలచెరువు నుంచి ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకూ సింగరాయకొండ ఎస్సైగా పనిచేసిన టి.శ్రీరాంను ఎస్పీ దామోదర్ వీఆర్‌కు పంపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మహేంద్రను పోలీసు సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 21: కందులూరు గ్రామానికి చెందిన నిరుపేద మహిళ కొమ్ము అన్నమ్మకు కుటుంబపోషణ నిమిత్త సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్ట్ బుధవారం రూ.30వేల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్‌బాషా మాట్లాడుతూ అన్నమ్మ భర్త ఇటీవల అనారోగ్యంతో మరణించాడని, ఆమెకు ఐదుగురు సంతానం ఉన్నారన్నారు. ఆమె జీవనం గడవటం కష్టంగా ఉండటంతో ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, ట్రస్టు చైర్మన్ షహనాజ్, జనసేవ శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ఉపాధి హామీ పనులు



మొక్కను నాటుతున్న ఏపీడీ సుబ్బారావు

మర్రిపూడి, ఆగస్టు 21 : ఉపాధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఏపీడీ బసవసుబ్బారావు కోరారు. బుధవారం ఉపాధి హామీ, హౌసింగ్, పంచాయతీరాజ్ సిబ్బందితో ఆయన మర్రిపూడిలో సమీక్ష నిర్వహించారు. ఈనెల 23న జరిగే గ్రామసభల్లో గ్రామస్థులకు అవసరమైన పనులను గుర్తించి సభల్లో ఆమోదం తీసుకోవాలని కోరారు. వ్యవసాయ అనుబంధ, శాశ్వత అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పక్కా గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం ద్వారా చెల్లింపులను త్వరగా చేయాలని కోరారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ జాలయ్య, హౌసింగ్ ఏఈ ఆర్.వెంకటేశ్వర్లు, ఏపీవో గడ్డం రాంబాబు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, గృహ నిర్మాణ సిబ్బంది పాల్గొన్నారు.

పొజిషన్ సర్టిఫికెట్లతో కబ్జా

వైసీపీ హయాంలో భూఅక్రమాలు వెలుగులోకి.. ● కుంటపోరంబోకు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ
ముడుపులు తీసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించిన కొందరు అధికారులు
కూటమి ప్రభుత్వం రాకతో బయటకు వస్తున్న అక్రమాలు ● రికార్డులను జల్లెడపడుతున్న కొత్త అధికారులు


కుంట పోరంబోకు భూమి

దర్శి ఆగస్టు 21 : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, స్థలాలకు రక్షణ లేకుండాపోయింది. వాటిని స్వాహా చేసేందుకు కొంతమంది అక్రమార్కులు కొత్తఎత్తులు ప్రదర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా కుంటపోరంబోకు భూములకు, ప్రభుత్వ స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లు తీసుకున్నారు. గతంలో పనిచేసిన అధికారులు కొంతమంది లక్షలాది రూపాయలు ముడుపులు తీసుకొని వైసీపీ నాయకులకు అడ్డగోలుగా సర్టిఫికెట్లు ఇచ్చారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులు రికార్డులను జల్లెడపట్టి అక్రమాలను వెలికితీస్తున్నారు. తాజాగా దర్శి రెవెన్యూలోని 450/7 సర్వేనెంబర్‌లోని కుంట పోరంబోకు భూమికి ఒక వైసీపీ నాయకుడు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పొజిషన్ సర్టిఫికెట్ తీసుకున్నాడు. ఈ విషయం కార్యాలయంలో సిబ్బందికి తెలిసినప్పటికీ అప్పుడు ఏమి మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయారు. ప్రభుత్వం మారటంతో కొత్త అధికారులకు గతంలో జరిగిన అక్రమాల సమాచారాన్ని ప్రస్తుత అధికారులకు అందిస్తున్నారు. 450/7 సర్వేనెంబర్‌లో 1.19 ఎకరాలు కుంటభూమి ఉంది అందులో 86 సెంట్లు రైల్వే లైను కిందపోయింది. ఇంకా 33 సెంట్లు ఖాళీగా ఉంది. దర్శి-తూర్పుగంగవరం ప్రధాన రహదారిని అనుకొన్ని ఉన్న ఈ స్థలం స్వాహాకు ఆ వైసీపీ నాయకుడు పథకం ప్రకారం పొజిషన్ సర్టిఫికెట్ తీసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం అక్కడ సెంటు ధర రూ.10 లక్షలకు పైగా ఉంది. సుమారు రూ.3 కోట్లు విలువ చేసే కుంట పోరంబోకు భూమిని కైవసం చేసుకునేందుకు పావులు కదిపాడు. అదేవిధంగా దర్శి పట్టణంలో అనేక విలువైన స్థలాలకు వైసీపీ సానుభూతిపరులు పొజిషన్ సర్టిఫికెట్లు పొందినట్లు తెలుస్తుంది. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న సర్టిఫికెట్లను అడ్డుపెట్టుకొని ఆ స్థలాల్లో నిర్మాణాలు చేశారు. రికార్డుల్లో తమకు పూర్తి హక్కులు కల్పించుకునేందుకు నగర పంచాయితీ కార్యాలయానికి వెళ్లి పన్ను కట్టించుకోవాలని అక్రమార్కులు కోరుతున్నారు. గతంలో ఇచ్చిన పొజిషియన్ సర్టిఫికెట్లు చూపించి అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. బండిదారి, వాగుపోరంబోకు, కుంట పోరంబోకు భూములకు నిబంధనలకు విరుద్ధంగా అధికారులు ముడుపులు తీసుకొని సర్టిఫికెట్లు ఇవ్వటంతో ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఈ విషయంపై తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా కుంట పోరంబోకు భూమికి గతంలో పొజిషన్ సర్టిఫికెట్ తీసుకున్నట్లు సమాచారం తెలిసిందన్నారు. ఆ భూమికి సర్టిఫికెట్ పొందే అవకాశం లేదని చెప్పారు. ఆ భూమికి కంచె ఏర్పాటు చేసి భద్రపరుస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సర్టిఫికెట్లు తీసుకున్న వారి వివరాలు సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పట్టా భూములపై వైసీపీ అడ్డగోలు వ్యవహారం

● తహసీల్దార్ కార్యాలయం వద్ద గొర్రెలతో నిరసన


తహసీల్దార్ కార్యాలయంలోకి గొర్రెలను తోలిన పెంపకందారులు

కనిగిరి ఆగస్టు 21 : వెలిగండ్ల మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం కొందరు గొర్రెలకాపరులు మూగజీవాలతో నిరసన తెలిపారు. ఈ సంఘటనతో కార్యాలయ అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వివరాల్లోకెళ్తే... వెలిగండ్లలో ఓ వైసీపీ నేత గత అధికారం అండతో తెగబడి పేదకుటుంబాలకు చెందిన 10 ఎకరాల భూమికి చెందిన రికార్డులను తారుమారు చేసి హస్తగతం చేసేందుకు యత్నించాడు. ఈ క్రమంలో గతేడాది వెలిగండ్ల మండలంలోని భూ ఆక్రమణలపై విచారణకు వచ్చిన అప్పటి ఆర్డీవో అజయ్‌కుమార్ ఆయా భూములను పరిశీలించి భూరికార్డుల్లోని వాస్తవాల ఆధారంగా అక్రమాలు జరిగినట్లు ధ్రువీకరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సదరు బాధితులు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ భూములను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై ఆ వైసీపీ నేత తమ అహాన్ని చూపిస్తు కొంతమంది గ్రామస్థులను తీసుకొచ్చి ఆ భూములను అక్రమంగా ఆన్‌లైన్ చేశారంటూ నినాదాలిచ్చారు. ఒక్కసారిగా జరిగిన ఈ సంఘటనతో అధికారులు ఉలిక్కిపడ్డారు. ఈ తీరుపై సంబంధిత గొర్రెల పెంపకందారులకు సర్ది చెప్పే ప్రయత్నం చేసినా వినకుండా తమ ఫిర్యాదును తీసుకోవాలని, ఆన్‌లైన్‌లో వారి పేర్లను తొలగించాలని నానాహంగామా చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి ఫిర్యాదు ఇచ్చి వెళ్లారు.

సాగర్ జలాలు విడుదల చేయించండి

● టీడీపీ దర్శి ఇన్‌చార్జి లక్ష్మికి రైతుల వినతి


లక్ష్మికి సమస్యలను వివరిస్తున్న రైతులు

ముండ్లమూరు, ఆగస్టు 21 : మండలంలోని పలు గ్రామాల్లో మోదేపల్లి, రజానగరం మేజర్ల కింద ఆయకట్టు పరిధిలోని భూములకు సాగర్ జలాలు విడుదల చేయించాలని నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మిని బుధవారం మండలంలోని పోలవరం గ్రామంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు కోరారు. రెండు మేజర్ల పరిధిలో వరి సాగు చేసేందుకు నారుమళ్లు పోశారని, ప్రస్తుతం నీటి ఎద్దడితో అవి ఎండి పోతున్నాయని, కనీసం సాగర్ జలాలను విడుదల చేస్తే మేలు ఉంటుందని తెలిపారు. పై పెచ్చు వాగులు, చెరువుల్లో చుక్క నీరు లేక ఎండిపోవటం వల్ల సమీపంలోని వ్యవసాయ బోర్లు ఎండిపోవటం వల్ల రైతుల పరిస్థితి దుర్భరంగా తయారైందన్నారు. వెంటనే స్పందించిన ఇన్‌చార్జ్ లక్ష్మి సంబంధిత ఎన్ఎస్‌పీ ఎస్ఈ పాటు ఈఈలతో ఫోన్‌లో మాట్లాడారు. కనీసం చిలకలేరు, దోర్నపువాగులకు చెరువులకు నీరు నింపాలని ఆమె సూచించారు. దీంతో అధికారులకు ఆమె విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి మూడు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి వెంకట స్వామి, కాసా అంజిరెడ్డి, గూడాల శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిమోఫిలియా రోగులకు అందుబాటులో ఖరీదైన ఇంజక్షన్


బాలుడికి ఇంజక్షన్ చేసిన సూపరింటెండెంట్ సావిత్రి, ప్రొఫెసర్ శ్రీనివాసరావు

మార్కాపురం రూరల్, ఆగస్టు 21: మార్కాపురం సర్వజన వైద్యశాలలో హిమోఫిలియా వ్యాధిగ్రస్తులకు అత్యంత ముఖ్యమైన ఇంజక్షన్ ప్రస్తుతం రోగులకు అందుబాటులో ఉన్నట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ సావిత్రి తెలిపారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న గజ్జలకొండ గ్రామానికి చెందిన వర్షిత్‌కు బుధవారం చిన్న పిల్లల డాక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు ఇంజక్షన్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఇంజక్షన్ గుంటూరు, ఒంగోలు జీజీహెచ్‌లలో మాత్రమే ఉన్నదని, ప్రస్తుతం మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మాత్రమే ఉందని, ఈ అవకాశాన్ని వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంజక్షన్ వలన వ్యాధి ఉన్న వ్యక్తి శరీరంలో గడ్డకట్టే కారకాలను అడ్డుకుంటుందని తెలిపారు. ఈ సంక్లిష్ట పరిస్థితి సాధారణంగా హిమోఫిలియా ఉన్న రోగులలో సంభవిస్తుందని తెలిపారు. ఈ ఇంజక్షన్ బయట మార్కెట్లో కొనాలంటే సుమారు రూ.56 వేలు ఉంటుందని తెలిపారు. ఈ ఇంజక్షన్ వ్యాధిగ్రస్తులకు రెండు విడతలుగా వేయాల్సి ఉంటుందన్నారు. సంబంధిత వ్యాధిగ్రస్తులు మార్కాపురం సర్వజన వైద్యశాలలో అందుబాటులో ఉన్న ఇంజక్షన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

సీతారామపురం, ఆగస్టు 21 : నెల్లూరు జిల్లా సీతారామ పురంలోని ఓ లాడ్జిలో బుధవారం ప్రకాశం జిల్లా కొమరోలుకి చెందిన ఖలీల్ పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు, తన అత్తగారి ఊరైన మండలంలోని రంగనాయుడుపల్లిలో పెళ్లికి వచ్చానని చెప్పి ఖలీల్ మంగళవారం రాత్రి సీతారామ పురంలోని ఓ లాడ్జిలో బస చేశాడు. బుధవారం మధ్యాహ్నం వరకు తలుపులు తీయకపోవడాన్ని గమనించిన లాడ్జి సిబ్బంది తలుపులు తీసి చూడగా నోటి నుంచి నురుగురావడం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకుని అపస్మారకస్థితిలో ఉన్న అతన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే వ్యక్తి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని ఎస్ఐ అనూష తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

అత్యాచారాల నిరోధానికి కఠిన చట్టాలు

గిద్దలూరు, ఆగస్టు 21 :బీసీ మహిళలపై అత్యాచారాలు జరగకుండా కఠిన చట్టాలు తీసుకువచ్చేందుకు సీఎం చంద్రబాబునాయుడు స్పష్టమైన వైఖరితో ఉన్నారని బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్‌రావు పేర్కొన్నారు. ఆయన బుధవారం గిద్దలూరుకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థలలో 34 శాతం, చట్టసభల్లో 30శాతం బీసీలకు కేటాయిస్తామని చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చారని, హామీని నిలబెట్టుకునే చర్యలు చేపట్టాలని కోరారు.

వ్యవసాయ ఉత్పత్తుల పెంపు లక్ష్యంగా పనిచేయాలి

● కలెక్టర్ అన్సారియా ఆదేశం


వ్యవసాయశాఖ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 21 : వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలే లక్ష్యంగా క్షేత్రస్థాయి అధికారులు పని చేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపుహాలులో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణతో కలిసి వ్యవసాయశాఖపై సమీక్ష చేశారు. జిల్లాలో సాగు, ప్రకృతి వ్యవసాయ స్థితిగతులను, జిల్లావనరుల కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున క్షేత్రస్థాయి అధికారులు మరింత చురుకుగా పని చేయాలన్నారు. ఈ-పంట రిజిస్ట్రేషన్లు, కౌలు రైతులకుకార్డుల పంపిణీ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా గ్రామస్థాయిలో రైతులకు సిబ్బంది అందిస్తున్న సేవలను మండల అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. విత్తనాలు, పురుగు మందుల సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్స్ ద్వారా అందుతున్న సేవలపై కూడా కలెక్టర్ మాట్లాడారు. వచ్చే ఐదేళ్లలో జిల్లాలో వ్యవసాయ రంగం అభివృద్ధిపై మండలాల వారీగా విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. భూగర్భజల వనరులను అపరిమితంగా వినియోగించకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులతోనే సాగుచేసేలా అనువైన పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రకృతి సేద్యం కూడా పెరిగేలా చూడాలన్నారు సమావేశంలో డీఏవో శ్రీనివాసరావు, ఏపీసీఎన్ఎఫ్ ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి, మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిరోధించాలి

జిల్లాలో బాల్యవివాహాలు అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్సారియా ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపుహాలులో మహిళా శిశుసంక్షేమశాఖ, సార్డ్ ఎన్‌జీవో సంఘం నేతలతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. బాల్య వివాహాలపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ముందుకు పోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ మాధురి, జిల్లా బాలల సంరక్షణ అధికారి దినేష్‌కుమార్, సార్డ్ ప్రతినిధి సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుకున్నారు.. వదిలేశారు

మేత లేక అలమటిస్తున్న ఆవులు ● ఇప్పటికే రెండు పశువుల మృతి ● మరికొన్నింటికి అస్వస్థత


మేత, నీరు లేక నీరసించి బక్కచిక్కిపోయిన మూగజీవులు

గిద్దలూరు, ఆగస్టు 21 : కబేళాలకు తరలిస్తున్నారన్న అనుమానంతో విజయవాడ నుంచి కర్నూలు జిల్లా వైపుకు వెళుతున్న ఆవుల లారీని బీజేపీ నాయకులు పట్టుకున్నారు. స్థానిక పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో లారీని, అందులోని 75 ఆవులను గిద్దలూరు మార్కెట్‌యార్డు ఆవరణకు తరలించారు. ఈసంఘటన జరిగి రెండు వారాలు గడుస్తున్నది. మార్కెట్‌యార్డుకు తరలించిన ఆవులకు ఆహారం అందించేవారే కరువయ్యారు. దాంతో గత రెండు వారాలుగా ఆవులు బక్కచిక్కి పోతున్నాయి. ఆహారం కోసం అలమటిస్తున్నాయి. మార్కెట్‌యార్డు ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలను, అరకొర గడ్డిని తింటూ బక్కచిక్కి పోతున్నాయి. ఇటీవల చిన్నిపాటి వర్షాలు పడడంతో ఆ వర్షం నీటినే తాగునీటిగా మార్చుకుంటున్నాయి. రోడ్డున పోయే వ్యక్తులు ఏదైనా తెచ్చిపెడితే కొన్ని ఆవులకే పోషణ అందుతున్నది. మొదట్లో కొన్ని ఆవులకు అస్వస్థత కలుగగా బీజేపీ నాయకులు స్పందించి పశువైద్య సిబ్బందితో వైద్యసేవలు అందించారు. అయితే అధికారులు మాత్రం ఆవులకు పోషణ విషయం మరిచిపోయారు. దాంతో ఆకలికి తట్టుకోలేక మంగళవారం రెండు ఆవులు మృతిచెందగా మరో రెండు, మూడు ఆవులు మృత్యువుతో పోరాడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పట్టుబడిన ఆవులను గోశాలలకు తరలించడమో, లేదా వాటికి దాణా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సాగర్ కాలువలపై వైసీపీ నిర్లక్ష్యం

» ఐదేళ్లూ మరమ్మతులు పట్టించుకోని పాలకులు
» స్వచ్ఛందంగా కదిలిన రైతులు
» రూ.1.5లక్షలతో చేపట్టిన పూడికతీత పనులు


చినకొత్తపల్లి మైనర్‌లో ఎక్స్‌కవేటర్‌తో పూడికను తొలగిస్తున్న రైతులు

అద్దంకి, ఆగస్టు 21 : గత ఏడాది సాగర్ ఆయకట్టుకు సాగు నీరు విడుదల కాకపోవడం, వైసీపీ పాలకులు సాగర్ కాలువల మరమ్మతులను పట్టించుకోకపోవడంతో పంట పొలాలకు నీరు చేరే పరిస్థితి లేకుం డా పోయింది. ప్రస్తుతం సాగర్ నీరు సాగుకు విడుదలైనా పొలాలకు చేరడం కష్టంగా మారింది. పూడికతీత పనుల విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ నిధులు లేవని తెలిపారు. దీంతో రైతులు స్వచ్ఛందంగానే కాలువ పూడిక తీత పనులు చేసుకునేందుకు సిద్ధమయ్యారు. వెంపరాల మేజర్, చినకొత్తపల్లి మైనర్ కాలువల పూడిక తీత పనులు బుధవారం నుంచి ప్రారంభించారు. ఆయకట్టులో వి.కొప్పెరపాడు, గోవాడ, చినకొత్తపల్లి, సాధునగర్ గ్రామాల రైతులు సుమారు రూ.1.5 లక్షలు వసూలు చేసి రెండు ఎక్స్‌కవేటర్‌లతో పనులు చేస్తున్నారు. వెంపరాల మేజర్‌లో కొత్తూరు రోడ్డు నుంచి సుమారు 2కి.మీ. చినకొత్తపల్లి మైనర్‌లో సుమారు 4కి.మీ దూరం పూడికతీత పనులు చేస్తున్నారు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్న 5 సంవత్సరాలూ సాగర్ కాలువల మరమ్మతులకు నిధులు మంజూరు చేయకపోవడంతో కాలువలు మరింత అధ్వానంగా మారాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులు కామినేని శ్యామలరావు, సోమేపల్లి రాము, నరిశెట్టి వీరాంజనేయులు, స్వాములు తదితరులు ఆయకట్టు రైతులను సమన్వయం చేసుకుంటూ పూడికతీత పనులు చేపడుతున్నారు.

ఎకరాకు మూడు కేజీల గుళికలు వేయాలి


మొక్కజొన్నను పరిశీలిస్తున్న ఏవో కుమారి

బల్లికురవ, ఆగస్టు 21 : మొక్కజొన్న పంటలో మొవ్వ పురుగు, కత్తెర పురుగు నివారణకు రైతులు ఎకరాకు 3కేజీల గుళికలను ఆకు సుడులలో వేసుకోవాలని వ్యవసాయ అధికారి కుమారి తెలిపారు. మండలంలోని కొత్తూరు, వెలమవారిపాలెం గ్రామాలలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న, వరి నారుమడులను ఏవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి నారుమడులు సెంట్‌కు 160 గ్రాముల గుళికలు వేసుకుంటే చీడపీడల నుంచి పంటను కాపాడుకోవచ్చన్నారు. రైతులు వరినాట్లు వేసే ముందు ఎకరాకు 20కేజీల జింక్ సల్ఫేట్‌ను చల్లితే తెగుళ్ల బారినుంచి పంటను రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ పరిశీలనలో వీఏఏ చెన్నకేశవరెడ్డి, ప్రసన్న పాల్గొన్నారు.

మాక్ పోలింగ్ తప్ప మార్గం లేదు

● వైసీపీ నేత బాలినేని వ్యవహారంలో తేల్చిచెప్పిన కేంద్ర ఎన్నికల సంఘం
● పిటిషన్‌పై ముగిసిన వాదనలు
● తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

అమరావతి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు అభ్యంతరం లేవనెత్తినప్పుడు బర్న్ మెమొరీ ఏమైనా ట్యాంపరింగ్ జరిగిందా? అని నిర్ధారించుకొనేందుకు మాక్ పోలింగ్ నిర్వహణ తప్ప మరో మార్గం లేదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఒంగోలు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం కూడా హైకోర్టులో వాదనలు కొనసాగాయి. కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పుపై పిటిషనర్‌కు ఏమైనా సందేహం ఉంటే అక్కడకే వెళ్లి స్పష్టత కోరాలని తెలిపారు. మాక్ పోలింగ్ నిర్వహించాలని ఈసీఐ తీసుకున్న నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి ఉందన్నారు. ఎన్నికల పిటిషన్ దాఖలు చేసి కోర్టు ఆదేశిస్తే తప్ప వీవీప్యాట్లలో స్లిప్పులు లెక్కించడం సాధ్యపడదని తెలిపారు. వీవీప్యాట్ స్లిప్పులకు, బర్న్ మెమొరీకి సంబంధం లేదన్నారు. ఇరు పక్షాల వాదనలు ముగియడంతో న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది శ్రీరామ్ వాదనలు వినిపించారు. అభ్యర్థులు అభ్యంతరం లేవనెత్తిన ఈవీఎంల విషయంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని ఈసీఐ నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమన్నారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఈసీఐ వక్రభాష్యం చెబుతోందని తెలిపారు. వీవీప్యాట్‌లలో ఉన్న స్లిప్‌లను, ఈవీఎంలలో పోలైన ఓట్లను సరిపోల్చి చూడాలన్నదే సుప్రీంకోర్టు తీర్పు ఉద్దేశంగా పేర్కొన్నారు. సాంకేతిక అంశాలను ప్రస్తావిస్తూ అభ్యర్థులను ఈసీఐ గందరగోళానికి గురిచేస్తోందని చెప్పారు.

శ్రీశైలం ఘాట్ రోడ్డులో విరిగిపడ్డ కొండరాయి

పెద్దదోర్నాల, ఆగస్టు 21: నల్లమల అటవీ ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి కొండ చెరియలు విరిగి పెద్ద బండరాయి ఘాట్ రోడ్డుపై పడింది. బుధవారం శ్రీశైలం-దోర్నాల ఘాట్ రోడ్డుపై కొండరాయి అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలకు అవరోధం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కొండరాయిని అడ్డు తొలగించడంతో వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాగాయి.



పంపింగ్‌ను పరిశీలిస్తున్న
మాజీ జడ్పీటీసీ కందుల రామిరెడ్డి, టీడీపీ నాయకులు

సాగర్ నీటి పంపింగ్ పరిశీలన

మార్కాపురం, ఆగస్టు 21: మార్కాపురం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చే అత్యంత కీలకమైన సాగర్ జలాల పంపింగ్ ప్రక్రియను టీడీపీ నాయకులు బుధవారం పరిశీలించారు. త్రిపురాంతకం మండలం దూపాడు సమీపంలోని సాగర్ ప్రధాన కాలువ నుంచి సమ్మర్ స్టోరేజీ ట్యాంకులోకి ఏ విధంగా నీటిని పంపింగ్ చేస్తున్నారో గమనించారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నుంచి పట్టణంలోకి నీటిని పంపింగ్ చేయడంలో జరుగుతున్న వైఫల్యాన్ని గమనించారు. మొత్తం మూడు మోటార్లు ఉండగా రెండు మోటార్లు మరమ్మతులకు గురైనట్లు తెలుసుకున్నారు. ఉన్న ఒక్క మోటారు కూడా చెడిపోతే పట్టణ ప్రజలకు నీటిని ఏ విధంగా అందిస్తారని జడ్పీటీసీ మాజీ సభ్యుడు కందుల రామిరెడ్డి కమిషనర్ కిరణ్‌ను అడిగారు. త్వరలోనే మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. అంతేకాక పట్టణ ప్రజలకు కూడా నాలుగు రోజులకు ఒకసారి కాకుండా రోజుమార్చి రోజు నీరు ఇచ్చేందుకు కూడా చర్యలు చేపట్టాలని రామిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య, మాజీ కౌన్సిలర్ చలువాది వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు మాలపాటి వెంకటరెడ్డి, బొగ్గు శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పొదిలిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

డాక్టర్ హత్యకు నిరసనగా ర్యాలీ

పొదిలి, ఆగస్టు 21 : పీజీ విద్యార్థి, డాక్టర్ హత్యాచారం ఘటనకు నిరసనగా పట్టణంలోని బెల్లంకొండ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. పెద్దబస్టాండ్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పెదబస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి మౌమితను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు. ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ కోల్‌కతాఆర్జీకార్ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో డాక్టర్ మౌమితను కిరాతకంగా హత్య చేస్తే ఇంతవరకు నిందితులపై చర్యలు తీసుకోకుండా వ్యవహరించడం శోచనీయమన్నారు. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. హాస్పిటల్‌లో జరుగుతున్న సెక్స్‌రాకెట్, డ్రగ్స్‌మాఫియా, ఆర్గాన్‌ట్రేడ్‌లను బయటపెట్టినందుకే కిరాతకంగా మౌమితను హత్యచేశారన్నారు. వెంటనే వారిని పట్టుకొని శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈర్యాలీలో విద్యార్థులు పాల్గొన్నారు.



ఇంజక్షన్ చేస్తున్న సూపరింటెండెంట్ సావిత్రి, పొఫ్రెసర్ శ్రీనివాసరావు

హిమోఫిలియా రోగులకు అందుబాటులో ఇంజక్షన్

మార్కాపురం రూరల్, ఆగస్టు 21: స్థానిక సర్వజన వైద్యశాలలో హిమోఫిలియా వ్యాధిగ్రస్తులకు అత్యంత ముఖ్యమైన ఇంజక్షన్ ప్రస్తుతం రోగులకు అందుబాటులో ఉన్నట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ సావిత్రి తెలిపారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న గజ్జలకొండ గ్రామానికి చెందిన వర్షిత్‌కు బుధవారం చిన్న పిల్లల డాక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు ఇంజక్షన్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఇంజక్షన్ గుంటూరు, ఒంగోలు జీజీహెచ్‌లలో మాత్రమే ఉన్నదని, ప్రస్తుతం మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మాత్రమే ఉందని, ఈ అవకాశాన్ని వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంజక్షన్ వలన వ్యాధి ఉన్న వ్యక్తి శరీరంలో గడ్డకట్టే కారకాలకు వ్యతిరేకంగా శరీరం ప్రతిరోధకాలను ఉత్పత్తి చేసినప్పుడు ఉత్పన్నం అవుతుందని తెలిపారు. ఈ సంక్లిష్ట పరిస్థితి సాధారణంగా హిమోఫిలియోఉన్న రోగులలో సంభవిస్తుందని తెలిపారు. ఈ ఇంజక్షన్ బయట మార్కెట్లో కొనాలంటే సుమారు రూ.56 వేలు ఉంటుందని తెలిపారు. ఈ ఇంజక్షన్ వ్యాధిగ్రస్తులకు రెండు విడతలుగా వేయాల్సి ఉంటుందన్నారు. సంబంధిత వ్యాధిగ్రస్తులు మార్కాపురం సర్వజన వైద్యశాలలో అందుబాటులో ఉన్న ఇంజక్షన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

● మృతుడిది కొమరోలు



ఖలీల్ మృతదేహం

సీతారామపురం, ఆగస్టు 21 : నెల్లూరు జిల్లా సీతారామ పురంలోని ఓ లాడ్జిలో బుధవా రం ప్రకాశం జిల్లా కొమరోలుకి చెందిన ఖలీల్ పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు, తన అత్తగారి ఊరైన మండలంలోని రంగనాయుడుపల్లిలో పెళ్లికి వచ్చానని చెప్పి ఖలీల్ మంగళవారం రాత్రి సీతారామపురంలోని ఓ లాడ్జిలో బస చేశాడు. బుధవారం మధ్యాహ్నం వరకు తలుపులు తీయకపోవడాన్ని గమనించిన లాడ్జి సిబ్బంది తలుపులు తీసి చూడగా నోటి నుంచి నురుగురావడం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకుని అపస్మారకస్థితిలో ఉన్న అతన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే వ్యక్తి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని ఎస్ఐ అనూష తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

అత్యాచారాల నిరోధానికి కఠిన చట్టాలు

గిద్దలూరు, ఆగస్టు 21 :బీసీ మహిళలపై అత్యాచారాలు జరగకుండా కఠిన చట్టాలు తీసుకువస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన వైఖరితో ఉన్నారని బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్‌రావు అన్నారు. ఆయన బుధవారం గిద్దలూరుకు వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ నిన్నటి ఎన్నికలలో ఎన్‌డీఏ కూటమి విజయానికి బీసీలందరూ కృషి చేశారని అన్నారు. స్థానిక సంస్థలలో 34 శాతం, చట్టసభల్లో 30శాతం బీసీలకు కేటాయిస్తామని చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చారని, హామీని నిలబెట్టుకునే చర్యలు చేపట్టాలని కోరారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ, స్థానిక బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రజక విద్యా సంక్షేమ సంఘం ఏర్పాటు

మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 21: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో నూతనంగా రజక విద్యా సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు సంఘం అధ్యక్షులు దేవలూటి శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఉన్న ఈ సంఘాన్ని కొత్తగా రజక విద్యా సంక్షేమ సంఘంగా నామకరణం చేశామన్నారు. ఈ సంఘం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఆర్థికంగా వెనుకబడిన పేద రజక విద్యార్థులకు వారి అభివృద్ధికి లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘం ఆధ్వర్యంలోనే రెండు తెలుగు రాష్ట్రాలలో విద్యాసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

ముమ్మరంగా వ్యవసాయ పనులు

● విస్తృతంగా మిరపనాట్లు



పొలానికి మిరపనారు తరలిస్తున్న రైతు

పెద్దదోర్నాల, ఆగస్టు 21:దోర్నాల మండలంలో మంగళవారం అర్థరాత్రి కురిసిన వర్షం రైతుల్లో సంతోషాన్ని నింపింది. దీంతో వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఎపుడెప్పుడా అని ఎదురు చూస్తున్నట్లుగా మిరపనాట్ల కోసం రైతులు యత్నాలు ప్రారంభించారు. ఇప్పటి వరకు వర్షం కోసం ఎదురు చూసి ఆందోళనలో ఉన్న రైతన్నలకు రాత్రి కురిసిన వాన ఊరట నిచ్చింది. ముఖ్యంగా నల్లమల అటవీ ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసి కడపరాజుపల్లె చెరువు, బొమ్మలాపురం చెరువుకు సగానికి పైగా నీరు చేరింది. మంచి అదనులో వాన కురిసిందన్న సంతోషంతో విస్తారంగా మిరప నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. షెడ్లలో పెంచిన నారు, సొంత భూముల్లో పెంపకం చేపట్టిన నారు ఏతకు వచ్చింది. కూలీలు కూడా వర్షంతో పనులు ప్రారంభం కావడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయపనులు ఊపందుకుంటాయని రైతులు చెబుతున్నారు. మండలంలో సుమారు 5,000 ఎకరాల్లో మిరప సాగు చేసే అవకాశం ఉంది. అలాగే కంది, పొగాకు, మినుము, తదితర పైర్ల సాగుతో బీళ్లన్నీ పంట పొలాలుగా మారనున్నాయి. ఖరీఫ్‌లో కేవలం పత్తి మాత్రమే వెయ్యి ఎకరాల్లో సాగయింది. అది కూడా పూత పిందె దశలో బెట్టకు వచ్చి దిగుబడులు రాలేదు. ఈ వానకు తిరిగి కొంతవరకు పైర్లు జీవం పోసుకుని దిగుబడులు ఇచ్చే అవకాశం లేకపోలేదని పత్తి రైతులు తెలిపారు. రబీ సీజన్‌కు వాతావరణం అనుకూలంగా మారే పరిస్థితులు నెలకొనాలంటే వర్షాలు ఇంకా కురియాల్సి ఉంది.



ఎర్రగొండపాలెం మండలం వై.కొత్తపల్లి గ్రామ పొలాల్లో మిరపనాట్లు వేస్తున్న కూలీలు

ఎర్రగొండపాలెం మండలంలో..

ఎర్రగొండపాలెం : మండలంలోని పలు గ్రామాల్లో మిరపనాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మండలంలో గతమూడు రోజులుగా కురిసిన వర్షానికి అన్ని గ్రామాల్లో ఒంటి మొక్క మిరపనాట్లు రైతులు వేయిస్తున్నారు. గత రెండు నెలలుగా వర్షాలు పూర్తిస్థాయిలో కురవక పోవడంతో మిరపతోటలు సాగుచేసే రైతులు వర్షం కోసం ఎదురు చూశారు. ప్రస్తుతం మిరపనాట్లు వేసేందుకు సరిపోయే వర్షాలు కురవడంతో మండలంలోని అన్ని గ్రామాల రైతులు మిరపనాట్లు వేయిస్తున్నారు.ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో మండలంలో 2,942 హెక్టార్ల విస్తీర్ణంలో మిరప సాగు చేయాల్సి ఉండగా ఇప్పటికి మండలంలో 30 హెక్టార్ల విస్తీర్ణంల మాత్రమే సాగుచేశారు. గత మూడు రోజులుగా వర్షం కురిసి భూమిలో పదును ఉండడంతో మిరప నారు కొనుగోలు చేసి నాట్లు వేయిస్తున్నారు. ఒంటిమొక్క మిరప నారు ఒక్కో మొక్క 75పైసల నుంచి రూపాయి వరకు రేటు పలుకుతోంది. మండలంలోని వైకొత్తపల్లి, గురిజేపల్లి, బోయలపల్లి, గోళ్ళవిడపి, వీరభద్రాపురం, గుర్రపుసాల, గంజివారిపల్లె, కొలుకుల గ్రామాల్లో మిరప నాట్లు నాటే పనులు జరుగుతున్నాయి.

పట్టుకున్నారు.. వదిలేశారు

● మేత లేక అలమటిస్తున్న ఆవులు
● ఇప్పటికే 2 మృతి ● మరికొన్నింటికి అస్వస్థత



మేత, నీరు లేక నీరసించి బక్కచిక్కిపోయిన ఆవులు

గిద్దలూరు, ఆగస్టు 21 : కబేళాలకు తరలిస్తున్నారన్న అనుమానంతో విజయవాడ నుంచి కర్నూలు జిల్లా వైపుకు వెళుతున్న ఆవుల లారీని బీజేపీ నాయకులు పట్టుకున్నారు. స్థానిక పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో లారీని, అందులోని 75 ఆవులను గిద్దలూరు మార్కెట్‌యార్డు ఆవరణకు తరలించారు. ఈసంఘటన జరిగి రెండు వారాలు గడుస్తున్నది. మార్కెట్‌యార్డుకు తరలించిన ఆవులకు ఆహారం అందించేవారే కరువయ్యారు. దాంతో గత రెండు వారాలుగా ఆవులు బక్కచిక్కి పోతున్నాయి. ఆహారం కోసం అలమటిస్తున్నాయి. మార్కెట్‌యార్డు ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలను, అరకొర గడ్డిని తింటూ బక్కచిక్కిపోతున్నాయి. ఇటీవల చిన్నిపాటి వర్షాలు పడడంతో ఆ వర్షం నీటినే తాగునీటిగా మార్చుకుంటున్నాయి. రోడ్డున పోయే వ్యక్తులు ఏదైనా తెచ్చిపెడితే కొన్ని ఆవులకే పోషణ అందుతున్నది. మొదట్లో కొన్ని ఆవులకు అస్వస్థత కలుగగా బీజేపీ నాయకులు స్పందించి పశువైద్య సిబ్బందితో వైద్యసేవలు అందించారు. అయితే అధికారులు మాత్రం ఆవులకు పోషణ విషయం మరిచిపోయారు. దాంతో ఆకలికి తట్టుకోలేక మంగళవారం రెండు ఆవులు మృతిచెందగా మరో రెండు, మూడు ఆవులు మృత్యువుతో పోరాడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పట్టుబడిన ఆవులను గోశాలలకు తరలించడమో, లేదా వాటికి దాణా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పోటీలతో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

మార్కాపురం, ఆగస్టు 21: పోటీలతో క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మాజీ జడ్పీటీసీ కందుల రామిరెడ్డి అన్నారు. స్థానిక ఎస్‌వీకేపీ డిగ్రీ కళాశాలలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, టీడీపీ యువ నాయకులు రాఘవరెడ్డిలు పార్లమెంట్ స్థాయిలో నిర్వహిస్తున్న ప్రకాశం క్రికెట్ లీగ్‌ను బుధవారం రామిరెడ్డి ప్రారంభించారు. ముందుగా నియోజకవర్గస్థాయిలో పోటీలో ఉన్న 32 జట్లకు మాగుంట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పోటీలను గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సాయికుమార్, టీడీపీ పట్టణ, మండల, తర్లుపాడు మండల అధ్యక్షులు డాక్టర్ షేక్ మౌలాలి, జవ్వాజి రామాంజులరెడ్డి, ఉడుముల చిన్నపరెడ్డి, జనసేన జిల్లా కార్యదర్శి సయ్యద్ సాధిక్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పీవీ కృష్ణారావు, రాక్‌వెల్ స్కూల్ కరస్పాండెంట్ వెన్నా నాగార్జునరెడ్డి, యువ పారిశ్రామికవేత్తలు వెన్నా నరేందర్ రెడ్డి, సూర కౌశిక్‌రెడ్డి, 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య టీడీపీ నాయకులు మాలపాటి వెంకటరెడ్డి, బొగ్గు శేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.



క్రీడాకారులకు క్రికెట్ కిట్లు
అందజేస్తున్న టీడీపీ నాయకుడు రామిరెడ్డి

కాలువల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

మార్కాపురం, ఆగస్టు 21: మున్సిపాలిటీ పరిధిలోని కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి వర్షాకాలంలో రోడ్లపైకి మురుగుపారుతోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రజ్యోతిలో 'అధ్వానంగా పారిశుధ్యం' శీర్షికన ఈ నెల 19వ తేదీన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన మున్సిపల్ పారిశుధ్య విభాగం అధికారులు యుద్ధప్రాతిపదికన కార్మికులతో ప్రధాన కాలువల్లోని చెత్తను తొలగిస్తున్నారు. ముఖ్యంగా కళాశాల రోడ్డులోని ప్రధాన మురుగునీటి కాలువ, కంభం రోడ్డు, తర్లుపాడు రోడ్డులో కాలువల్లో చెత్తను తొలగించే పనులు చేపట్టారు. కాలువల్లోంచి తీసిన చెత్తను వాహనాల్లో డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు.



మురుగుకాలువల్లో చెత్తను తొలగిస్తున్న మున్సిపాల్టీ పారిశుధ్య కార్మికులు

కొత్త బస్సులు మంజూరు చేయాలి

గిద్దలూరు టౌన్, ఆగస్టు 21 : విజయవాడలోని ఆర్టీసీ భవన్‌లో ఆసంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు బ్రహ్మానందరెడ్డి, రవివర్మలను స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గిద్దలూరు, కంభం ఆర్టీసీ బస్టాండ్ల అభివృద్ధి, ప్రయాణికులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, కొత్త బస్సులను మంజూరు చేయాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించాలని, ఇంటర్‌స్టేట్ సర్వీసులలో ఏసీ బస్సులను ప్రవేశపెట్టాలని, ప్రయాణికుల సంఖ్యకు తగ్గట్లు బస్సుల సంఖ్య పెంచాలని ఎమ్మెల్యే కోరారు. దశల వారీగా ఆయా సమస్యలను పరిష్కరిస్తామని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి హామీ ఇచ్చారు.



ఆర్టీసీ ఈడీలతో మాట్లాడుతున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

తాడివారిపల్లెలో పశువైద్య శిబిరం

తర్లుపాడు, ఆగస్టు 21: మండలంలోని తాడివారిపల్లెలో పశు గ్రామీణాభివృద్ధి సంస్థ, పశుసంవర్థక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 44 గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు రాజశేఖర్‌రెడ్డి, ఎ.నాగార్జునరెడ్డి, పూసలపాడు, తర్లుపాడు మండలంలోని సిబ్బంది పాల్గొన్నారు.

మెగా పశువైద్య శిబిరం

పుల్లలచెరువు : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వ పశువైద్యశాల ఆధ్వర్యంలో పుల్లలచెరువులో మెగా పశువైద్యశిబిరం నిర్వహించారు. బుధవారం పుల్లలచెరువులో పశువైద్యాధికారి మార్కాపురం డిప్యూటీ డైరెక్టరు యోగేంద్ర ప్రసాద్ రైతులకు మందులను పంపిణీ చేశారు. మండల పశు వైద్యాధికారి నాగుల్‌మీరా, టీడీపీ మండలాధ్యక్షుడు పి. ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

తీర్పును పునః సమీక్షించాలి

పుల్లలచెరువు, ఆగస్టు 21: : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం భారత్ బంద్‌లో భాగంగా మండల కేంద్రమైన పుల్లలచెరువులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎలిశెల ఏడుకొండలు,గుంటి శ్రీను, వెంకటేశ్వర్లు,నాసరయ్య,అంజిబాబు,చిన్న ముసలయ్య,తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో

మార్కాపురం వన్‌టౌన్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్టీ, ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం బంద్ నిర్వహించారు. పట్టణంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు మూయించారు. అనంతరం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. అధ్యాపకులు చిన్న వెంకటేశ్వర్లు, న్యాయవాదులు రత్నకుమార్, ఎం.కాశీశ్వరరావు, చెన్నకేశవులు, నాయకులు పాల్గొన్నారు.

త్రిపురాంతకంలో..

త్రిపురాంతకం : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీ యువత ఆధ్వర్యంలో బుధవారం బంద్ నిర్వహించారు. అనంతరం వై.పాలెం కూడలి వరకు ర్యాలీ నిర్వహించివర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఎర్రగొండపాలెంలో

ఎర్రగొండపాలెం : ఎర్రగొండపాలెంలో జేఏసీ ఆధ్వర్యంలో భారత్ బంద్ బుధవారం ప్రశాంతంగా జరిగింది. ప్రధాన సెంటరులో షాపులను, బ్యాంక్‌లను, ప్రయివేటు పాఠశాలలను ఉదయం పూట మూసి వేయించారు. జేఏసీ నాయకులు వెంకటేశ్వరావు, రాజశేఖర్, గుంటిరాము, తూమాటి రాంబాబు, సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా వృద్ధుల దినోత్సవం

పొదిలి, ఆగస్టు 21 : జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని వాకర్స్, నవ్వులపువ్వుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ సూపర్‌వైజర్ బాషా మొహిద్దీన్, రచయిత మల్లికార్జున్, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మూసాజానీ తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లతో బేస్‌లైన్ పరీక్ష



ట్యాబ్ ఆధారిత పరీక్షలను పరిశీలిస్తున్న ఎంఈవో శార్వాణి

కంభం, ఆగస్టు 21 : స్థానిక గురుకుల పాఠశాలలో బుధవారం నిర్వహించి సీబీఎస్ఈ ట్యాబ్ ఆధారిత బేస్‌లైన్ పరీక్షలను ఎంఈవో కె.శార్వాణి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పెన్ను, పేపర్ అవసరం లేకుండా ట్యాబ్ పరీక్షలను నిర్వహించడం సాంకేతిక అభివృద్ధికి సూచికలన్నారు. ఈతరహా పరీక్షలు విద్యార్థులకు సాంకేతిక సోపనాలుగా నిలిచి ఉంటాయన్నారు. మొత్తం 81 మంది ఈ పరీక్షల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చాముండేశ్వరి, మండల సమన్వయకర్త చిన్ని, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ



సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్ ఆంజనేయరెడ్డి

గిద్దలూరు, ఆగస్టు 21 : గిద్దలూరు మండలంలోని అంబవరం, వెల్లుపల్లి సచివాలయాలను తహసీల్దార్ ఎం.ఆంజనేయరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారు పేర్కొన్న సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

పొదిలి ఎస్ఐగా వేమన



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ వేమన

పొదిలి, ఆగస్టు 21 : పొదిలి నూతన ఎస్ఐగా వి. వేమన బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో కందుకూరు, బల్లికురవ, చీరాల, ఒంగోలు తదతర స్టేషన్‌లలో విధులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పట్టణంలో ప్రధానంగా ట్రాఫిక్‌తోపాటు సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానన్నారు. స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పనులు చేయవద్దని ఆయన హెచ్చరించారు.

పొగాకు రహితమే మనకు హితం



పొగాకు ప్రమాదకరమంటూ విద్యార్థులకు పటాలు చూపిస్తున్న హెచ్ఎం సరోజ

కంభం, ఆగస్టు 21 : పొగాకు రహిత సమాజమే ఆరోగ్య హేతువని, పొగాకు అత్యంత ప్రమాదకరమైనదని కంభం మండలం హజరత్‌గూడెం ప్రధానోపాధ్యాయురాలు ఎ.సరోజ తెలిపారు. పొగాకు రహిత ప్రాంతాలుగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పొగాకు వ్యతిరేక పోస్టర్లను ఆవిష్కరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేపై అవగాహన



బీఎల్‌వోల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు శ్రీనివాస్

త్రిపురాంతకం, ఆగస్టు 21: ఓటర్ ఇంటింటి సర్వేపై బీఎల్‌వోలకు అవగాహనా కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈసందర్భంగా తహసీల్దారు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఓటర్ సర్వేపై సమగ్ర సమాచారాన్ని తెలుసుకుని ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, డీటీ భ్రమరాంబ, ఆర్ఐ ముకుందహరి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

దోర్నాల ఎస్సైగా మహేష్



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ మహేష్

పెద్ద దోర్నాల, ఆగస్టు 21: దోర్నాల మండల నూతన ఎస్సైగా వెలగా మహేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎస్సైగా పని చేసిన అంకమరావు బదిలీపై మార్కాపురం రూరల్‌కు వెళ్లగా ఒంగోలు నుంచి మహేష్ దోర్నాలకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు కృషి చేస్తానని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న సీఐ రామకోటయ్య

గిద్దలూరు, ఆగస్టు 21 : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గిద్దలూరు సీఐ రామకోటయ్య బుధవారం రాచర్ల పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేశారు. కేసు డైరీలను, రిజిస్టర్లను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పూర్తి చేయాలని, త్వరగా విచారణ జరిపి నిందితులను కోర్టుకు పంపాలని ఆదేశించారు. గంజాయి, పేకాట, గుట్కా అమ్మకాలపై నిఘా పెట్టాలని, అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, దొంగతనాలు జరుగకుండా నైట్ పెట్రోలింగ్ చేయాలని, సైబర్ నేరాలపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సీఐ రామకోటయ్య ఈసందర్భంగా సిబ్బందిని ఆదేశించారు.


శ్రీశైలం ఘాట్‌రోడ్డులో విరిగిపడ్డ కొండరాయి



రోడ్డుపై పడిన పెద్ద బండరాయి

పెద్ద దోర్నాల, ఆగస్టు 21:నల్లమల అటవీ ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి కొండ చెరియలు విరిగి పెద్ద బండరాయి ఘాట్ రోడ్డుపై పడింది. బుధవారం శ్రీశైలం-దోర్నాల ఘాట్ రోడ్డుపై కొండరాయి అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలకు అవరోధం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కొండరాయిని అడ్డు తొలగించడంతో వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాగాయి.

సుదర్శన క్రియతో సంపూర్ణ ఆరోగ్యం



యోగా చేస్తున్న చిన్నారులు

గిద్దలూరు టౌన్, ఆగస్టు 21 : గిద్దలూరు మండలంలోని ముండ్లపాడు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో యోగా సాధన నిర్వహించారు. సుదర్శన క్రి య గురించి వివరించి యోగా చేయించారు. యోగా గురూజీ నారాయణరెడ్డి మాట్లాడుతూ నిత్యం యోగా, ప్రాణాయామం, సుదర్శన క్రియ చేయడం ద్వారా శారీరక, మానసిక ఆనందంతోపాటు నిత్యం ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. హెచ్ఎం కె.లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాచర్లలో : రాచర్లలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో సుదర్శన క్రియ యోగా గురించి సాధన చేయించారు. నిత్య సాధన ద్వారా శారీరక రుగ్మతల నుంచి దూరమై ఆరోగ్యంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మాలకొండమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొజిషన్ సర్టిఫికెట్లతో కబ్జా

వైసీపీ హయాంలో భూఅక్రమాలు వెలుగులోకి

కుంటపోరంబోకు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ

ముడుపులు తీసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించిన కొందరు అధికారులు

కూటమి ప్రభుత్వం రాకతో బయటకు వస్తున్న అక్రమాలు

రికార్డులను జల్లెడపడుతున్న కొత్త అధికారులు



పొజిషన్ సర్టిఫికెట్ ద్వారా స్వాహాకు యత్నాలు చేస్తున్న కుంట పోరంబోకు భూమి

దర్శి, ఆగస్టు 21 : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, స్థలాలకు రక్షణ లేకుండాపోయింది. వాటిని స్వాహా చేసేందుకు కొంతమంది అక్రమార్కులు కొత్తఎత్తులు ప్రదర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా కుంటపోరంబోకు భూములకు, ప్రభుత్వ స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లు తీసుకున్నారు. గతంలో పనిచేసిన అధికారులు కొంతమంది లక్షలాది రూపాయలు ముడుపులు తీసుకొని వైసీపీ నాయకులకు అడ్డగోలుగా సర్టిఫికెట్లు ఇచ్చారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులు రికార్డులను జల్లెడపట్టి అక్రమాలను వెలికితీస్తున్నారు. తాజాగా దర్శి రెవెన్యూలోని 450/7 సర్వేనెంబర్‌లోని కుంట పోరంబోకు భూమికి ఒక వైసీపీ నాయకుడు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పొజిషన్ సర్టిఫికెట్ తీసుకున్నాడు. ఈ విషయం కార్యాలయంలో సిబ్బందికి తెలిసినప్పటికీ అప్పుడు ఏమి మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయారు. ప్రభుత్వం మారటంతో కొత్త అధికారులకు గతంలో జరిగిన అక్రమాల సమాచారాన్ని ప్రస్తుత అధికారులకు అందిస్తున్నారు. 450/7 సర్వేనెంబర్‌లో 1.19 ఎకరాలు కుంటభూమి ఉంది అందులో 86 సెంట్లు రైల్వే లైను కిందపోయింది. ఇంకా 33 సెంట్లు ఖాళీగా ఉంది. దర్శి-తూర్పుగంగవరం ప్రధాన రహదారిని అనుకొన్ని ఉన్న ఈ స్థలం స్వాహాకు ఆ వైసీపీ నాయకుడు పథకం ప్రకారం పొజిషన్ సర్టిఫికెట్ తీసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం అక్కడ సెంటు ధర రూ.10 లక్షలకు పైగా ఉంది. సుమారు రూ.3 కోట్లు విలువ చేసే కుంట పోరంబోకు భూమిని కైవసం చేసుకునేందుకు పావులు కదిపాడు.

అదేవిధంగా దర్శి పట్టణంలో అనేక విలువైన స్థలాలకు వైసీపీ సానుభూతిపరులు పొజిషన్ సర్టిఫికెట్లు పొందినట్లు తెలుస్తుంది. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న సర్టిఫికెట్లను అడ్డుపెట్టుకొని ఆ స్థలాల్లో నిర్మాణాలు చేశారు. రికార్డుల్లో తమకు పూర్తి హక్కులు కల్పించుకునేందుకు నగర పంచాయితీ కార్యాలయానికి వెళ్లి పన్ను కట్టించుకోవాలని అక్రమార్కులు కోరుతున్నారు. గతంలో ఇచ్చిన పొజిషియన్ సర్టిఫికెట్లు చూపించి అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. బండిదారి, వాగుపోరంబోకు, కుంట పోరంబోకు భూములకు నిబంధనలకు విరుద్ధంగా అధికారులు ముడుపులు తీసుకొని సర్టిఫికెట్లు ఇవ్వటంతో ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఈ విషయంపై తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌ను వివరణ కోరగా కుంట పోరంబోకు భూమికి గతంలో పొజిషన్ సర్టిఫికెట్ తీసుకున్నట్లు సమాచారం తెలిసిందన్నారు. ఆ భూమికి సర్టిఫికెట్ పొందే అవకాశం లేదని చెప్పారు. ఆ భూమికి కంచె ఏర్పాటు చేసి భద్రపరుస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సర్టిఫికెట్లు తీసుకున్న వారి వివరాలు సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'విద్యను ప్రోత్సహించేందుకే తల్లికి వందనం'

ముండ్లమూరు, ఆగస్టు 21 : విద్యాభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, అందుకే అమ్మకు వందనం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి చెప్పారు. ఆమె బుధవారం మండలంలోని పోలవరంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాలెంపాటి మల్లికార్జునరావు మనువడు అపర్య సూర్య పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని 65 పాఠశాలలకు మెడికల్ కిట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే మల్లికార్జునరావు కుటుంబ సభ్యులు లాంటి దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ మాజీ సభ్యులు వరగాని పౌలు, మాజీ ఎంపీపీ కోడెల మస్తాన్‌రావు, జితేంద్ర, శాంతిప్రియ, తిరుపతి నాయుడు, తిరుపతి రాయుడు, కొర్రపాటి బుచ్చిబాబు, ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తాళ్లూరు ఎస్సైగా మల్లికార్జునరావు బాధ్యతల స్వీకరణ



ఎస్సై మల్లికార్జునరావు

తాళ్లూరు, ఆగస్టు 21 : తాళ్లూరు పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా ఎస్.మల్లికార్జునరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న కె.విజయ్‌కుమార్‌ను దొనకొండకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఒంగోలు వీఆర్‌లో ఉన్న మల్లికార్జునరావును ఇక్కడకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రశాంతతకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ మోహన్‌రావు పాల్గొన్నారు. తొలుత ఎస్సై గుంటిగంగమ్మ తల్లి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో దద్దాల

పామూరు, ఆగస్టు 20 : మండంలోని ఇనిమెర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి స్వామి విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్, ఎంపీపీ గంగసాని లక్ష్మీ, జడ్పీటీసీ సభ్యుడు చప్పిడి సుబ్బయ్యతో కలిసి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అతిథులకు శాలువలతో సత్కరించారు.

టీచర్ల సర్దుబాటును నిలిపివేయాలి

ఒంగోలు(విద్య), ఆగస్టు 21 : ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా, అసంబద్ధంగా జరిగిన టీచర్ల సర్దుబాటును వెంటనే నిలిపివేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓవీ.వీరారెడ్డి, డి.వీరాంజనేయులు, ఎస్.రవి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్థానిక అధికారుల ప్రమేయం లేకుండా డిజిటలైజేషన్ పేరుతో సర్దుబాటు ప్రక్రియను గందరగోళంగా మార్చారని ఆరోపించారు. వచ్చిన అభ్యంతరాలను ఖాతరు చేయకుండా సర్దుబాటు చేయడం దారుణంగా ఉందన్నారు. ఉద్యోన్నతులకు అన్ విల్లింగ్ ఇచ్చిన వారిని బలవంతంగా హైస్కూలుకు కేటాయించడం, 1, 2 తరగతులకు బోధించే టిడిసి/డిఇడి టీచర్లను సర్దుబాటుకు చూపించడం, నిబంధనలకు విరుద్ధంగా ఉర్దూ పోస్టులను సర్దుబాటు చేయడం తగదన్నారు.

వర్షాభావంతో ఎండుతున్న పంటలు

అల్లాడిపోతున్న రైతులు

సాగు కోసం విడుదల చేయని సాగర్ జలాలు

వెంటనే నీటిని వదలాలని కోరుతున్న రైతాంగం

తాళ్లూరు, ఆగస్టు 21 : మండలంలో వర్షాలు సక్రమంగా కురవక పంటలు ఎండుముఖం పడుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన వర్షాలకు రైతులు మొక్కజొన్న, నువ్వు, సజ్జ, కంది తదితర పంటలు వేశారు. కాలక్రమంలో వర్షాలు కురవలేదు. దీంతో పంటలకు గడ్డు పరిస్థితి ఎదురైంది. ఎగువ రాష్ట్రాలలో కురిసిన వర్షాలకు ఈ ఏడాది శ్రీశైలం, సాగర్ డ్యాంలు నిండుకుండలా మారాయి. వందలాది టీఎంసీల నీరు సముద్రంపాలైంది. అయితే సాగర్ ప్రాజెక్ట్ ఉన్నతాధికారులు కాలువలకు సాగు నీటిని విడుదల చేయలేదు. దీనిపై రైతులు అగ్గి మీద గుగ్గిలం అవుతున్నారు. నీటిని అలా సముద్రం పాలుజేసేకన్నా పంటలకు ఇస్తే బాగుంటుందని రైతులు కోరుతున్నారు. ఒంగోలు, తదితర పట్టణాలలో తాగునీటి అవసరాల కోసం కాలువలకు విడుదలైన నీటితో మండలంలోని బొద్దికూరపాడు, లక్కవరంలోని తాగునీటి పెదచెరువులను మాత్రమే సాగర్ జలాలతో నింపారు. విఠలాపురం, మన్నేపల్లి, లక్కవరం చిన చెరువులు చుక్క నీరు లేకుండా ఎండిపోయాయి. మండలంలోని మిగిలిన చెరువుల గురించి పట్టించుకోకపోవటంతో ఆయకట్టు బీడు భూములుగా మారాయి. డ్యాంల నుంచి నీరు సముద్రం పాలవుతున్నా ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వరి భూముల్లో సైతం ఆరుతడి పంటలు

మండలంలో కరవది, రజానగరం మేజర్ కాలువల కింద ఈ ఏడాది ఆరుతడి పంటలు వేశారు. బొద్దికూరపాడు, వెలుగువారిపాలెం, రెడ్డినగర్, చింతలపాలెం రైతులు ఏటా ఈ సమయంలో వరి సాగు చేపట్టేవారు. ఈఏడాది సాగర్ జలాలు రానందున మెట్టపంటలైన కంది, పెసర, జొన్న, సజ్జ వంటి ఇతర పంటలు సాగు చేశారు. అలాగే రజానగరం మేజర్ కింద తాళ్లూరు, విఠలాపురం తదితర గ్రామాలలో వేసిన మొక్కజొన్న పంట కూడా ఎండిపోతోంది. అలాగే దోసకాయలపాడు, నాగంబొట్లపాలెం, శివరాంపురం గ్రామాల వద్ద వేసిన చెరుకు పంటకు నీరందక ఎండు ముఖం పడుతున్నాయి.



రజానగరం మేజర్‌లో ఎండిపోతున్న మొక్కజొన్న పంట

పంటలు సాగు వివరాలివీ...

ఖరీఫ్ సీజన్‌లో వరి 2,693 హెక్టార్లు సాగు చేయాల్సి ఉండగా కేవలం 640హెక్టార్లు, వరి 1642 హెక్టార్లకుగాను 286 హెక్టార్లు, కంది 1352 హెక్టార్లకు 135హెక్టార్లు, మొక్కజొన్న 355 హెక్టార్లకు 174 హెక్టార్లు, సజ్జ 394హెక్టార్లకు 45హెక్టార్లు, కూరగాయలు 23 హెక్టార్లకు 4 హెక్టార్లు సాగు చేపట్టారు.

మండలంలోని దోర్నపువాగు, వావిళ్లవాగు, కాళ్లవాగులు చుక్కనీరు లేకుండా ఎండిపోవటంతో పొలాలకు వెళ్లిన పశువులు కూడా నీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి. డ్యామ్‌లు నిండి నీరు సముద్రం పాలవుతున్నా పంటలను కాపాడేందుకు నీరు విడుదల చేయకపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగర్ జలాలను మండలంలోని చెరువులకు, వాగులు, కుంటకు విడుదల చేయాలని కోతున్నారు.

పంటలను కాపాడండి

టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మికి రైతుల వినతి

నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు

ముండ్లమూరు, ఆగస్టు 21 : మండలంలోని పలు గ్రామాల్లో మోదేపల్లి, రజానగరం మేజర్ల కింద ఆయకట్టు పరిధిలోని భూములకు సాగర్ జలాలు విడుదల చేయించాలని నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మిని బుధవారం మండలంలోని పోలవరం గ్రామంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు కోరారు. రెండు మేజర్ల పరిధిలో వరి సాగు చేసేందుకు నారుమళ్లు పోశారని, ప్రస్తుతం నీటి ఎద్దడితో అవి ఎండి పోతున్నాయని, కనీసం సాగర్ జలాలను విడుదల చేస్తే మేలు ఉంటుందని తెలిపారు. పై పెచ్చు వాగులు, చెరువుల్లో చుక్క నీరు లేక ఎండిపోవటం వల్ల సమీపంలోని వ్యవసాయ బోర్లు ఎండిపోవటం వల్ల రైతుల పరిస్థితి దుర్భరంగా తయారైందన్నారు. వెంటనే స్పందించిన ఇన్‌చార్జ్ లక్ష్మి సంబంధిత ఎన్ఎస్‌పీ ఎస్ఈ పాటు ఈఈలతో ఫోన్‌లో మాట్లాడారు. కనీసం చిలకలేరు, దోర్నపువాగులకు చెరువులకు నీరు నింపాలని ఆమె సూచించారు. దీంతో అధికారులకు ఆమె విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి మూడు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి వెంకట స్వామి, కాసా అంజిరెడ్డి, గూడాల శివ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



సాగర్ జలాలు విడుదల చేయాలని లక్ష్మిని కోరుతున్న రైతులు

పట్టా భూములపై వైసీపీ అడ్డగోలు వ్యవహారం

తహసీల్దార్ కార్యాలయం వద్ద గొర్రెలతో నిరసన

కనిగిరి ఆగస్టు 21 : వెలిగండ్ల మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం కొందరు గొర్రెలకాపరులు మూగజీవాలతో నిరసన తెలిపారు. ఈ సంఘటనతో కార్యాలయ అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వివరాల్లోకెళ్తే... వెలిగండ్లలో ఓ వైసీపీ నేత గత అధికారం అండతో తెగబడి పేదకుటుంబాలకు చెందిన 10 ఎకరాల భూమికి చెందిన రికార్డులను తారుమారు చేసి హస్తగతం చేసేందుకు యత్నించాడు. ఈ క్రమంలో గతేడాది వెలిగండ్ల మండలంలోని భూ ఆక్రమణలపై విచారణకు వచ్చిన అప్పటి ఆర్డీవో అజయ్‌కుమార్ ఆయా భూములను పరిశీలించి భూరికార్డుల్లోని వాస్తవాల ఆధారంగా అక్రమాలు జరిగినట్లు ధ్రువీకరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సదరు బాధితులు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ భూములను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై ఆ వైసీపీ నేత తమ అహాన్ని చూపిస్తు కొంత మంది గ్రామస్థులను తీసుకొచ్చి ఆ భూములను అక్రమంగా ఆన్‌లైన్ చేశారంటూ నినాదాలిచ్చారు. ఒక్కసారిగా జరిగిన ఈ సంఘటనతో అధికారులు ఉలిక్కిపడ్డారు. ఈ తీరుపై సంబంధిత గొర్రెల పెంపకందారులకు సర్ది చెప్పే ప్రయత్నం చేసినా వినకుండా తమ ఫిర్యాదును తీసుకోవాలని, ఆన్‌లైన్‌లో వారి పేర్లను తొలగించాలని నానాహంగామా చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి ఫిర్యాదు ఇచ్చి వెళ్లారు.



తహసీల్దార్ కార్యాలయంలోకి గొర్రెలను తోలిన పెంపకందారులు

అభివృద్ధి పనులు త్వరితగతిన జరిగేలా చూడాలి

కలెక్టర్‌కు విన్నవించిన ఎంపీపీ తాటికొండ

తాళ్లూరు, ఆగస్టు 21 : మండలంలో మొగిలిగుండాల రిజర్వాయర్, 133/32 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణాలకు నిధులు మంజూరైనా పనులు ముందుకు సాగలేదని, త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకోవాని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు విన్నవించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సాగర్ జలాలు విడుదల చేయక పోవటం వల్ల పంటలు ఎండుముఖం పట్టాయని, భూగర్భజలాలు అడుగంటి నీటిఎద్దడి ఏర్పడిందని తెలిపారు. చెరువులు, వాగులు, వంకలను సాగర్ జలాలతో నింపాలని కోరారు.

భవిష్యత్తు తరాలకు స్వచ్ఛగాలిని అందించాలి

మున్సిపల్ చైర్మన్ గఫార్

కనిగిరి ఆగస్టు 21 : భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పెంచాలని మున్సిపల్ చైర్మన్ గఫార్ చెప్పారు. స్థానిక మోడల్‌స్కూల్‌లో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా నేటి యువత కేకులు పంచుతున్నారని, వాటికయ్యే ఖర్చుతో ఓ మొక్కను నాటి వాటి సంరక్షణ తీసుకోవాలని సూచించారు. ఈ కోవలో మోడల్ స్కూలు విద్యార్థి ఆదిల్ తన పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని విద్యార్థిని అభినందించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ మొక్కలు పెంపకంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు నాయబ్‌రసూల్, గుడ్‌హెల్ప్ రమేష్, స్కూల్ కమిటీ చైర్మన్ మోహన్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ

పామూరు, ఆగస్టు 21 : మండలంలోని ఇనిమెర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో బుధవారం ధ్వజస్తంభం, శిఖర కలశ ప్రతిష్ఠాపన, కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితులు హోమాలు, తెల్లవారుజామున నుంచి బొడ్డురాయి, సీతలమ్మ, నాగులు, దిక్కురాళ్లు, పెద్ద ఆంజనేయస్వామి, ధ్వజ, శిఖర, ప్రతిష్ఠ మహోత్సవాలలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం శతరుద్ర, శతచండీ, పారాయణాలు, హోమాలు, సాయంత్రం సామూహిక కుంకుమార్చనలు, దీక్షా హోమాలు నిర్వహించారు. గాజులపల్లి వంశస్థులచే అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రాత్రికి గ్రామ సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, విద్యాశాఖ స్టేట్ డైరెక్టర్ కొండా రవీంద్రనాథ్ రెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు సిద్ధమూర్తి లక్ష్మీరెడ్డి, గాజులపల్లి కృష్ణారెడ్డి సహకారంతో పందరి భజనలు ఏర్పాటు చేశారు.



విగ్రహ ప్రతిష్ఠలో భక్తులు

రేపటి నుంచి పోలేరమ్మ తిరునాళ్ల

పామూరు పంచాయతీ పరిధిలోని తూర్పువీధిలో ఉన్న గ్రామ దేవత పోలేరమ్మతల్లి తిరునాళ్ల శుక్రవారం నుంచి ఆదివారం వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్ర, శనివారాల్లో భక్తులచే అమ్మవారికి సద్ది సమర్పించుట, ఆదివారం అమ్మవారికి సద్ది, పొంగళ్లు పెట్టుకొని శాంతి పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అన్నదానం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా కోదండరామస్వామి వార్షికోత్సవం



పూజలో పాల్గొన్న భక్తులు

పీసీపల్లి, ఆగస్టు 21 : మండలంలోని వెంగళాయపల్లి హరిజనపాలెంలో కోదండ రామస్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి, నవగ్రహ, హనుమత్, శ్రీరామ హోమాలను అర్చకులు పలుకూరి సుబ్బారావు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు సుబ్బారావు స్వామి తీర్థప్రసాదాలను అందజేశారు.గురువారం స్వామివారి శాంతి కళ్యాణం, కుంభాభిషేకం నిర్వహించడంతో పాటు అన్నసంతర్పణ ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

రేపటి నుంచి నాగార్పమ్మ కొలుపులు

మండలంలో ఈనెల 23వ తేదీ నుంచి గుదేవారిపాలెంలో నాగార్పమ్మ కొలుపులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కొలుపులను రేగుల వంశస్థులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కొలుపులు 30వ తేదీవరకు జరుగుతాయని వారు తెలిపారు.

'ఓటర్ల జాబితా రివిజన్ నిరంతర ప్రక్రియ'

దర్శి, ఆగస్టు 21 : ఓటర్ల జాబితా రివిజన్ నిరంతర ప్రక్రియ అని, మార్పులు ఎప్పుడైనా చేసుకోవచ్చని దర్శి తహసీల్దార్ ఎం శ్రావణ్‌కుమార్ చెప్పారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల చేర్పులు, సవరణల ప్రక్రియ అక్టోబరు 18 వ తేది వరకు కొనసాగుతోందన్నారు. రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు ఓటర్ల రివిజన్‌కు సహకారం అందించాలని కోరారు. ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ దేవప్రసాద్, రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తర్శి తహసీల్దార్ ఎం శ్రావణ్‌కుమార్

బీఎల్‌వోలు ఇంటింటి సర్వేను బాధ్యతగా చేపట్టాలి

దొనకొండ, ఆగస్టు 21 : మండలంలోని గ్రామాల్లో బీఎల్‌వోలుగా ఎంపికైన వారు ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణలపై చేపట్టే ఇంటింటి సర్వేను బాధ్యతగా చేపట్టాలని తహసీల్దార్ రమాదేవి చెప్పారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, నాయకులు పత్తి వెంకటేశ్వర్లు, షేక్ తోహిద్, కొమ్మతోటి సుబ్బారావు, మన్నెం గాలెయ్య, ఫణిదపు అనంతరాములు, దుగ్గెంపూడి చెంచయ్య, విప్పర్ల లక్ష్మీరావు, గురుమూర్తి, వెంకటరామయ్య పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరిగి ఓటరు వివరాలు నమోదు చేయాలి

కురిచేడు, ఆగస్టు 21 : బీఎల్వోలు ఇంటింటికీ తిరిగి ఓటరు వివరాలు నమోదు చేయాలని తహసీల్దార్ రజనీకుమారి సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం మండలంలోని వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధపార్టీల నేతలు నెమిలయ్య, కాట్రాజు నాగరాజు, కురంగి నాగేశ్వరరావు, రమణారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రేపు గ్రామసభలు నిర్వహించాలి

తాళ్లూరు, ఆగస్టు 21 : ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో అభివృద్ధి పనుల ఆమోదం కోసం ఈనెల 23వ తేదీన అన్ని గ్రామ పంచాయతీల వద్ద గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీవో యుగకీర్తి చెప్పారు. స్థానిక ఎంపీడీవో చాంబర్‌లో ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ గ్రామసభలో ఉపాధి పనులను గుర్తించి తీర్మానించాలని, ప్రజల విన్నపం మేరకు చేపట్టాల్సిన అదనపు పనుల తాలూకు అర్జీలను తీసుకోవాలని చెప్పారు. ఎఫ్ఏలు లేని చోట్ల టీఏలు గ్రామసభలకు హాజరై గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధిహామీ పథకం ఏపీవో మురళి, ఈసీ ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో యుగకీర్తి



జనం సొమ్ము రాళ్లపాలు

1,60,147 సర్వే రాళ్లపై జగన్ పేరు

- పబ్లిసిటీ కోసం రూ.2 కోట్లు దుర్వినియోగం
- రీసర్వే చేసిన గ్రామాల్లో 300 అభ్యంతరాలు
- రైతులకు ఒనగూరిన ప్రయోజనం గుండుసున్నా.



సంతమాగులూరు : తంగేడుమల్లిలో జగన్ పేరుతో ఉన్న హద్దురాయిని పాతుతున్న దృశ్యం (పాత చిత్రం)

బాపట్ల, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): పథకం ఏదైనా ప్రజలకు ఉపయోగపడిందా లేదా అనేది ముఖ్యం. అయితే వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజాపయోగం కంటే ప్రచారానికే అధిక ప్రాధాన్యం ఇచ్చారు. పతాకస్థాయిలో ప్రచారం ఉండాలి.. అందులోనూ జగన్ పేరు, ఫొటో మాత్రమే ఉండాలనే తీరులో ఐదేళ్ల వైసీపీ పాలన సాగింది. రాజుల సొమ్ము రాళ్లపాలు అనే సామెత చందాన వైసీపీ ప్రభుత్వంలో ప్రజల సొమ్ము సర్వే రాళ్లకు సంతర్పణం చేసి పబ్లిసిటీలో సరికొత్త రికార్డు నెలకొల్పారు. సర్వే రాళ్లపై జగన్ పేరు, ఫొటో ముద్రించి పొలాల్లో పాతడానికి జిల్లాలో దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేశారు. కేంద్ర మార్గదర్శకాలు రీసర్వేకే పరిమితం చేయాల్సి ఉండగా పబ్లిసిటీ కోసం సర్వే రాళ్ల అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి జనం సొమ్మును రాళ్ల పాలు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కింది. ఈ ఖర్చు విషయంలో పారదర్శకతకు పాతరేసి ఇష్టారీతిన వ్యవహరించారన్న ఆరోపణలు అప్పట్లో వ్యక్తమయ్యాయి. రాయికి రూ.150లు ఖర్చు మాత్రమే అని చెప్పినప్పటికి రవాణా ఖర్చులన్నింటిని కలిపి దాదాపు రూ.250 వరకు వ్యయం చేసినట్లు తెలుస్తోంది. సర్వే రాళ్ల కోసం చేసిన ఖర్చు కూడా వైసీపీ నేతల జేబులు నింపడం కోసమే అన్నట్లుగా తయారైందనే విమర్శలు అప్పట్లో వెలువడ్డాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 109 గ్రామాలలో ఉన్న పొలాలకు జగన్ పేరుతో ఉన్న సర్వేరాళ్లను కేటాయించగా ఇప్పటికే 91 గ్రామాల్లో పాతారు. సర్వేరాళ్లను ఏ క్లాస్ స్టోన్స్, బీక్లాస్ స్టోన్స్‌గా విభజించి పొలాల్లో హద్దురాళ్లుగా పాతారు. ఏ క్లాస్ స్టోన్స్ 502 కాగా, బీక్లాస్ స్టోన్స్‌ను 1,59,645 కేటాయించారు. వీటిని రీసర్వే పూర్తయిన 91 గ్రామాలకు గాను 400 ఏక్లాస్ స్టోన్స్, 1,20,532 బీక్లాస్ స్టోన్స్‌ను ఇప్పటికే పొలాల్లో హద్దురాళ్లుగా వేశారు. జిల్లాలో గ్రానైట్ ఫ్యాక్టరీలు ఎక్కువగా ఉండడంతో బల్లికురవ పరిధిలోని వ్యాపారులను బెదిరించి మరీ గత ప్రభుత్వంలో సర్వే రాళ్లు తీసుకున్నారన్న ఆరోపణలున్నాయి.

ప్రహసనంగా రీసర్వే ఘట్టం...

రీసర్వే ఘట్టమే ఓ ప్రహసనంగా మిగిలిందనడానికి ఉదాహరణగా రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాలనే చూపవచ్చు. రీసర్వే పూర్తయిన 91 గ్రామాల్లో రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాలు దాదాపు 300 వరకు ఉన్నట్లు సమాచారం. అది ఎంత లోపభూయిష్టంగా జరిగిందన్న దానికి ఇదొక నిదర్శనంగా చెప్పవచ్చు. గ్రామాల్లోని వైసీపీ నేతల కనుసన్నల్లోనే ఇది జరగడంతో వారి అనుకూలురుకు ఒకలా, ప్రత్యర్థి పార్టీ శ్రేణుల విషయంలో మరోలా వ్యవహరించి ఉన్న కాస్త పొలంలోనే పది నుంచి 20 సెంట్ల వరకు రీసర్వే వల్ల కోల్పోవలసి వచ్చిందని అప్పట్లో రైతులు వాపోయారు. భూములకు సంబంధించి పారదర్శకత కోసమే రీసర్వే అని గొప్పగా చెప్పుకున్న గత ప్రభుత్వం దీని వల్ల మరిన్ని కొత్త చిక్కులు తెచ్చిపెట్టింది. కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిన చందాన ఈ వ్యవహారం ఉందని రీసర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులు వాపోతున్నారు. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకో కుండా వైసీపీ నేతల కనుసన్నల్లోనే ఈ తతంగం నడిపించారని రైతులు ఆరోపిస్తున్నారు.

ఆరోపణలు.. అవినీతి..

సర్వే రాళ్లు పాతడం పేరు మీద పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడ్డారని, తమ ఇష్టాయిష్టాలతో పనిలేకుండా పొలాల్లో జగన్ పేరుఉన్న హద్దురాళ్లను పాతి పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని రైతులు అంటున్నారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో వచ్చిన ఫిర్యాదులతో పాటు హద్దురాళ్లపేరిట ఖర్చుచేసిన సొమ్ము విషయంలో కూటమి ప్రభుత్వం సమగ్ర విచారణ చేయించాలని గ్రామాల్లోని రైతులు కోరుతున్నారు. సర్వేరాళ్ల పేరుతో పెట్టిన ఖర్చు విషయంలో సమగ్ర వివరాలు అందించాలని ఇప్పటికే అధికారులను కూటమి ప్రభుత్వం ఆదేశించింది. ఆ నివేదికలు అందాక నిధుల దుర్వినియోగంపై విచారణతో పాటు ఇప్పటికే పాతిన రాళ్ల విషయంలో ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సర్వేరాళ్ల విషయంలో పెద్ద ఎత్తున దోపిడీ జరిగినట్లు ఇటీవలే కూటమి ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే.



పంచాయతీలకు.. పండగే

- కేంద్రం నుంచి భారీగా నిధులు
- 1172 పంచాయతీలకు రూ.68.69 కోట్లు
- జడ్పీ, మండల పరిషత్‌లకు రూ.12.75 కోట్లు
- రెండు రోజుల్లో ఆయా ఖాతాలకు నిధుల జమ
- నిధులపై మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- శానిటేషన్, సీసీ రోడ్లు, డ్రెయినేజీ సమస్యలకు మోక్షం
- వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి బలైన పంచాయతీ వ్యవస్థ



పంచాయతీల బలోపేతంతోనే.. స్థానిక స్వపరిపాలన. పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్ఠతే అసలైన ప్రజాస్వామ్య స్ఫూర్తి. కానీ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పంచాయతీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. సచివాలయ వ్యవస్థతో పంచాయతీల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. ఇక నిధులను ఇవ్వక పోగా కేంద్ర ప్రభు త్వం జారీ చేసే ఆర్థిక సంఘం నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారి మళ్లించుకుని దుర్వినియోగం చేసింది. ఒకవైపు హక్కులు, విధులు, నిధులు కోల్పోయి పంచాయ తీ పాలకవర్గాలు రోడ్డెక్కి ఆందోళనలు చేసినా వైసీపీ ప్రభుత్వం పట్టించు కోలేదు. నిధులు లేక కనీస పనులు కూడా చేయలేక పంచాయతీలు కునా రిల్లిపోయాయి. ఉనికే ప్రశ్నార్థకంగా మారిన పంచాయతీ రాజ్ వ్యవస్థకు కూటమి ప్రభుత్వంతో మళ్లీ పూర్వ వైభవం వస్తోంది. ఈ క్రమంలోనే గత ప్రభుత్వంలో దారి మళ్లిన ఆర్థిక సంఘం నిధులను తాజాగా పంచాయతీల ఖాతాలకు కూటమి ప్రభుత్వం జమ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పైగా ఐదేళ్ల వైసీపీ పాలనలో ఊసేలేకుండా పోయిన గ్రామసభల నిర్వహణకు కూడా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొత్తంమీద మసకబారిన గ్రామ పంచాయతీల ప్రతిష్ఠ కూటమి ప్రభుత్వంతో తిరిగి ప్రకాశించనున్నది.

గుంటూరు, నరసరావుపేట, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన పంచాయతీలకు కూటమి ప్రభుత్వంలో మహర్దశ పట్టింది. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పూర్తిగా గాడి తప్పిన పంచాయతీరాజ్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. నిధుల విడుదల, గ్రామసభల నిర్వహణతో పంచాయతీలకు మంచి రోజులు రానున్నాయి. గత ప్రభుత్వ నిర్వాకంతో కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులను భారీ మొత్తంలో రాబట్టుకోవడంతో పాటు, వాటిని స్థానిక సంస్థల అభివృద్ధి పనులకే వినియోగంచేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో పంచాయతీరాజ్ వ్యవస్థకు ప్రాణం వచ్చినట్లయింది. కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను ఆయా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకే నేరుగా వచ్చేలా చర్యలు తీసుకుంది. వైసీపీ పాలనలో గడిచిన ఐదేళ్లుగా పంచాయతీల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా లేదు. ఆఖరికి స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకలు చేయాలన్నా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఎవరో ఒకరు సొంత డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామ పంచాయతీలు పూర్తిగా నిరర్థకంగా తయారయాయి. అలాంటి దశలో నేడు గ్రామ పంచాయతీలకు భారీ మొత్తంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రావడంతో గ్రామాల్లో కొత్త కళ సంతరించుకోనుంది. గత ప్రభుత్వం నిధులు దారి మళ్లించి పారిశుధ్యాన్ని గాలికి వదిలేయడంతో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలన్నీ మూతపడిపో యాయి. యం త్రాలన్నీ తుప్పు పట్టి పాడైపోయాయి. తాజాగా నిధులు రావడంతో తిరిగి ఆ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. దీంతో పాటు గ్రామాల్లో మురుగునీటి వ్యవస్థ సమర్థవంతంగా నిర్వహిం చేందుకు డ్రెయినేజీల నిర్మాణానికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆర్థిక సంఘం నిధులను సక్రమంగా వినియోగించుకోగలిగితే ఉమ్మడి గుంటూరు జిల్లాలో దాదాపు 2వేల కిలో మీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మించుకునే వీలు ఉంటుంది. స్థానిక సంస్థలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేయగా కూట మి ప్రభుత్వం వాటి బలోపేతానికి చర్యలు తీసుకుంటోంది. నిధులను దారి మళ్లించగా ఆందోళనలు చేసిన పంచాయతీ పాలకవర్గాలపై జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడింది. సర్పంచ్ లను ఉత్సవ విగ్రహాలుగా మార్చేసింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ నిధుల విడుదలతో పాటు స్థానిక సంస్థల బలోపేతానికి చర్యలు చేపట్టడంపై వివిధ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

దారి మళ్లించిన వైసీపీ.. జమ చేసిన కూటమి

పంచాయతీలకు మూడు రకాలుగా ఆదాయం సమకూ రుతుంది. అయితే ఆర్థిక సంఘం నిధులే కీలకం. గ్రామాల్లో తక్కువ జనాభా ఉండడం, జీవన ప్రమాణాలు స్వల్పంగా ఉండడంతో పన్నుల ద్వారా వచ్చే ఆదాయం నామమాత్రమే. చిన్న పంచాయతీలైతే కనీసం 10 వేల రూపాయలు కూడా ఆదాయం రాదు. రెండో ఆదాయ వనరు నరేగా. వాటిని గ్రామీణ ఉపాధి హామీ పనులకు మాత్రమే వినియోగించు కోవాలి. దీంతో ఆ నిధుల వినియోగానికి పరిమితులు ఉన్నాయి. గత ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని సచివాలయాలు, విలేజ్ హెల్త్ సెంటర్లు, లైబ్రరీల నిర్మాణానికి వినియోగించింది. దీంతో ఆర్థిక సంఘం నిధులే పంచాయతీలకు దిక్కయ్యాయి. కేంద్రం ప్రభుత్వం 2024 మార్చి 28న 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధుల ను విడుదల చేసింది. ఈ నిధులను అప్పటి వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించి స్థానిక సంస్థలకు మొండి చేయి చూపింది. అడ్డదారు ల్లో ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలోకి మళ్లించుకుంది. గ్రామీణాభివృద్ధికి తప్ప మరే విధంగానూ వినియోగించ రాదని తెలిసినా, ఆ నిధులను దారి మళ్లించింది. ఆర్థిక సంఘం నిధులను పంచాయతీల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వైసీపీ ప్రభుత్వం లక్ష్య పెట్టలేదు. నిధుల్లేక కనీసం పారిశుధ్య పనులను నిర్వహించలేని దుస్థితిని పంచాయతీలు ఎదుర్కొన్నా.. సర్పంచ్‌లు రోడ్డెక్కి ఆందోళనలు చేసినా జగన్ ప్రభుత్వానికి పట్టలేదు. ఆర్థిక సంఘం నిధులు విడుదలైన వెంటనే ఒక్కో పంచాయతీలో రూ.3 నుంచి 5 లక్షల వరకు కరెంటు బిల్లులు, రాష్ట్ర ఖజానాకు జమయ్యే ఇతర చెల్లింపులకు వినియోగించింది. దీంతో పంచాయతీ నిధులు మొత్తం రాష్ట్ర ఖజానాకు జమయ్యేవి. చివరికి 2024 ఎన్నికలకు ముందు మార్చిలో విడుదలైన ఆర్థిక సంఘం నిధులను కూడా గత ప్రభుత్వం దారి మళ్లించింది. గ్రామ సభలు పెడితే ప్రజల నుంచి ప్రశ్నలు ఎదురవుతాయని వాటిని కూడా పక్కన పెట్టేశారు. ఈ పరిస్థితికి కూటమి ప్రభుత్వం చెక్ పెట్టింది. పంచాయతీరాజ్ వ్యవస్థకు తిరిగి ప్రాణం పోస్తూ స్థానిక స్వపరిపాలనకు రూపకల్పనకు నడుంకట్టింది. ఎన్నికల ముందు ఆర్థిక సంఘం నిధులను స్థానిక సంస్థలకు విడుదల చేసి వాటిని బలోపేతం చేస్తామని కూటమి నేతలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రకారం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే నిధులను పంచాయతీలకు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 23న రాష్ట్రంలోని అన్ని పంచాయతీలకు ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి, మంత్రి పవన్ కల్యాణ్ నిర్ణయించడంపైనా ఆయా వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. గ్రామ సభల్లోనే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు రచించి, ముందుకు సాగేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది.

వ్యయంపై మార్గదర్శకాలు..

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల వ్యయానికి సంబంధించి మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ ప్రకారం స్థానిక సంస్థల్లో ప్రజల మౌలిక వసతులకు సంబంధించిన పనులను చేపట్టాలని ఆదేశించింది. జలవనరులను పెంపొందించుకునేందుకు చెరువులు, కుంటలు అభివృద్ధి, చెక్‌డ్యాంల నిర్మాణం, ఇంకుడు గుంతలు ఏర్పాటు, తాగు నీటి పథకాల అభివృద్ధి, పారిశుధ్యం మెరుగుదల, మరు గుదొడ్ల నిర్మాణం, వ్యర్థాల నిర్వాహణ తదితర పనులకు ప్రాధాన్యం కల్పించాలని సూచించింది. ఆర్థిక ఇబ్బందు లతో కునారిల్లుతున్న పంచాయతీలు ఈ నిధులతో కొంత మేర నిలదొక్కుకునే అవకాశం ఏర్పడింది. ప్రస్తుతం విష జ్వరాలు, అడుగంటిన పారిశుధ్యం, దోమలు, అపరిశుభ్రత తదితర సమస్యలతో అల్లాడుతున్న గ్రామాల్లో ఆయా సమస్యలు తీరే అవకాశం ఏర్పడింది. 15వ ఆర్థిక సంఘం నిధులలో 50 శాతం నిధులు పారిశుధ్యంపైనే ఖర్చు చేయనున్నారు. ప్రధానంగా తడిచెత్త, పొడిచెత్త కార్యక్రమ నిర్వహణతో పాటు, చెత్త నుంచి సంపద సృష్టి కార్యక్రమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది.



నిధుల విడుదల ఇలా..

కేంద్రం నుంచి మంజూరైన 15వ ఆర్థిక సంఘం నిధులు స్థానిక సంస్థల ఖాతాలకు రెండు రోజుల్లో జమ కానున్నాయి. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలోని 1172 పంచాయతీలు, గుంటూరు జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు కలిపి మొత్తం రూ.81.44 కోట్లు విడుదలయ్యాయి. జనాభా ప్రాతి పదికన పంచాయతీలకు నిధులను విడుదల చేశారు. పల్నాడు జిల్లాలో 519 పంచాయతీలకు రూ.29.50 కోట్లు, బాపట్ల జిల్లాలో 426 పంచాయతీలకు రూ.22.89 కోట్లు, గుంటూరు జిల్లాలోని 227 పంచాయతీలకు రూ.16.30 కోట్లు విడుదలయ్యాయి. ఇక గుంటూరు జిల్లా పరిషత్‌కు రూ.5.16 కోట్లు, మండల పరిషత్‌లకు రూ.7.59 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.

నిధుల విడుదలపై హర్షం

ఆర్థిక సంఘం నిధులను స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంపై ఆయా పాలకవర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. గతంలో ఇదే నిధుల కోసం రోడ్డెకి ఆందోళనలు చేస్తే అప్పటి ప్రభుత్వం తమను నిర్దాక్షిణ్యంగా అరెస్టు చేసిందని, కొంతమందిపై కేసులు కూడా పెట్టిందని పలువురు తెలిపారు. చివరకు పంచాయతీల్లో చిన్నచిన్న పనులకు నగదు లేక భిక్షాటన చేసినా నాటి పాలకుల్లో చలనం లేకుండా పోయిందన్నారు. కూటమి నేతలు ఎన్నికల ప్రచారంలో చెప్పినట్లుగానే నిధులు విడుదల చేసి కునారిల్లిపోతోన్న పంచాయతీ లను పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తున్నారని హర్షం వక్తం చేశారు. నిధుల విడుదలపై అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో కూడా పంచా యతీల నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేయాలని కోరారు. నిధుల విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు జాస్తి కృతజ్ఞతలు తెలిపారు.



పట్టాలెక్కుతున్న.. రైల్వే ప్రాజెక్టులు

- ఐదేళ్లుగా పట్టించుకోని వైసీపీ పాలకులు
- టీడీపీ ప్రభుత్వం రాకతోనే మళ్లీ పనులు మొదలు
- 2014-19లో నడికుడి - శ్రీకాళహస్తి మార్గం పరుగులు
- అప్పట్లోనే గుంటూరు - గుంతకల్లు డబ్లింగ్ ప్రారంభం
- నేడు గుంటూరు - బీబీనగర్ రెండో మార్గం భూసేకరణ చకచకా
- త్వరలోనే అమరావతి కొత్త రైలుమార్గం నిర్మాణానికి అంకురార్పణ

గుంటూరు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): రైల్వే ప్రాజెక్టులు పట్టాలెక్కాలన్నా.. పనులు పరుగులు తీయాలన్నా.. టీడీపీ ప్రభుత్వం ఉండాల్సిందేనా. అంటే జరుగుతున్న పరిణామాలు అవునంటున్నాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నడికుడి - శ్రీకాళహస్తి మార్గం, గుంటూరు - గుంతకల్లు డబ్లింగ్ పనులు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు గుంటూరు - బీబీనగర్ రెండో మార్గం భూసేకరణ, అమరావతి కొత్త రైలుమార్గం పనులు పట్టాలెక్కాయి. 2019 నుంచి 2024 మధ్య వైసీపీ హయాంలో రైల్వే ప్రాజెక్టులు ఊసే లేకుండా పోయింది. దీనిని బట్టి ఉమ్మడి గుంటూరు జిల్లాలో రైల్వే ప్రాజెక్టులు ముందుకు సాగాలంటే అధికారంలో తెలుగుదేశం పార్టీ ఉండాల్సిందేనని ప్రజలు భావిస్తున్నారు. ప్రాజెక్టులకు అవసరమైన భూముల సేకరణ, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇతర అనుమతులు, రైలు మార్గాల నిర్మాణానికి వినియోగించే సామగ్రిని సమకూర్చడం వంటివి టీడీపీ ప్రభుత్వానికే సాధ్యమని ఇటీవల ప్రారంభమైన పనులు చేస్తే ఎవ్వరికైనా అర్థం అవుతుంది. మారుమూల ప్రాంతాలకు రైలుమార్గాల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్న సిద్ధాంతాన్ని టీడీపీ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుంది. ఈ కారణంగానే కొత్త రైల్వే ప్రాజెక్టు ఏది వచ్చినా అది సాధ్యమైనంత త్వరగా ముందడుగు వేసేందుకు అను వైన వాతావరణాన్ని కల్పిస్తున్నది. 2014-19 మధ్య కేంద్రంలో ఎన్‌డీఏ, ఇక్కడ టీడీపీ ప్రభుత్వాలు ఉన్నాయి. అప్పట్లో గుంటూరు-గుంతకల్లు రెండో రైలు మార్గం, నడికుడి - శ్రీకాళహస్తి న్యూ రైల్వే లేన్ ప్రాజెక్టులు జిల్లాకు మంజూరయ్యాయి. దాంతో వాటికి అవసరమైన భూములను సేకరించి ఇచ్చే బాధ్యతను అప్పటి టీడీపీ ప్రభుత్వం కలెక్టర్‌కు అప్పగిం చింది. దాంతో పిడుగురాళ్ల, రాజుపాలెం, నకరికల్లు, శావల్యాపురం, వినుకొండ తదితర మండలాల్లో భూములను సేకరించడంతో నాలుగేళ్ల క్రితమే 40 కిలోమీటర్లకు పైగా రైలు మార్గం నిర్మాణాన్ని పూర్తి చేసింది. ప్రస్తుతం గూడ్స్‌రైళ్లు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. త్వర లోనే ప్యాసింజర్ రైళ్లను పట్టాలెక్కించేందుకు ప్రయత్నాలు జరుగు తున్నాయి. మరోవైపు గుంటూరు - గుంతకల్లు డబ్లింగ్ ప్రాజెక్టుకి కూడా ప్రాధాన్యం ఇచ్చి భూములను సేకరించింది ఇచ్చింది. దీంతో ఇప్పటి వరకు నల్లమడ అటవీప్రాంతం వరకు రెండో మార్గం నిర్మాణం పూర్తి అయి రైళ్ల సమయపాలన గణనీయంగా పెరిగింది. కాగా వైసీపీ ప్రభు త్వ పాలనలో ఏ ఒక్క రైల్వే ప్రాజెక్టుకు ముందుకు సాగలేదు. కనీసం ఆర్‌వోబీ, ఆర్‌యూబీలకు కూడా మ్యాచింగ్ గ్రాంటుని విడుదల చేయలేదు.

ప్రస్తుతం చకచకా పనులు

టీడీపీ ప్రభుత్వం పరిపాలన ప్రారంభిస్తూనే గుంటూరు - బీబీనగర్ రైల్వే ప్రాజెక్టు నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే గుంటూరు జిల్లాలో 47 ఎకరాల భూమి సేకరణకు కాంపిటెంట్ అథారిటీ అయిన గుంటూరు ఆర్‌డీవో నోటిఫికేషన్ ఇచ్చారు. అలానే ఎక్కువ విస్తీర్ణంలో భూమిని సేకరించాల్సిన పల్నాడు జిల్లా పైనా దృష్టి కేంద్రీకరించింది. ఈ రైలు మార్గంలో ఎక్కువగా పల్నాడు జిల్లాలోని వివిధ మండలాల మీదగా సాగనున్నది. దీంతో సత్తెనపల్లి మం డలంలోని ధూళిపాళ్ల లో 12.36, కంకరణాలపల్లెలో 7.96, సత్తెన పల్లిలో 17.15, భీమవరంలో 5.13, అబ్బూరులో 2.08, గుడిపూడిలో 4.22 ఎకరాల భూమిని సేకరించేందుకు సత్తెనపల్లి ఆర్‌డీవో ద్వారా భూసేకరణ ప్రక్రియని ప్రారంభించింది. బెల్లంకొండ మండలంలో 11.73, పెదకూరపాడు మండలంలోని పెదకూరపాడు గ్రామంలో 11.18, లింగంగుంట్లలో 12.54, చినమక్కెనలో 0.68, రాజుపాలెం మండలంలోని చౌటుపాపాయపాలెంలో 13.69, రెడ్డిగూడెంలో 13.2, కుబాత్‌పురంలో 4.83, రాజుపాలెంలో 10.25 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ విధంగా 127.01 ఎకరాలను ఈ ఏడాది ఆఖరులోపే సేకరించేందుకు లక్ష్యంగా పెట్టుకొన్నది. మరోవైపు పిడుగురాళ్ల, దాచేపల్లి మండలా ల్లోనూ భూములు సేకరించాల్సి ఉండటంతో అక్కడి ఆర్‌డీవో కూడా దీనిపై దృష్టి సారించారు.

- అమరావతి రాజధానికి నూతన రైలుమార్గం నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే డీపీఆర్‌ని కేంద్రప్రభుత్వానికి నివేదించారు. ఈ ప్రాజెక్టు కోసం గుంటూరు జిల్లాలో 407.73 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉన్నది. రైల్వే శాఖ ఎప్పుడు కోరితే అప్పుడు భూసేకరణ ప్రక్రియ ప్రారం భించేందుకు సంసిద్ధతని వ్యక్తపరిచింది. ఈ నేపథ్యంలో రైల్వే ప్రాజెక్టులు జిల్లాలో ముందడుగు వేయాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటేనే సాధ్యపడుతుందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతున్నది.

టీడీపీ వర్గీయులపై వైసీపీ దాడి

పిట్టువారిపాలెంలో దారుణం

నలుగురికి గాయాలు.. వారిలో ఒకరి తలకు దెబ్బ



గాయపడిన వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, రాంబాబు, రూతమ్మ

చీరాల, ఆగస్టు 21 : టీడీపీ వర్గీయులపై వైసీపీ వర్గీయలు దాడి చేశారు. దాడిలో టీడీపీ వర్గీయులు నలుగురు గాయపడ్డారు. అందులో ఒకరి తలపై బలమైన గాయమైంది. చీరాల మండలం పిట్టువారిపాలెంలో బుధవారం ఉదయం ఈ ఘటన జరిగింది. క్షతగాత్రులను చీరాల వైద్యశాలకు తరలించారు. అందులో తలకు బలమైన గాయమైన పిట్టు వెంకటేశ్వర్లును మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. చీరాల మండలం పిట్టువారిపాలెంలో కొద్దిరోజుల కిందట ఎమ్మెల్యే కొండయ్య ఫొటోతో పలువురు, టీడీపీ వర్గీయులు తమ ఫొటోలతో ఓ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీలోని కొందరి ఫొటోలను గుర్తుతెలియని వ్యక్తులు చించేశారు. అది వైసీపీ వర్గీయుల పనిగా టీడీపీ వర్గీయులు భావించారు. ఇదిలావుంటే రెండు రోజుల కిందట భోజనాల కార్యక్రమం వద్ద వైసీపీకి చెందిన పిట్టు పోలయ్య, టీడీపీకి చెందిన పిట్టు బాలకృష్ణకు సంబంధించిన వారిమధ్య వాగ్వాదం జరిగింది. అది బుధవారం దాడికి దారితీసింది. ఘర్షణకు సంబంధించి టీడీపీ కార్యకర్త పిట్టు బాలకృష్ణ తదితరులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం గ్రామంలో వైసీపీకి చెందిన పోలయ్య మరికొందరు బాలకృష్ణ ఆటోను అడ్డుకున్నారు. మారణాయుధాలతో దాడికి తెగబడ్డారు. ఇది గమనించిన బాలకృష్ణ బంధువులు పిట్టు వెంకటేశ్వర్లు, పిట్టు రాంబాబు, రూతమ్మ పోలయ్య, అతని వర్గీయులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలయ్య అతని వర్గీయులు బాలకృష్ణ, మిగిలిన ముగ్గురిపై దాడి చేసి గాయపరిచారు. అందులో వెంకటేశ్వర్లు తలపై బలమైన గాయమైంది. స్థానికులు క్షతగాత్రులను చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం తలకు బలమైన గాయమైన వెంకటేశ్వర్లును ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. మిగిలిన ముగ్గురికి స్థానికంగా చికిత్స చేశారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ అవుట్ పోస్టు పోలీసులకు తెలిపిన వివరాలలో తమపై పిట్టు పోలయ్య మరికొందరు ఉద్దేశపూర్వకంగానే దాడిచేసి గాయపరిచారని పేర్కొన్నారు. పిట్లు బాలకృష్ణ మరికొందరు తమపై దాడి చేసి గాయపరిచారని పిట్లు పోలయ్య అవుట్‌పోస్టు పోలీసులకు తెలిపారు. ఇరువర్గాల స్టేట్‌మెంట్లను పోలీసులు నమోదు చేశారు. పోలయ్యకు, అతని వర్గానికి చెందిన వారికి ఎలాంటి గాయాలు లేవని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. జరిగిన ఘటనల పూర్వాపరాలను పిట్టువారిపాలెం టీడీపీ నాయకులు ఎమ్మెల్యే కొండయ్య దృష్టికి తీసుకెళ్లి వివరించారు. టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్ ఘటన పూర్వాపరాలను తెలుసుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఆయన ఫోన్‌లో క్షతగాత్రులను పరామర్శించారు. ఇలాంటి చర్యలను తాము సహించబోమని, పార్టీ శ్రేణులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే కొండయ్య

టీడీపీ వారిపై వైసీపీ వర్గీయలు దాడికి సంబంధించి రాత్రికి ఎమ్మెల్యే కొండయ్య ఆ గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో భేటీ అయ్యారు. కార్యకర్తలతో మాట్లాడారు. గ్రామ పార్టీ నాయకులు బుర్ల వెంకట్రావు తదితరుల ద్వారా క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలపై కొండయ్య ఆరా తీశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా, పార్టీపరంగా, వ్యక్తిగతంగా కార్యకర్తలకు కొండంత అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

కారు ఢీకొని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మృతి



నాగార్జునరెడ్డి(ఫైల్)

చీరాలటౌన్, ఆగస్టు 21 : ఒక్కరోజు వ్యవధిలో చీరాల పరిధిలో మరో కారు ఢీకొని సచివాలయ ఉద్యోగి దుర్మరణం చెందారు. దీంతో మరో కుటుంబం రోడ్డున పడింది. చీరాల చుట్టుపక్కల రోడ్డు ప్రమాదాలు వరుసగా జరుగుతున్నాయి. నిర్లక్ష్యమే ఘటనలకు కారణంగా కన్పిస్తుంది. చీరాల మండలం కొత్తపాలెం పంచాయతీకి చెందిన పల్లపట్ల నాగార్జునరెడ్డి(31)కి భార్య శ్రావణి, ఏడాది పాప ఉన్నారు. ఇతను కారంచేడు మండలం తిమిడితపాడు గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధులకు హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై స్వర్ణ రోడ్డులో వెళుతుండగా మార్గమధ్యలోని చప్టా వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగార్జునరెడ్డి మృతి చెందారు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ సీఐ మారీదు శ్రీనివాసరావు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. కారును స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 1వ తేదీన నాగార్జునరెడ్డి సచివాలయంలో పుట్టినరోజును జరుపుకున్నారని సహచర సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఐడీ కార్డ్ ఆధారంగా సచివాలయ ఉద్యోగులకు ముందుగా సమాచారం అందించారు. దీంతో వారు హుటాహుటీన హాస్పిటల్ వద్దకు చేరుకుంటూనే నాగార్జునరెడ్డి తండ్రికి విషయం చెప్పారు. ఆసుపత్రికి చేరుకున్న నాగార్జునరెడ్డి భార్య శ్రావణి బిగ్గరగా మామ కాళ్లమీద పడి బోరున విలపించడం అందరినీ కలచివేసింది.

సీఐగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాసరావు

పర్చూరు, ఆగస్టు 21 : మార్టూరు రూరల్ సర్కిల్ పరిధిలోని పర్చూరు సీఐగా జీఎల్ శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఏసీబీ సీఐగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా పర్చూరు వచ్చారు. ఇప్పటి వరకు విధులు నిర్వహిస్తున్న సీ.శీతారామయ్యను రేంజి ఆఫీస్‌కు ఎటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును యద్దనపూడి ఎస్ఐ డి.రత్నకుమారి, ఎస్ఐ సురేష్ రెడ్డి, సర్కిల్ పరిధి సిబ్బంది, పోలీసులు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

న్యాయాధికారులు ప్రశాంతి, శాంతి



సమీక్ష నిర్వహిస్తున్న న్యాయాధికారులు, ప్రశాంతి, శాంతి

పర్చూరు, ఆగస్టు 21 : సెప్టెంబర్ 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను వినిగియోంచుకోవాలని న్యాయాధికారులు కె.ప్రశాంతి, బి.శాంతి అన్నారు. బుధవారం కోర్టు భవనాల సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంపై న్యాయవాదులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ జరిగేలా కక్షదారులకు తెలియజేయాలన్నారు. రాజీపడిన కేసులకు సంబంధించిన అవార్డు కాపీలను ఇరువర్గాల సంతకాలతో పొందవచ్చన్నారు. ఈ కేసులకు ఎలాంటి అప్పీలు ఉండదన్నారు. లోక్ అదాలత్‌లో ఇచ్చిన తీర్పే అంతిమ తీర్పు అన్నవిషయాన్ని కక్షదారులకు తెలియజేయాలని న్యాయవాదులకు సూచించారు. కక్షలు కార్పణ్యాలకు పోయి జీవితాన్ని, సమయాన్ని వృథా చేసుకోవద్దని ప్రశాంతి, శాంతి సూచించారు.

మంత్రి ఆదేశాలతో పారిశుధ్యంపై అధికారుల దృష్టి



పారిశుధ్య చర్యలను చూస్తున్న ఈవో లక్ష్మీకాంత్

మేదరమెట్ల, ఆగస్టు 21 : విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు పారిశుధ్యంపై దృష్టి సారించారు. బుధవారం మేదరమెట్ల మిద్దెలడొంకలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగును అరికట్టడానికి చర్యలు చేపట్టారు. గతంలో ఉన్న పైపులు పూడికతో నిండిపోవడంతో మురుగు నీరు రోడ్డుపై పారి తోంది. దీంతో ఎక్స్‌కవేటర్‌తో పూడిక తీసి కొత్త పైపులను ఏర్పాటు చేశారు.

నిఘానేత్రం.. నిస్తేజం!

దృష్టిసారించిన పోలీసు శాఖ

నేర పరిశోధనలో అవే కీలకం

మరమ్మతులపై మొదలైన కసరత్తు

అనేక కేసులలో దొరకని సీసీ ఫుటేజీ

పట్టించుకోని గత ప్రభుత్వం

ప్రతి దుకాణంలో ఏర్పాటుకు చర్యలు: ఎస్పీ

ఒంగోలు(క్రైం), ఆగస్టు 21 : జిల్లాలో నిఘా నేత్రాన్ని పటిష్టం చేసేందుకు పోలీసు శాఖ సిద్ధమైంది. కేసుల దర్యాప్తులో సీసీ ఫుటేజీ కీలకంగా మారింది. ఆ కారణంగా ఇప్పటికే ఏర్పాటుచేసిన కెమెరాలను పరిశీలించి మరమ్మతులకు గురైతే వెంటనే చేయించడంతో పాటు పలు కీలక ప్రాంతాలలో సీసీ కెమెరాలను బిగించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. అలాగే ఎక్కువగా జనసమర్థం ఉండే దుకాణాలు, కార్యాలయాలు, అపార్ట్‌మెంట్లు, కల్యాణమండపాల్లో తప్పనిసరిగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసుకునేలా పోలీసులు కసరత్తు చేస్తున్నారు.

నిర్లక్ష్యంగా వదిలేసిన వైసీపీ ప్రభుత్వం

గతంలో లక్షలు రూపాయలు వ్యయం చేసి కీలక సెంటర్లలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిఘా నేత్రం ప్రస్తుతం మసకబారింది. వాటి ఆలనాపాలన చూడటంలో గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ఆ కారణంగా నేర పరిశోధనలో పోలీసులకు తలనొప్పిగా మారింది. పలు కీలక కేసుల దర్యాప్తు క్లిష్టంగా మారింది. నగరంలో మ్యాట్రిక్స్ సహకారంతో సుమారు 200 సీసీ కెమెరాలు నగరంలో ఏర్పాటు చేయగా జిల్లా అంతటా 700కు పైచిలుకు ఉన్నాయి. గత నాలుగేళ్లుగా వాటి మరమ్మతులు పట్టించుకోకపోవడంతో అనేక కెమెరాలు మూలనపడ్డాయి. ముఖ్యంగా శివారు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కెమెరాలు అసలు పనిచేయడం లేదు. ఇటీవల ఒంగోలు నగరంలో జరిగిన అనేక నేరాలలో సీసీ ఫుటేజీ కోసం వెతికిన పోలీసులకు చుక్కెదురైందనే చెప్పాలి.

తలనొప్పిగా మారిన నేర పరిశోధన

సీసీ కెమెరా వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడంతో నేర పరిశోధన పోలీసులకు తలనొప్పిగా మారింది. ఉదాహరణకు ఇటీవల నగర శివారు ప్రాంతంలో ఉన్న ఓ కల్యాణ మండపంలో వివాహం జరిగింది. అక్కడ పది సవర్ల బంగారం, లక్ష రూపాయలు నగదు ఉన్న హ్యాండ్‌బ్యాగ్‌ను చిన్న పిల్లవాడు తీసుకొని వచ్చి దొంగల ముఠాకు ఇవ్వడం కల్యాణ మండపంలో ఉన్న సీసీ కెమెరాలలో కనిపించింది. అయితే వారు ఎక్కడకు వెళ్లారు, ఏటు వైపుగా వారి వాహనం వెళ్లింది అని పరిశీలించిన పోలీసులకు చుక్కెదురైంది. మంగమూరు రోడ్డు జంక్షన్‌లో కెమెరాలు పనిచేయడం లేదు, దక్షణ బైపాస్‌లో ఉన్న కెమెరాల పరిస్థితి అంతే. దీంతో దర్యాప్తు ముందుకు వెళ్లలేదు. అదేవిధంగా అగ్రహారం గేటు సమీపంలో బాతుల పెంపకందార్ల చిన్నారి అపహరణ కేసులోనూ సీసీ ఫుటేజీ కోసం వెతికితే ఎక్కడా దొరకలేదు. చివరకు ఓ ప్రైవేటు వ్యక్తి ఇంట్లో ఉన్న కెమెరా ఆధారంగా ఫుటేజీ సేకరించి ఫోర్సెనిక్ ల్యాబ్‌కు పంపితే అది సరిగా లేదని తిరిగి రావడం గమనార్హం.

- నగరంలోని కాకతీయ నగర్‌లో ఈనెల 9న అర్ధరాత్రి భారీ దొంగతనం జరిగింది. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ఇంటి ఎదుట ఉన్న బైక్‌పై పరారయ్యాడు. కాగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా అన్ని రోడ్లపై ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. శివారులో ఉన్న ఒక పెట్రోల్ బంక్‌లో ఉన్న కెమెరాలో నిందితుడు ఫుటేజీ నిక్షిప్తమై ఉండడంతో అతనిని గుర్తించి వారంలో పట్టుకుని చోరీ సొత్తు మొత్తం రికవరీ చేయగలిగారు.
- నగరంలోని ఏనుగు చెట్టు సెంటర్‌కు సమీపంలో ఇల్లు అద్దెకు కావాలంటూ వచ్చిన ఓ యువకుడు ఇంటి యజమాని వృద్ధురాలిపై దాడి చేసి దోపిడీకి పాల్పడ్డాడు. ఈ కేసును ఛేదించేందుకు కీలకంగా ప్రైవేటు సీసీ ఫుటేజీ ఆధారమైంది. దర్యాప్తు పురోగతిలో ఉంది. ఇందుకు సీసీ ఫుటేజీ బాగా ఉపయోగపడింది.
- నగర శివారు ప్రాతంలో బాతుల పెంపకం కోసం వచ్చి గుడారాలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్న వారి వద్ద నుంచి చిన్నారిని కిడ్నాప్ చేసిన కేసులో సీసీ ఫుటేజీ కీలకమైంది. అయితే ప్రైవేటు కెమెరాల మీద ఆధారపడటం పోలీసుల వంతు అయింది.
- అదేవిధంగా దక్షణ బైపాస్ రోడ్డులో ఉన్న కల్యాణమండపంలో జరిగిన బ్యాగ్ చోరీ కోసం సీసీ ఫుటేజీ కోసం వెళ్లిన పోలీసులు అవాక్కయ్యారు. ఎక్కడా సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఆ కేసులో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.
- ఇలా లక్షలాది రూపాయలు వ్యయం చేసి ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల వ్యవస్థ మూలనపడింది. ఈ కెమెరాలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఉంది. కెమెరాలు పనిచేయకపోవడంతో ఉపయోగం లేకుండాపోయింది. కాగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిఘా వ్యవస్థపై దృష్టిపెట్టింది. పాత వాటికి మరమ్మతులు చేయడంతో పాటు కీలక ప్రాంతాల్లో కొత్తగా కెమెరాలు ఏర్పాటు చేసేలా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.



బస్టాండ్‌లో పనిచేయని కెమెరాలు

ఒంగోలు నగరం మధ్యలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. సుమారు ఏడు ఉండగా అవన్నీ అలంకారప్రాయంగా మారాయి. అక్కడ ఏర్పాటు చేసిన కెమెరాలు నాణ్యత సరిగా లేకపోవడం వల్ల సరైన ఫుటేజీ ఇవ్వడం లేదు. అవన్నీ పాతకాలం నాటివి. వాటి సమయం కూడా పూర్తయ్యింది. వాటిని మార్చి హైపొటెన్షియాల్టీ ఉన్న కెమెరాలను ఏర్పాటు చేయాలంటూ పోలీసులు పలుమార్లు ఆర్టీసీ అధికారులకు లేఖలు రాశారు. ఇంతవరకు స్పందించలేదు. నిత్యం వేలాదిమంది ప్రయాణికులు ప్రతిరోజూ ఇక్కడకు వస్తారు. దొంగతనాలు కూడా సర్వసాధారణమే. అయినా ఆర్టీసీ యాజమాన్యం పట్టించుకోకపోవడం గమనార్హం.

శివారు ప్రాంతాలో కెమెరాలు పనిచేయడం లేదు

నగర శివారు ప్రాంతాలలో ఉన్న కెమెరాలు ఎక్కడా పనిచేయడం లేదు. కొన్నిచోట్ల అసలు లేవు కూడా. దక్షణ బైపాస్, ఉత్తర బైపాస్, ఇందిరమ్మ కాలనీ, మంగమూరు రోడ్డు, ఆశ్రమం వద్ద ఉన్న కెమెరాలు పనిచేయడం లేదు. ఇంకా నగరంలో ఉన్న అనేక కెమెరాలు పరిస్థితి కూడా అలాగనే ఉంది. దీంతో పోలీసులకు నేర పరిశోధనకు చుక్కలు కనిపిస్తున్నాయి. లక్షల రూపాయల వ్యయం చేసి ఏర్పాటుచేసిన కెమెరాలు నిర్వహణ లోపం వలన ఇలాంటి పరిస్థితి వచ్చింది. కాగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ దామోదర్ ఈ సమస్యపై దృష్టిసారించారు. భారీగా కెమెరాలను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

సీసీ కెమెరాలపై దృష్టిపెట్టాం

-ఎస్పీ ఏఆర్ దామోదర్

నగరంతోపాటు జిల్లా మొత్తం సీసీ కెమెరాల ఏర్పాటుపై దృష్టిసారించాం. ఆ మేరకు పోలీసు ఆధికారులకు ఆదేశాలు ఇచ్చాం. నగరంలో కొన్ని కెమెరాలు మరమ్మతులకు గురయ్యాయి. వాటిని బాగు చేయిస్తాం. అలాగే ప్రతి వంద మంది వచ్చిపోయే దుకాణాలు, కార్యాలయాలు, కళ్యాణ మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇక నుంచి నిఘాను పటిష్టం చేసేందుకు సమగ్రమైన మార్పులు తీసుకొస్తాం. అపార్ట్‌మెంట్ల వద్ద కూడా తప్పనిసరిగా నిఘా ఉండేట్లు యాజమాన్యాలు బాధ్యత తీసుకోవాలి. తద్వారా నేరాలను అదుపుచేయడంతో పాటు ఎలాంటి చిన్నచిన్న సంఘటనలు జరిగినా వెంటనే పోలీసలు స్పందించేందుకు అవకాశం ఉంటుంది. నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకుందుకు వ్యాపారులు, ప్రముఖులు సహకరించాల్సి ఉంది.

పడకేసిన పాలన

కీలక శాఖల్లో హెచ్‌ఓడీలు లేక కొరవడిన పర్యవేక్షణ

ఇన్‌చార్జీలతో నామమాత్రంగా సాగుతున్న కార్యకలాపాలు

నెలాఖరుకు మరికొందరు ఉద్యోగ విరమణ

బదిలీల ఫీవర్‌తో ఇంకొందరు



ఒంగోలు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేత, ఆయా శాఖల ఉద్యోగుల పర్యవేక్షణలో కీలకమైన ఉన్నతాధికారుల(హెచ్‌ఓడీ) పోస్టులు జిల్లాలో భారీగా ఖాళీగా దర్శనమిస్తున్నాయి. గడిచిన ఎన్నికల సమయంలో కొందరు ఇతర ప్రాంతాలకు బదిలీ కాగా మరికొందరు ఈ రెండు మూడు నెలల్లో ఉద్యోగ విరమణ చేశారు. ఇంకొన్ని శాఖలలో దీర్ఘకాలంగా కిందిస్థాయిలోని అధికారులే పూర్తి అదనపు బాధ్యత(ఎఫ్ఏసీ)లతో నెట్టుకొస్తున్నారు దీంతో ఆయా శాఖల పర్యవేక్షణ కొరవడింది. ఇలాంటివి జిల్లాలో దాదాపు 20 శాఖలు ఉండగా అందులో కొన్ని అత్యంత కీలకమైనవే ఉన్నాయి. మరోవైపు ఈ నెలాఖరుకు మరో ముగ్గురు ముఖ్యమైన అధికారులు ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ ప్రభావం జిల్లా పాలనా వ్యవస్థపై తీవ్రంగానే పడనుంది. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఆయా రంగాలు, శాఖలవారీగా లక్ష్యాలను నిర్దేశించింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ పెద్దల ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లాలో పురోగతి కత్తి మీద సాములా కనిపిస్తోంది.

అంతా ఇన్‌చార్జి పాలన

ఎన్నికల సమయంలో సొంత జిల్లాకు చెందిన అధికారులు బదిలీలల్లో భాగంగా జడ్పీ సీఈఓ జాలిరెడ్డి, డీపీఓ నారాయణరెడ్డి మరికొందరు బదిలీ అయ్యారు. అంతకు ముందే ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పదవీ విరమణ చేశారు. అలాగే ఈ రెండు మూడు మాసాల కాలంలో కొందరు జిల్లా అధికారులు బదిలీలు, పదవీ విరమణలు చేశారు. అలా ప్రస్తుతం డీఆర్వో, జడ్పీ సీఈఓ, డీపీఓ, ఐసీడీఎస్ పీడీ, పంచాయతీరాజ్ ఎస్ఈ, డీఎంహెచ్‌ఓ, ఆత్మ పీడీ, బీసీ కార్పొరేషన్ ఈడీ, ఇంటర్ విద్య ఆర్ఐఓ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, సెప్ సీఈఓ, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఎస్ఈ పోస్టులు ఖాళీగా ఉండి ఇన్‌చార్జీల పాలన నడుస్తోంది. కీలకమైన జడ్పీ సీఈఓతోపాటు ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వంటి రెండు పోస్టులకు డిప్యూటీ కలెక్టర్ హోదాలోని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్‌గా ఉన్న మాధురి ఇన్‌చార్జీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఒంగోలు డివిజనల్ అభివృద్ధి అధికారిగా ఉన్న ఉషారాణి డీపీఓతోపాటు గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా నోడల్ అధికారిగా ఉన్నారు. ఓడా వైస్ ఛైర్మన్‌గా ఉన్న విశ్వేశ్వరరావు డీఆర్వో ఇన్‌చార్జీగా ఉన్నారు. పీఆర్ ఎస్ఈగా గుంటూరు ఎస్ఈ ఇన్‌చార్జీగా ఉండగా ఇరిగేషన్ ఎస్ఈ నాగమురళీమోహన్ ఏకంగా మూడు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు ఇలా ఇతర శాఖలకు ఇన్‌చార్జీలే బాధ్యతాల్లో ఉండటంతో ఆయా విభాగాలలో అత్యవసర పనులు తప్ప క్రమపద్ధతిలో వ్యవహారాలు నడపడం లేదు.

ఉద్యోగ విరమణలు ఉన్నాయి

కాగా జిల్లాస్థాయిలో కీలక శాఖలైన మరో మూడింటిలో ఉన్నతాధికారులు ఈ నెలలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. జలవనరుల శాఖలో కీలకమైన ఉమ్మడి జిల్లాలోని ఎన్నెస్పీ ఆయకట్టు, వెలిగొండ, గుండ్లకమ్మ ఇతర ప్రాజెక్టులను పర్యవేక్షించే చీఫ్ ఇంజనీర్ కే.రవికుమార్ నెలాఖరులో ఉద్యోగ విరమణ చేయనున్నారు. అలాగే సుదీర్ఘ కాలం జిల్లాపై పూర్తి అవగాహనతో పనిచేస్తున్న గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ మర్దన్‌అలీ హౌసింగ్ పీడీ పేరయ్యలు కూడా ఈ నెలాఖరులో ఉద్యోగ విరమణ చేస్తున్నారు. ఇక మరికొందరు జిల్లా అధికారులు బదిలీ జరిగే అవకాశాలు ఉన్నాయన్న ఆలోచనతో మొక్కుబడిగా పనిచేస్తున్నారు. మొత్తంగా జిల్లాస్థాయి కీలకమైన హెచ్‌ఓడీ పోస్టులు భారీగా ఇన్‌చార్జీలతో సాగుతుండటంతో ఆయాశాఖలలో పర్యవేక్షణ లేకుండా పోయింది.

విమానాశ్రయం భూముల పరిశీలన

జేసీ గోపాలకృష్ణ, ఇతర అధికారుల హాజరు



భూములను పరిశీలిస్తున్న జేసీ

కొత్తపట్నం(ఒంగోలు నగరం), ఆగస్టు 21: ఒంగోలుకు సమీపంలో విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూములను బుధవారం జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పరిశీలించారు. కొత్తపట్నం మండలం అలూరు- అల్లూరు గ్రామాల మధ్య ఉన్న భూములను ఆయన పరిశీలించి అధికారులతో మాట్లాడారు. గతంలో వాన్‌పిక్ సంస్థ సేకరించిన భూముల్లో ప్రస్తుతం విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో 600 ఎకరాల భూమిని విమానాశ్రయం కోసం సేకరించనున్నారు. ఈ ప్రాంతంలోనే ఏర్పాటుకు కేంద్ర కమిటీ గతంలో భూములను పరిశీలించి వెళ్లింది. వైసీపీ ప్రభుత్వం విమానాశ్రయం ఏర్పాటుపై నీళ్లు చల్లింది. దీంతో ఈ ప్రక్రియ ఐదేళ్లుగా నిలిచిపోయింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావటంతో మళ్లీ కదలిక వచ్చింది. భూములను పరిశీలించిన జేసీకి కొత్తపట్నం తహసీల్దార్ మధుసూదనరావు, ఇతర రెవెన్యూ సిబ్బంది వివరాలను తెలియజేశారు. విమానాశ్రయ ప్రతిపాదిత భూమి సముద్రానికి ఎంత దూరంలో ఉంది, లోతట్టు ఉందా వివరాలను అడిగి తెలుసుకున్నారు.

పొజిషన్ సర్టిఫికెట్లతో కబ్జా

వైసీపీ హయాంలో భూఅక్రమాలు వెలుగులోకి

కుంటపోరంబోకు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ

ముడుపులు తీసుకొని ఇష్టారాజ్యంగా

వ్యవహరించిన కొందరు అధికారులు

కూటమి ప్రభుత్వం రాకతో బయటకు వస్తున్న అక్రమాలు

రికార్డులను జల్లెడపడుతున్న కొత్త అధికారులు



పొజిషన్ సర్టిఫికెట్ ద్వారా స్వాహకు యత్నాలు చేస్తున్న పోరంబోకు భూమి

దర్శి, ఆగస్టు 21 : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, స్థలాలకు రక్షణ లేకుండాపోయింది. వాటిని స్వాహా చేసేందుకు కొంతమంది అక్రమార్కులు కొత్తఎత్తులు ప్రదర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా కుంటపోరంబోకు భూములకు, ప్రభుత్వ స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లు తీసుకున్నారు. గతంలో పనిచేసిన అధికారులు కొంతమంది లక్షలాది రూపాయలు ముడుపులు తీసుకొని వైసీపీ నాయకులకు అడ్డగోలుగా సర్టిఫికెట్లు ఇచ్చారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులు రికార్డులను జల్లెడపట్టి అక్రమాలను వెలికితీస్తున్నారు. తాజాగా దర్శి రెవెన్యూలోని 450/7 సర్వేనెంబర్‌లోని కుంట పోరంబోకు భూమికి ఒక వైసీపీ నాయకుడు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పొజిషన్ సర్టిఫికెట్ తీసుకున్నాడు. ఈ విషయం కార్యాలయంలో సిబ్బందికి తెలిసినప్పటికీ అప్పుడు ఏమి మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయారు. ప్రభుత్వం మారటంతో కొత్త అధికారులకు గతంలో జరిగిన అక్రమాల సమాచారాన్ని ప్రస్తుత అధికారులకు అందిస్తున్నారు. 450/7 సర్వేనెంబర్‌లో 1.19 ఎకరాలు కుంటభూమి ఉంది అందులో 86 సెంట్లు రైల్వే లైను కిందపోయింది. ఇంకా 33 సెంట్లు ఖాళీగా ఉంది. దర్శి-తూర్పుగంగవరం ప్రధాన రహదారిని అనుకొన్ని ఉన్న ఈ స్థలం స్వాహాకు ఆ వైసీపీ నాయకుడు పథకం ప్రకారం పొజిషన్ సర్టిఫికెట్ తీసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం అక్కడ సెంటు ధర రూ.10 లక్షలకు పైగా ఉంది. సుమారు రూ.3 కోట్లు విలువ చేసే కుంట పోరంబోకు భూమిని కైవసం చేసుకునేందుకు పావులు కదిపాడు.

అదేవిధంగా దర్శి పట్టణంలో అనేక విలువైన స్థలాలకు వైసీపీ సానుభూతిపరులు పొజిషన్ సర్టిఫికెట్లు పొందినట్లు తెలుస్తుంది. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న సర్టిఫికెట్లను అడ్డుపెట్టుకొని ఆ స్థలాల్లో నిర్మాణాలు చేశారు. రికార్డుల్లో తమకు పూర్తి హక్కులు కల్పించుకునేందుకు నగర పంచాయితీ కార్యాలయానికి వెళ్లి పన్ను కట్టించుకోవాలని అక్రమార్కులు కోరుతున్నారు. గతంలో ఇచ్చిన పొజిషియన్ సర్టిఫికెట్లు చూపించి అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. బండిదారి, వాగుపోరంబోకు, కుంట పోరంబోకు భూములకు నిబంధనలకు విరుద్ధంగా అధికారులు ముడుపులు తీసుకొని సర్టిఫికెట్లు ఇవ్వటంతో ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఈ విషయంపై తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌ను వివరణ కోరగా కుంట పోరంబోకు భూమికి గతంలో పొజిషన్ సర్టిఫికెట్ తీసుకున్నట్లు సమాచారం తెలిసిందన్నారు. ఆ భూమికి సర్టిఫికెట్ పొందే అవకాశం లేదని చెప్పారు. ఆ భూమికి కంచె ఏర్పాటు చేసి భద్రపరుస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సర్టిఫికెట్లు తీసుకున్న వారి వివరాలు సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు మంత్రి పర్యటన

అద్దంకి, ఆగస్టు 21 : మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం పలు కార్య క్రమాలకు హాజరుకానున్నారు. ఉదయం 9 గంటలకు మార్టూరు, 9-30 గంటలకు కొండమంజులూరు, 9-45 గంటలకు భగవాన్‌రాజుపాలెం, 10 గంటలకు పంగులూరు, 10-30 గంటలకు జాగర్లమూడివారిపాలెం, 11 గంటలకు బొమ్మనంపాడు, 11-30 గంటలకు అద్దంకి పట్టణంలోని కాకానిపాలెం, 11-45 గంటలకు 4వ వార్డు, 12 గంటలకు ఆయిల్‌మిల్ రోడ్డు, 12-30 గంటలకు చినకొత్తపల్లిలో కార్యక్రమాలకు మంత్రి హాజరవుతారు.

సాగర్ కాలువలపై వైసీపీ నిర్లక్ష్యం

- ఐదేళ్లూ మరమ్మతులు పట్టించుకోని పాలకులు
- స్వచ్ఛందంగా కదిలిన రైతులు
- రూ.1.5లక్షలతో చేపట్టిన పూడికతీత పనులు



చినకొత్తపల్లి మైనర్‌లో ఎక్స్‌కవేటర్‌తో పూడికను తొలగిస్తున్న రైతులు

అద్దంకి, ఆగస్టు 21 : గత ఏడాది సాగర్ ఆయకట్టుకు సాగు నీరు విడుదల కాకపోవడం, వైసీపీ పాలకులు సాగర్ కాలువల మరమ్మతులను పట్టించుకోకపోవడంతో పంట పొలాలకు నీరు చేరే పరిస్థితి లేకుండా పోయింది. ప్రస్తుతం సాగర్ నీరు సాగుకు విడుదలైనా పొలాలకు చేరడం కష్టంగా మారింది. పూడికతీత పనుల విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ నిధులు లేవని తెలిపారు. దీంతో రైతులు స్వచ్ఛందంగానే కాలువ పూడిక తీత పనులు చేసుకునేందుకు సిద్ధమయ్యారు. వెంపరాల మేజర్, చినకొత్తపల్లి మైనర్ కాలువల పూడిక తీత పనులు బుధవారం నుంచి ప్రారంభించారు. ఆయకట్టులో వి.కొప్పెరపాడు, గోవాడ, చినకొత్తపల్లి, సాధునగర్ గ్రామాల రైతులు సుమారు 1.5 లక్షల రూపాయలను వసూలు చేసి రెండు ఎక్స్‌కవేటర్‌లతో పనులు చేస్తున్నారు. వెంపరాల మేజర్‌లో కొత్తూరు రోడ్డు నుంచి సుమారు 2కి.మీ. చినకొత్తపల్లి మైనర్‌లో సుమారు 4కి.మీ దూరం పూడిక తీత పనులు చేస్తున్నారు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్న 5 సంవత్సరాలూ సాగర్ కాలువల మరమ్మతులకు నిధులు మంజూరు చేయకపోవడంతో కాలువలు మరింత అధ్వానంగా మారాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులు కామినేని శ్యామలరావు, సోమేపల్లి రాము, నరిశెట్టి వీరాంజనేయులు, స్వాములు తదితరులు ఆయకట్టు రైతులను సమన్వయం చేసుకుంటూ పూడికతీత పనులు చేపడుతున్నారు.



వైభవంగా పోలేరమ్మ కొలుపులు

ఇంకొల్లు, ఆగస్టు 21 : మండలంలోని గొల్లపాలెంలో గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారి కొలుపులు వైభవంగా నిర్వహించారు. ప్రజలు పాడి పంటలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ అమ్మవారికి పాలపొంగళ్లు నైవేద్యంగా సమర్పించారు. కొలుపులు సందర్భంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రేపు సామూహిక రాజ్యలక్ష్మీ వ్రతాలు

చినగంజాం, ఆగస్టు 21 : భూసమేత భావనారాయణ స్వామి దేవస్థానంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం సామూహిక రాజ్యలక్ష్మీ వ్రతాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు జీ పిచ్చయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం రాజ్యలక్ష్మీ అమ్మవారికి విశేష పంచామృత స్నపన తిరువంజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి వ్రతంలో ముత్తయిదువులు, కన్యలు పాల్గొనవచ్చునని తెలిపారు. వ్రతంలో పాల్గొనే మహిళలు ఆలయ అర్చకులు మోహనలక్ష్మీనరసింహాచార్యులును సంప్రదించాలని పిచ్చయ్య కోరారు.

కుంకలమర్రు గ్రామ సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు జారీ

కుంకలమర్రు(పర్చూరు), ఆగస్టు 21: కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామ పంచాయతీ సర్పంచ్‌కు గ్రామంలో జువ్వా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించిన మంచినీటి పథకానికి పంచాయతీ ద్వారా నీటి సప్లయ్‌కి సంబంధించి గ్రామ సర్పంచ్‌కు జిల్లా పంచాయతీ అధికారి బుధవారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సర్పంచ్, గ్రామ కార్యదర్శి ట్రస్ట్‌కు నీటిని సరఫరా చేశారని దీనికి సంబంధించి వివరణ ఇవ్వాలని ఆ నోటీసులో పేర్కొన్నారు.

రైతులందరికీ పట్టాలు : ఆర్డీవో

సంతమాగులూరు, ఆగస్టు 21 : మండలంలోని గోపాపురం రెవెన్యూ గ్రామ పరిధిలోగల అగ్రహారం భూములు సాగు చేస్తున్న రైతులందరికీ పట్టాలను అందజేస్తామని ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి తెలిపారు. సంతమాగులూరు మండలంలోని గోపాపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని భూములను బుధవారం ఆర్డీవో పరిశీలించారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవి బాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


ముక్తేశ్వరంలో ఎబేట్‌ను చల్లిస్తున్న కార్యదర్శి బాజీ

సీజనల్ వ్యాధుల కట్టడికి చర్యలు

- మంత్రి రవికుమార్ ఆదేశాలతో గ్రామాల్లో పారిశుధ్య పనులు

బల్లికురవ, ఆగస్టు 21 : సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పలు గ్రామాలలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో శరవేగంగా శానిటేషన్ పనులు చేయిస్తున్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి నియోజకవర్గంలో విష జ్వరాలు అధికంగా ఉన్నాయని తక్షణమే ఆరోగ్య శిబిరాలు, శానిటేషన్ పనులు చేపట్టాలని జిల్లా ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెండు రోజుల కిందట జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ బల్లికురవను సందర్శించి తక్షణమే శానిటేషన్ పనులు చేయాలని ఆదేశించారు. దీనిపై బుధవారం మండలంలోని ముక్తేశ్వరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి షేక్ బాజీ విషజ్వరాలు వ్యాప్తి చెందకుండా ఎబేట్ మందును చల్లించారు. అలానే బావులలో నీటి క్లోరినేషన్ చేయించారు. రోడ్ల వెంబడి వ్యర్థాలు లేకుండా చర్యలు చేడతామని తెలిపారు. ఉప్పుమాగులూరు గ్రామంలో కార్యదర్శి ప్రసాదరెడ్డి గ్రామంలో ఉన్న మురికి కాలువల్లో వ్యర్థాలను తీయించి బ్లీచింగ్ సున్నం చల్లించారు. మండల కేంద్రంలో ఇన్‌చార్జి కార్యదర్శి అనిల్‌కుమార్ మండల కార్యాలయాలు ఉన్న వీధిలో మురుగు నీరు నిల్వలు లేకుండా చర్యలు చేపట్టారు. ఇన్‌చార్జి ఎంపీడీవో రాంబాబు, ఈవోపీఆర్డీ సుమతి పలు గ్రామాలలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించి సీజనల్ జ్వరాలు అదుపులోకి వచ్చే వరకు శానిటేషన్ పనులు కొనసాగించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు.

450 మంది రోగులకు వైద్య సేవలు

ఇంకొల్లు, ఆగస్టు 21 : మండలంలోని వంకాయలపాడు వలేవేటి సత్యవేణి గార్డెన్‌లో క్రీశే సత్యవాణి 4వ వర్ధంతి సందర్భంగా బుధవారం నిర్వహించిన ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరంలో 450 మంది రోగులకు ఉచితంగా వైద్య సేవలందించారు. వైద్య శిబిరాన్ని ప్రముఖ న్యాయవాది రావి సత్యనారాయణ ప్రారంభించారు. రోగులకు ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేసారు. ప్రముఖ వైద్యుడు పి.మురళీకృష్ణ, విష్ణుప్రియ, చైతన్య, సయ్యద్ నజీబ్‌ఉల్లా, షాలినీ, విద్యాసాగర్, శ్రావణ్ పాల్గొని రోగులకు వైద్య సేవలందించారు. కార్యక్రమంలో చెన్నకేశవాచార్యులు, టి.బుచ్చిబాబు, నిర్వాహకులు వలివేటి రామారావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో బాపట్ల వ్యక్తి అరెస్ట్

400 గ్రాములు స్వాధీనం

చీరాలటౌన్, ఆగస్టు 21 : గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని చీరాల వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల 33వ వార్డు ఆరవపాలెంకు చెందిన అత్తుమూరి ప్రేమ్‌కుమార్ మంగళవారం రాత్రి చీరాల ఆర్వోబీ వంతెన కింద గంజాయిని విక్రయిస్తున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి అతడిని పట్టుకున్నారు. అతడి వద్ద 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం బుధవారం కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ప్లేట్లు

అద్దంకిటౌన్, ఆగస్టు 21: మండలంలోని గోపాలపురం అంగన్‌వాడీ కేంద్రానికి దాతలు విద్యార్థులకు, వంటకు అవసరమైన సామగ్రిని అందజేశారు. బుధవారం గ్రామానికి చెందిన యర్రా కోటిస్వాములు, ఆదిలక్ష్మి దంపతులు, కుమారుడు , కోడలు గోపాలకృష్ణ, పూజిత గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు బ్యాగ్‌లు, ప్లేట్లు, గ్లాసులు, పలకలు, పెన్నులు, వాటర్ బాటిల్స్, డ్రాయింగ్ బుక్స్, చైర్స్, టేబుల్స్‌తో పాటు వంట పాత్రలు అందజేశారు. సూపర్‌వైజర్ ఇందిరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు అచ్చమ్మ, రమణకుమారి చిన్నారుల తల్లులు పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడు మృతి

చీరాలటౌన్, ఆగస్టు 21 : చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న వృద్ధుడు బుధవారం మృతి చెందారు. మృతుడు మంగళవారం సాయంత్రం చీరాల రైల్వే స్టేషన్‌లో అపస్మారక స్థితిలో పడి ఉన్నారు. రైల్వే పోలీసులు 108లో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. అతని వద్ద సూరారెడ్డి పాలెం - చీరాల రైల్వే టికెట్ ఉందని తెలిపారు. అలాగే తెలుపు రంగు నిండు చేతుల చొక్కా, నలుపు రంగు లోయర్ ధరించి ఉన్నట్లు తెలిపారు. ముఖంమీద కుడి పెదవి వైపు పుట్టు మచ్చ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలు తెలిసిన వారు 9440 627 646 నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. కేసు నమోదుచేసి, మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

చీరాలటౌన్, ఆగస్టు 21 : కోల్‌కతా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని చీరాల బార్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి చీరాల పట్టణంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలపై ఘోరాలకు పాల్పడుతున్న వారిపై శిక్షలు కఠినతరం చేస్తేనే దాడులు ఆగుతాయని అన్నారు. ర్యాలీలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

మూడోరోజూ కొనసాగిన వైద్య శిబిరం


బల్లికురవ, ఆగస్టు 21 : మండలంలోని ముక్తేశ్వరం గ్రామంలో మూడోవ రోజు బుధవారం కూడా వైద్య శిబిరం నిర్వహించారు. గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి భారతి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఎవరైనా గున్యా, జ్వరాలతో బాధపడుతుంటే వెంటనే సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. జ్వరాలు అదుపులోకి వచ్చే వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. కాచిచల్లార్చిన నీటిని తాగాలని సూచించారు.

అర్థమయ్యేలా బోధన చేయాలి

అద్దంకిటౌన్, ఆగస్టు 21: ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని ఎంఈవోలు డీ గంగాధరరావు, బీ సుధాకరరావు సూచించారు. బుధవారం ఎంఆర్‌సీ కార్యాలయంలో టీచ్‌టూల్ కార్యక్రమంలో భాగంగా అబ్జర్వర్‌లకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ బోధన విధానాన్ని అబ్జర్వర్‌లు పరిశీలించాలన్నారు. నేటి నుంచి కేటాయించిన ప్రకారం టీచర్ల బోధన పరిశీలించాలని, ఇలా వారానికి రెండు తరగతులు చొప్పున నెలకు 8 పూర్తి చేసి సంబంధిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల హెచ్‌యంలు, ఉపాధ్యాయులు ప్రోగ్రాంకు సహకరించాలని, టెక్నికల్ సమస్యలు ఏమైన తలెత్తినప్పుడు మాస్టర్ ట్రైనీలు నాగేశ్వరరవు, మల్లికార్జున, ధనలక్ష్మిల సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 28 మంది అబ్జర్వర్‌లు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన ఉండాలి

అద్దంకిటౌన్, ఆగస్టు 21: హెచ్‌ఐవీ, ఎయిడ్స్ వ్యాధులపై ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చైల్డ్ ఫండ్ ఇండియా వర్కర్స్ స్కీం డీఆర్‌పీ గాలి స్వరూప్‌కుమార్ అన్నారు. బుధవారం అద్దంకిలోని భవిష్య హైస్కూల్ నందు ఏపీ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థల ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ప్రతినిధులు మీకు తెలుసా అనే కార్యక్రమంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్ లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఆర్‌టీసీ రమేష్, అంజలీదేవి, వెంకటేష్, స్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదనరావు పాల్గొన్నారు.


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రతినిధులు


మొక్కజొన్నను పరిశీలిస్తున్న ఏవో కుమారి

ఎకరాకు మూడు కేజీల గుళికలు వేయాలి

బల్లికురవ, ఆగస్టు 21 : మొక్కజొన్న పంటలో మొవ్వ పురుగు, కత్తెర పురుగు నివారణకు రైతులు ఎకరాకు 3కేజీల గుళికలను ఆకు సుడులలో వేసుకోవాలని వ్యవసాయ అధికారి కుమారి తెలిపారు. మండలంలోని కొత్తూరు, వెలమవారిపాలెం గ్రామాలలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న, వరి నారుమడులను ఏవో పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి నారు మడులు సెంట్‌కు 160 గ్రాముల గుళికలు వేసుకుంటే చీడ పీడల నుంచి పంటను కాపాడుకోవచ్చన్నారు. రైతులు వరి నాట్లు వేసే ముందు ఎకరాకు 20కేజీల జింక్ సల్ఫేట్‌ను చల్లితే తెగుళ్ల బారినుంచి పంటను రక్షించు కోవచ్చని తెలిపారు. ఈ పరిశీలనలో వీఏఏ చెన్నకేశవ రెడ్డి, ప్రసన్న పాల్గొన్నారు.

డిగ్రీ కోర్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

చీరాలటౌన్, ఆగస్టు 21 : 2024-25 విద్యా సంవత్సరమునకు 2వ ఫేజ్‌లో డిగ్రీ కోర్స్ (బీఏ, బీకాం)కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వైఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మురళి తెలిపారు. గురువారం నుంచి శనివారంలోపు సంప్రదించాలని చెప్పారు.

ఈనాం సాగుదారులకు పాసుపుస్తకాలు

ఆర్డీవో సూర్యనారాయణ


రైతులతో మాట్లాడుతున్న చీరాల ఆర్డీవో సూర్యనారాయణ

బల్లికురవ, ఆగస్టు 21 : ఈనాం భూముల సాగుదారులకు రికార్డు ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తామని చీరాల ఆర్డీవో సూర్యనారాయణ పేర్కొన్నారు. గురువారం బల్లికురవ తహసీల్దార్ కార్యాలయంలో ఈనాం భూముల రికార్డులను పరిశీలించిన అనంతరం సాగు చేస్తున్న చెన్నుపల్లి, కొండాయపాలెం, ముక్తేశ్వరం, మక్కెనవారిపాలెం, కొత్తపాలెం గ్రామాల రైతులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో రైతులతో మాట్లాడుతూ 1986లోనే ఈనాందారులకు ఒక వంతు, రైతులకు రెండు వంతుల చొప్పున భూములు కేటాయిస్తూ రికార్డులో నమోదై ఉందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రికార్డు ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాలను అందజేస్తామని అయన తెలిపారు. ఇందుకు రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తు తాము ఎన్నో ఏళ్ల నుంచి భూములు సాగు చేస్తున్నామని ఇప్పుడు ఒక వంతు ఈనాందారులకు ఎలా కేటాయిస్తారని గతంలో కూడా పలు మార్లు సమావేశాలు జరగగా ఇదే విషయం తెలియజేశామని ఆర్డీవో దృష్టికి తీసుకు వచ్చారు. కలెక్టర్ దృష్టికి రైతులు తెలిపిన సమస్యను రికార్డును తీసుకు వెళతామని అయన రైతులతో తెలిపారు. సమావేశంలో ఇన్‌చార్జి తహసీల్దార్ రవికుమార్, వీఆర్వో వీరయ్య పాల్గొన్నారు.

భీమవరంలో నేత్రదానం

ఇంకొల్లు, ఆగస్టు 21 : మండలంలోని భీమవరంలో బుధవారం నేత్ర దానం జరిగింది. గ్రామానికి చెందిన అన్నెం కాంతయ్య (100) మృతి చెందారు. ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు నేత్రాలను సేకరించారు. నేత్రదానానికి సహకరించిన కాంతయ్య కుటుంబ సభ్యులు రాఘవయ్య, లక్ష్మి, శ్రీమన్నారాయణను కమిటీ సభ్యులు అభినందించారు.

బంద్ ప్రశాంతం


తహసీల్దార్ ప్రశాంతికి వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

చీరాలటౌన్, ఆగస్టు 21 : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన బంద్ బుధవారం చీరాల్లో ప్రశాంతంగా ముగిసింది. ఈక్రమంలో ప్రతినిధులు ఉదయం నుంచే చీరాల బస్టాండ్ వద్దకు చేరుకుని బస్‌లు నిలిపి వేశారు. అలాగే కొన్ని పాఠశాలలు, వ్యాపార సముదాయాలు స్వచ్ఛంగా మూశారు. పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగనీయకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మధ్యాహ్నం నుంచి వ్యాపారాలు దుకాణదారులు నిర్వహించారు.

మార్టూరు : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం మాల నాయకులు చేపట్టిన బంద్ కార్యక్రమం మార్టూరులో ప్రశాంతంగా ముగిసింది. మార్టూరు గ్రామంలోని వివిధ సంఘాలకు చెందిన మాల నాయకులు ఉదయం నేతాజీనగర్, రామ్‌నగర్ కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ద్విచక్రవాహనాలపై ర్యాలీగా బంద్ కార్యక్రమాన్ని కొనసాగించారు. తహసీల్దార్ టీ ప్రశాంతికి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో బొల్లాపల్లి జెన్నిబాబు, పవన్, ఉలాస గాంధీ, రవి, శామ్యూల్, షైలా నాగేశ్వరరావు పాల్గొన్నారు. స్టేషన్ హవుస్ ఆఫీసర్ శేషగిరిరావు, ఏఎస్ఐ సైదా బందోబస్తు నిర్వహించారు.

ఇంకొల్లు : ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ బుధవారం జరిగి బంద్‌కు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ రమణయ్య ఆధ్వర్యంలో ఎస్సై సురేష్, సిబ్బంది అల్లర్లు జరకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.


పంగులూరు : వర్గీకరణకు వ్యతిరేకంగా పంగులూరులో బుధవారం బంద్ నిర్వహించారు. అంబేడ్కర్ యూత్ సభ్యులు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, దుకాణాలను మూయించారు. కార్యక్రమంలో బొల్లా చెన్నయ్య, నరేంద్ర పాల్గొన్నారు.

బల్లికురవ : ఎస్సీ వర్గికరణను రద్దు చేయాలని కోరుతూ గురువారం మండలం కొప్పెరపాడు గ్రామంలో మాల సంఘం నేతలు బంద్ నిర్వహించారు. దేశ వ్యాప్త బంద్‌లో భాగంగా కొప్పెరపాడు ఉన్నత పాఠశాల, ఆంధ్రప్రగతి గ్రామిణ బ్యాంకును మూసివేయించారు. ఎస్సీ వర్గికరణను రద్దు చేసి అందరికి సమ న్యాం చేయాలని లేకుంటే ఉద్యమం తప్పదు అని వారు తెలిపారు. కార్యక్రమంలో దమ్ము కోటేశ్వరరావు, గంగయ్య, అంజనేయులు, రామారావు, నారాయణ పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : అద్దంకిలో మాల మహానాడు, ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. భవానీ సెంటర్ నుంచి బంగ్లారోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. పలు ప్రైవేట్ స్కూల్స్, బ్యాంక్‌లను, వ్యాపర సంస్థలను మూసి వేయించారు. కార్యక్రమంలో మాల మహానాడు అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడు అంకం కిరణ్‌కుమార్, నాయకులు నాగేశ్వరరావు, సుబ్బారావు, శ్రీకృష్ణ, పాల్గొన్నారు. రూరల్ సీఐ శివరామకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులతో బందోబస్తు నిర్వహించారు.


చినగంజాం : ఎస్సీ, ఎస్టీలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించాలని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మేడికొండ సునీల్ డిమాండ్ చేశారు. మాల మహానాడు నాయకులు బుధవారం బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు వరికూటి బుల్లిబాబు, కవలదాస్, చిన్న, నాగరాజు, పెద బాబు, వాసు, అఖిల్ పాల్గొన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సురేష్ బందోబస్తు ఏర్పాటు చేశారు. చీరాల ఇన్‌చార్జి డీఎస్పీ జగదీష్‌నాయక్, ఇంకొల్లు సీఐ రమణయ్య పరిశీలించారు.

పర్చూరు : పర్చూరులో బుధవారం బంద్ ప్రశాంతంగా ముగిసింది. బొమ్మల సెంటర్‌లో బస్సులను నిలిపివేసి ధర్నా చేశారు. మానవహారం ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ ప్రేమ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు వడ్డెముక్కల అబ్రహం, కంభం మార్కు, నలిగిల కిషోర్, ఇస్సాక్, స్వరాజ్ కుమార్, రత్నరాజు, వంశీ, సుధాకర్, రోశయ్య పాల్గొన్నారు. మార్టూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.శీతారామయ్య, నేతృత్వంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. యద్దనపూడి ఎస్సై డి.రత్నకుమారి, పర్చూరు ఏఎస్ఐ సురేష్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


సోపిరాలలో సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రభాకరరావు

ఓటర్ల జాబితా సర్వే పరిశీలన

చినగంజాం, ఆగస్టు 21 : మండలంలోని సోపిరాల గ్రామంలో జరుగుతున్న స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 డోర్ టూ డోర్ సర్వేని ఏఈఆర్వో, తహసీల్దార్ జి.ప్రభాకరరావు బుధవారం పరిశీలించారు. సోపిరాల పోలింగ్ స్టేషన్-274వ నెంబరులో నిర్వహిస్తున్న ఫొటో ఎలక్టోరల్ సర్వేలోని కొంత మంది ఓటర్ల జాబితాను బీఎల్‌వో యాప్‌లో ఆయన పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. ఈ సర్వేకి సంబంధించిన ఓటరు జాబితాలో ఏమైనా దిద్దుబాట్లు ఉంటే వెంటనే సరిచేయాలని తహసీల్దార్ సూచించారు. తప్పులుంటే ఫారం-8, డెత్, డబుల్ ఎంట్రీలు ఏమైనా ఉంటే ఫారం-7, నూతనంగా ఓటు నమోదు చేయాలనుకునే వారికి ఫారం-6ని బూత్‌లెవల్ అధికారుల యాప్‌లో దరఖాస్తు చేయాలన్నారు. కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారి ఆమంచి సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ ఈ.శ్రీనివాసరావు, మండల ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్ వై.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.


మలాది సుబ్బరామయ్యతో మాట్లాడుతున్న మంత్రి

పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి

అద్దంకి, ఆగస్టు 21 : పలు కుటుంబాలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం పరామర్శించారు. మండలంలోని చక్రాయపాలెంలో పిడతల నాగార్జున ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, తల్లి నెల రోజుల కిందట మృతి చెందారు. నాగార్జున కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన గుమ్మడి శ్రీనివాసరావు, యడ్లపల్లి వెంకటరత్నం, బొల్లా బసవమ్మ కుటుంబ సభ్యులను రవికుమార్ పరామర్శించారు. అద్దంకి పట్టణంలోని 14వ వార్డుకు చెందిన నాగూర్‌బాషా రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, కుటుంబసభ్యులను పరామర్శించారు. భవానీసెంటర్‌లో కొత్తగొర్ల పున్నారావు కేన్సర్‌తో బాధపడుతుండగా మంత్రి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. చెరువుకొమ్ముపాలెంలో ఆడిటర్ మలాది సుబ్బరామయ్య కుమార్తె ఇంజనీరింగ్ విద్యార్థిని జననీ ప్రసన్న డెంగ్యూతో మృతి చెందగా కుటుంబసభ్యులను మంత్రి గొట్టిపాటి ఓదార్చారు. ఆయనవెంట స్థానిక నాయకులు ఉన్నారు.



బోరుంటే నీరుండదు రెండూ ఉంటే పైపులైను ఉండదు!

- ఇదీ జిల్లాలో జలజీవన్ మిషన్ పరిస్థితి
- రూ. 305 కోట్ల పథకం అక్కరకు రాని వైనం
- గొంతులెండుతున్న గ్రామీణులు
- విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం

ఉదయగిరి : గండిపాళెంలో అర్ధంతరంగా ఆగిపోయిన పనులు

నెల్లూరు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఇంటింటికి తాగునీటి కుళాయి ఇవ్వాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రవేశపెట్టింది. 632 గ్రామ పంచాయతీల్లోని 1,912 నివాసిత ప్రాంతాల్లో 14,60,768 మంది జనాభాకు కుళాయిల ద్వారా పరిశుభ్రమైన నీటిని అందించడం ఈ పథకం లక్ష్యం. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 305 కోట్లు మంజూ రు చేసింది. అయితే గత ప్రభుత్వం ఆ లక్ష్యాన్ని నీరుగార్చింది. దీంతో పథకం అమలు పక్కదారి పట్టింది. రూ. కోట్లు ఖర్చు అయ్యాయి తప్ప ఫలి తం మాత్రం దక్కలేదు. బోరు వేసిన చోట కరెంటు ఉండదు. నీరున్న చోట బోరు వేయరు. ఈ రెండు ఉన్న చోట పైపులైన్లు వేయరు. ఇది జిల్లాలోని పథకం అమలు తీరు. అధికారుల లెక్కల్లో మాత్రం ఇప్పటికి నాలుగు లక్షల ఇళ్లకు తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు కానీ వాస్తవానికి అత్యధిక శాతం కుళాయిల్లో నీరు మాత్రం రావడం లేదు. అసలు ఈ పథకం అమలు తీరు తెన్నుల్లో ఏదో అక్రమాలు జరిగాయన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.


బుచ్చిరెడ్డిపాళెం : జొన్నవాడలో వేసిన బోరులో వస్తున్న బురద నీరు

క్షేత్రస్థాయి సమాచారం ఇదిగో...

- కావలి నియోజకవర్గం పరిధిలోని అల్లూరు మండలంలో జలజీవన్ మిషన్ ద్వారా ఇస్కపల్లిలో పైపు లైన్లు ఏర్పాటు చేశారు కానీ తాగునీరు సరఫరా కావడం లేదు. మిగిలిన 12 గ్రామాల్లో అసలు పనులే ప్రారంభమే కాలేదు.
- ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడులో మొత్తం 35 గ్రామాలు ఎంపికయ్యాయి. తొలి విడతలో ఐదు గ్రామాలు పూర్తి చేశారు. బిల్లులు రాలేదు. రెండో విడతలో 17, మూడో విడతలో 13 గ్రామాల్లో పనులకు టెండర్లు పూర్తయి మూడేళ్లు అవుతున్నా ఇప్పటివరకు పనులే మొదలు కాలేదు. ఉదయగిరి మండలంలో కుళాయి కన్షన్లు ఇచ్చినా ట్రాన్స్‌ఫార్మర్లు బిగించకపోవడంతో నీరు అందడం లేదు.
- కొండాపురం మండలం కొమ్మి పంచాయతీలో రెండు నెలలు మాత్రమే జలజీవన్ మిషన్ పథకం పనిచేసింది. ఆ తరువాత ఆగిపోయింది.
- కందుకూరు నియోజకవర్గం పరిధిలోని లింగసముద్రం మండలం సింగరాయపాళెంలో ఇంటింటికి కుళాయిలు బిగించారు. వాటర్ ట్యాంక్ కట్టారు. కానీ పైపు లైను వేయలేదు. పక్కనున్న వెంగలాపురం గ్రామ ట్యాంకు నుంచే సింగరాయపాలెంను నీరు ఇస్తున్నారు.

ఇవి ఉదాహరణలు మాత్రమే. జలజీవన్ పథకం పూర్తి స్థాయిలో పనిచేస్తున్న గ్రామాలు చాలా తక్కువ. కానీ అధికారుల లెక్కల్లో మాత్రం 90 శాతానికి పైగా ఇంటింటికి కుళాయిలు అమర్చి నీరు ఇస్తున్నట్లు చెబుతున్నాయి.

అధికారుల సమాచారం ఇది:

ఆగస్టు 7వతేదీ నాటికి జిల్లాలో 3,98,266 ఇళ్లకు కుళాయిలు అమర్చినట్లు పేర్కొన్నారు. జిల్లా మొత్తంపై 4,60,415 ఇళ్లకు కుళాయిలు అమర్చాలన్నది లక్ష్యం కాగా అందులో 4లక్షల ఇళ్లు పూర్తియినట్లు చెబుతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 57,334, కావలి, 36,378, కోవూరు64,708, నెల్లూరు రూరల్ 10,540, సర్వేపల్లి 73,196, ఉదయగిరి 65,541, వెంకటగిరి 33,840 ఇళ్లకు కుళాయిలు బిగించినట్లు అధికారులు లెక్కలు చెబుతున్నారు. అయితే ఈ పథకం నిర్వహణలో భారీగా అక్రమాలు జరిగాయన్న అనుమానంతో రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.


ఆత్మకూరు మండలం మురగళ్లలో అర్ధంతరంగా ఆగిన ఓహెచ్ఎస్ ట్యాంకు నిర్మాణం


అల్లూరు : బీరంగుంటలో పనులు ప్రారంభం కాకపోవడంతో అక్కడే ఉన్న పైపులు


బుధవారం రాత్రి వెంకయ్యస్వామికి నిర్వహించిన గజవాహన సేవ

వెంకయ్యస్వామికి గజవాహన సేవ

వెంకటాచలం, ఆగస్టు 21: మండలంలోని గొలగమూడిలో జరుగుతున్న వెంకయ్యస్వామి 42వ ఆరాధనోత్సవాల్లో భాగంగా బుధవారం వేకువ జామున గోపూజ, అనంతరం సుప్రభాతసేవ, అభిషేకం, పూజ, హారతి, ప్రసాద వినియోగం, ఉత్సవ విగ్ర హానికి అభిషేకం, సహస్ర నామార్చన కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 10 గంటలకు చినశేష వాహనంపై వెంకయ్యస్వామికి గ్రామోత్సవం, రాత్రికి గజవాహన సేవను నిర్వహించారు. ఈ సేవలను తిలకించడానికి భక్తులు తండోపతండాలుగా తరలివ చ్చారు. ఊరేగింపు ముందు ఏర్పాటు చేసిన పలు వాయిద్య విన్యాసాలు భక్తులను ఉత్సాహపరిచాయి. ఆశ్రమ ఈవో బాలసుబ్రహ్మణ్యం కార్యక్ర మాలను పర్యవేక్షించారు. కాగా గురువారం ఉదయం వెంకయ్య స్వామికి అశ్వవాహన సేవ, రాత్రికి పెదశేషవాహన సేవను నిర్వహించనున్నారు.


చినశేషవాహనంపై వెంకయ్య స్వామి

జిల్లాలో ఎస్ఐల బదిలీలు

నెల్లూరు,(క్రైం),ఆగస్టు 21: జిల్లాలో పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ జీ కృష్ణకాంత్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీల వివరాలు.. వరికుంటపాటు పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న కే తిరుపతయ్యను నెల్లూరు వీఆర్‌కు, కండలేరులో పనిచేస్తున్న కే కిషోర్‌బాబును అల్లూరుకు, అల్లూరు ఎస్ఐ పీ శ్రీనివాసులురెడ్డిని నెల్లూరు వీఆర్‌కు బదిలీ చేశారు. దిశ పోలీసు స్టేషన్‌లో ఉండి అటాచ్‌డ్‌పై డీసీఆర్‌బీలో పనిచేస్తున్న ఎన్ కాంతికుమార్‌ను సైదాపురానికి, సైదాపురం ఎస్ఐ డీఎస్ విజయ్ కుమార్‌ను నెల్లూరు డీసీఆర్‌బీకి, వీఆర్‌లో ఉన్న కే అంకమ్మను ఉలవపాడుకి, ఉలవపాడులో ఉన్న ఏ బాజీరెడ్డిని నెల్లూరు వీఆర్‌కి,కొండాపురంలో ఉన్న బీ మహేంద్రను డీసీఆర్‌బీకి బదిలీ చేశారు. కృష్ణపట్నం పోర్టులో ఉన్న ఎమ్ శివనాంచారయ్యను నెల్లూరు వీఆర్‌కి, నెల్లూరు వీఆర్‌లో ఉన్న ఎస్‌కె జిలానీని ఆత్మకూరుకు, ఆత్మకూరులో ఉన్న ఆర్ ముత్యాలరావును నెల్లూరు వీఆర్‌కి బదిలీ చేశారు. చిన్నబజారులో ఉన్న మహిళా ఎస్ఐ ఎస్‌డీ లతీఫున్నీషాను జలదంకికి, జలదంకి ఎస్ఐ ఆదిలక్ష్మి నెల్లూరు వీఆర్‌కి, నెల్లూరు రూరల్ ఎస్ఐగా ఉన్న కే స్వప్నను నవాబుపేట స్టేషన్‌కు బదిలీ చేశారు.


నెల్లూరు జీజీహెచ్ వద్ద జూనియర్ వైద్యుల నిరసన

కోల్‌కతా ఘటనపై కొనసాగుతున్న ఆందోళనలు

- నెల్లూరు జీజీహెచ్ వద్ద జూనియర్ వైద్యుల నిరసన
- కొవ్వొత్తులతో న్యాయవాదుల ప్రదర్శన
- కోవూరులో జర్నలిస్టుల నిరసన

నెల్లూరు(వైద్యం) ఆగస్టు 21 : కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారానికి నిరసనగా జూనియర్ వైద్యుల సంఘం చేస్తున్న ఆందోళన రోజురోజుకు ఉధృతమవుతున్నది. ఇందులో భాగంగా బుధవారం జూనియర్ వైద్యులు నెల్లూరు జీజీహెచ్ వద్ద నిరసన తెలిపారు. వారికి యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా యూని యన్ గౌరవాధ్యక్షుడు నరమాల సతీష్‌కుమార్ మాట్లాడుతూ కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నదని, జూడాలతోపాటు వైద్యులు కూడా ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసును స్వీకరించడం శుభపరిణామమన్నారు. నిందితులు ఎంతటి వారైనా వదిలి పెట్టకుండా కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సందాని బాషా, నగర అధ్యక్షుడు కమ్మటి శ్రీనివాసులు, సభ్యులు శ్రీనివాసరావు, జబ్బార్, పెంచలయ్య, మహేష్, శ్యామ్యూల్, రామాంజులు, రాజీవ్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ట్రంకురోడ్డుపై న్యాయవాదులు కొవ్వొత్తుల ప్రదర్శన

కొవ్వొత్తులతో లాయర్ల నిరసన

నెల్లూరు (లీగల్) : కోల్‌కతా ఘటనపై నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బుధవారం సాయం త్రం కోర్టు ప్రాంగణంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సంఘటనతో సంబంధం ఉన్న ఎంతటి వారినైనా శిక్షించాలని, ఇలాంటి దురాగతాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దురాగ తాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం, న్యాయస్థానాలు కఠినచర్యలు తీసుకువాలని వారు నినదించారు. తొలుత కోర్టు ప్రాంగణంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపిన న్యాయవాదులు కోర్టు బయటకు వచ్చి ట్రంకు రోడ్డుపై నిందితులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ వేనాటి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీ ఉమామహేశ్వరరెడ్డి, ఎం.సుందరయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో జర్నలిస్టులు..

కోవూరు : కోల్‌కతా ఘటనకు నిరసనగా బుధవారం పట్టణంలో జర్నలిస్టులు కొవ్వొత్తులతో ప్రదర్శన చేపట్టారు. గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన బజారుకూడలి వరకు సాగింది. అనంతరం బజారుకూడలిలో ప్రజాసంఘాలతో కలిసి మానవ హారం ఏర్పాటుచేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మంలో పత్రికా విలేకరులు, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.


కోవూరులో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న పాత్రికేయులు

జిల్లాలో బంద్ ప్రశాంతం

నెల్లూరు (హరనాథపురం), ఆగస్టు 21 : ఎస్సీ వర్గీకర ణకు నిరసనగా బుధవారం జిల్లాలో నిర్వహించిన భారత్ బంద్ ప్రశాంతగా జరిగింది. బంద్‌లో మాలమహానాడుతోపాటు ఎస్సీ సంఘాలు, బీఎస్పీ, విద్యార్థి, ఉద్యోగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎస్సీ రిజర్వేషన్‌కు లోబడి ఉపకులాలను వర్గీకరించే హక్కును ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పిస్తూ ఈనెల ఒకటిన సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుకు నిరసనగా బంద్ జరిగింది.బంద్‌తో నెల్లూరు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు మూత పడ్డాయి. వాహన రాకపోకలకు అంతరాయం కలిగింది. ఆర్టీసీ బస్టాండ్ కేంద్రంగా నాయకులు బంద్ పాటించారు. దీంతో ఆర్టీసీ వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. జిల్లాలోని మిగతా ప్రాంతాల్లో బంద్ అంతంతమాత్రంగానే జరిగింది.

మాలమహానాడు, మాలల జేఏసీ రాస్తారోకో :

బంద్‌లో భాగంగా నగరంలోని ప్రధాన ఆర్టీసీ కార్యాలయం వద్ద మాలమహానాడు రాష్ట్ర, జిల్లా నాయకులు, మాలల జేఏసీ ఆధ్వర్యంలో రాస్తారోకో జరిగింది. దీంతో బస్టాండు నుంచి ఇతర ప్రాంతాలకు, ఇతర ప్రాంతాల నుంచి బస్టాండులోకి వచ్చే బస్సులు గంటపాటు ఆగిపోయాయి. రాస్తారోకోను ఉద్దేశించి మాలమహానాడు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు స్వర్ణవెంకయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ఈ తీర్పును వెంటనే రద్దు చేయాలని కోరారు. ఇది కేవలం మాలలను అణగదొక్కే ప్రయత్నమన్నారు. త్వరలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని తెలిపారు. సెప్టెంబరులో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వాదనాల వెంకటరమణ, నెల్లూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఎంబేటి ఏసునాయుడు, నాయకులు బల్లి వెంకయ్య, లాలం పెంచలయ్య, స్వర్ణ నవీన్‌కుమార్, అరవ ప్రభాకర్, బల్లి శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట రాస్తారోకో చేస్తున్న మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు


ఆర్టీసీ ఎదుట మోహరించిన పోలీసు బలగాలు

ప్రతి ఊరిలో గ్రామసభలు నిర్వహించాలి



సమీక్షలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్

ఆత్మకూరు, ఆగస్టు 21: మండలంలోని ప్రతిఊరిలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించి ప్రజలకు ఉపాధి పనులపై అవగాహన కల్పించాలని ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సభలకు 30శాతం మంది ప్రజలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ సర్పంచ్ అధ్యక్షతన జరగనున్న సభలకు ప్రతి పంచాయతీకి ఒక మండలస్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించామన్నారు. ఉపాధిహామీ పథకంలో కూలీలకు కల్పించనున్న హక్కులు, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనుల ఎంపిక, ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలు తెలియజేయాలని వివరించారు. ప్రజాప్రతినిధులు, ప్రజలకు ముందుగా తెలియజేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం ఏపీవో శిరీషా మాట్లాడుతు ఉపాధిపనులు ఎంపికపై వివరించారు. కార్యక్రమంలో మండల అధికారులు, కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

చేతిపంపు తొలగించి
ఇంటికి నీటి సరఫరా

● శంకరనగరంలో వైసీపీ నేత నిర్వాకం

అనంతసాగరం, ఆగస్టు 21: వైసీపీ నేతల దుశ్చర్యలకు అడ్డుఅదుపు లేకుండా పోయింది. మండలంలోని శంకరనగరంలో వైసీపీ నేత రవికుమార్‌రెడ్డి తన ఇంటి అవసరాల కోసం ఇంటి ముందు వీధిలో ఉన్న చేతిపంపు పైభాగాన్ని తొలగించి పైపులతో ఇంటికి కనెక్షన్ ఇచ్చి నీటిని వాడుకుంటున్నాడు. అధికారం ఉందన్న అహంతో నాలుగేళ్లుగా వాడుకొంటున్నట్లు స్థానికులు వాపోయారు. ఈ విషయం అధికారులకు తెలిసిన మౌనం దాల్చారు. పంచాయతీ అధికారులకు పిర్యాదు చేసిన ఫలితం లేదని అతనిపై చర్యలు తీసుకొని చేతిపంపును గ్రామస్థులు వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆ డ్యూటీ మాకొద్దు బాబోయ్

● ఎంఈవోకు వెల్ఫేర్ అసిస్టెంట్ల వినతి

వరికుంటపాడు, ఆగస్టు 21: ఇప్పటికే అనేక పనులతో సతమతమవుతున్న మాకు మరుగుదొడ్ల ఫొటోలు తీసే డ్యూటీ వద్దు బాబోయ్ అంటూ బుధవారం మండలంలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులకు మినహాయింపు ఇచ్చిన ప్రభుత్వం ఆ భారాన్ని తమపై మోపడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ప్రతినిత్యం పాఠశాలలకు వెళ్లి మరుగుదొడ్ల ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదుచేసే బాధ్యత నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్థానిక విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో షావుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు.

ఉదయగిరిని జిల్లా చేయాలని మంత్రికి వినతి



మంత్రి ఆనంకు వినతిపత్రం ఇస్తున్న జిల్లా సాధన ఉద్యమ నాయకులు

ఉదయగిరి రూరల్, ఆగస్టు 21: అభివృద్ధిలో వెనుకబాటుతనంలో ఉండి వనరులలేమితో ఉన్న ఉదయగిరిని జిల్లా చేయాలని జిల్లా సాధన ఉద్యమనాయకులు రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కోరారు. బుధవారం వారు నెల్లూరు క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల్లో వెనుకబడిన 21 మెట్ట మండలాలను కలుపుతూ ఉదయగిరిని జిల్లాగా చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సాధన ఉద్యమ నాయకులు వేణుగోపాల్, షేక్ ఎండీ ఖాజా, మూర్తి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు ప్రారంభం

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), ఆగస్టు 21: నందిపాడు సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఇండియన్ పెట్రోల్‌బంకును బుధవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పీ చెంచలబాబు యాదవ్, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సోదరుడు కాకర్ల వెంకట్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో పోలీసు హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ ఎం. చిరంజీవిరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, ఉదయగిరి టీడీపీ నేత బయ్యన్న, నాయకులు ఉండేలా గురవారెడ్డి, చప్పిడి హజరత్ యాదవ్, పెట్రోల్‌బంకు నిర్వాహకుడు నరసింహాయాదవ్ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

బిట్రగుంట : పాత బిట్రగుంట ద్వారకానగర్‌లో వెలసిన షిర్డీ శేషసాయి మందిర ప్రాంగణంలో ఏలూరు డీఎస్పీ ఉప్పుటూరి నాగరాజు తన తండ్రి ఉప్పుటూరి వెంకటసుబ్బయ్య మూడో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పేదలకు దుప్పట్ల పంపిణీ చేసి అన్నసంతర్పణ చేపట్టారు. స్వర్గీయ వెంకటసుబ్బయ్య సతీమణి రామతులసమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మందిర వ్యవస్థాపకులు కుట్టుబోయిన బ్రహ్మానందం, సాయిబాబా మందిర కమిటీ సభ్యులు పాలొన్నారు.

సోమశిల రక్షణకు చర్యలు తీసుకోవడం హర్షణీయం



సీఎం చంద్రబాబు, మంత్రి ఆనం చిత్రపటాలకు నాయకుల పాలభిషేకం

సంగం, ఆగస్టు 21: సోమశిల జలాశయ ప్రాజెక్టు రక్షణకు నిధులు కేటాయించి పనులు పూర్తయ్యేలా సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవడం హర్షణీయం అని రైతు సంఘం జిల్లా నాయకులు పిట్టు రేణుకారెడ్డి అన్నారు. బుధవారం ఆయన స్థానిక రైతులతో కలిసి సంగం బస్టాండ్‌లో సీఎం నారా చంద్ర బాబునాయుడు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేసి మాట్లాడారు. వైసీపీ హయాంలో సోమశిల జలాశయానికి వచ్చిన వరదతో ఆప్రాన్‌తో దెబ్బతిందన్నారు. అలాగే గేట్ల రోప్ దెబ్బతిని కొన్నిగేట్లు పనిచేయడం లేదన్నారు. దెబ్బతిన్న ఆప్రాన్‌కు మరమ్మతులు చేయాలని జిల్లా రైతాంగం తరుపున ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నాటి ముఖ్యమంత్రి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ఇచ్చిన హామీని 70రోజుల్లోనే అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడంపై సీఎం, అందుకు కృషి చేసిన మంత్రి ఆనంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సంగం, పెరమన, కోలగట్ల, జంగాలదొరువు రైతులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



వెంకట్రావును సన్మానించిన ఉపాధ్యాయుల బృందం

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), ఆగస్టు 21: విధినిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జడ్పీ సీఈవో కన్నమనాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు నందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రికార్డు అసిస్టెంట్ నల్లబోతుల వెంకట్రావు. బుధవారం ఆయన్ను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, ఉపాధ్యా యులు మన్సూర్, ఫాతీమాజాన్, ఇలియాజ్, షాహీన, శ్రీరాములు, భాస్కర్, కృష్ణారెడ్డి, ఓబులరెడ్డి, శాస్త్రి, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా తీసుకోవాలి

ఉదయగిరి రూరల్, ఆగస్టు 21: పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటి వాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జీ.కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కళాశాలలో విద్యార్థులతో కలిసి ఔషధ మొక్కలు నాటి వాటి పెంపకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మొక్కలను నాటి సంరక్షిస్తే పర్యావరణ పరిరక్షణ సాధ్యమౌతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీ.రమేష్, సీనియర్ ప్రొఫెసర్లు పాల్, సునీత, నారాయణస్వామి, కిషన్‌తేజ, బాలచందర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

సంగం, ఆగస్టు 21: తమ కులస్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎరుకుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివ తెలిపారు. బుధవారం స్థానిక ఎస్టీ కాలనీలో ఎరుకుల సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి ఎరుకుల కులస్థులందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల ఎరుకుల సేవా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కట్టా శీనయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అందుబాటులోకి గాలికుంటు వ్యాధి వ్యాక్సిన్

ఏఎస్ పేట, ఆగస్టు 21: గాలికుంటు వ్యాధికి వ్యాక్సిన్ అందుబాటులో ఉందని పశువైద్య శాఖ ఏడీ రాఘునాథ్ తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని చిరమణ, రాజవోలు, ఏఎస్ పేటలోని పశువుల వైద్యశాలలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అవకాశాన్ని జీవ, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డీఎస్పీ, సీఐలకు సన్మానం

ఆత్మకూరు, ఆగస్టు 21: ఆత్మకూరులో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ వేణుగోపాల్, సీఐ గంగాధరరావును బుధవారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీధర్, పలువురు జనసేన నేతలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో జనసేన నేతలు ప్రసాద్, నాగరాజు, దాడి భాను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటో రవాణా ఖర్చులు

ఆత్మకూరు, ఆగస్టు 21: అప్పారావుపాళెం సమీపంలోని కొట్టాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం కంచి పరమేశ్వ రరెడ్డి ఆటో రవాణా ఖర్చులకు రూ.45వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవోలు జ్యోతి, చలపతి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీలత, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అల్లంపాటి సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణపై అవగాహన

వరికుంటపాడు, ఆగస్టు 21: పెద్దిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు చలపతి ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జేవీవీ సభ్యులు, ఆంగ్లఉపాధ్యాయుడు ఆర్.నాగార్జున, శ్రీహరి, జలీల్‌సుల్తాన్, చిన్న రామయ్య తదితరులు పాల్గొన్నారు.

బంద్ పాక్షికం



అల్లూరులో బంద్ నిర్వహిస్తున్న దళితులు



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దళిత సంఘం కార్యకర్తలు

కావలి టౌన్,ఆగస్టు 21: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఇచ్చిన భారత్ బంద్ పట్టణంలోని కొన్ని విద్యాసంస్థలకే పరిమితమైంది. దళిత సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు నిరసన చేపట్టి ఎస్సీ రిజర్వేషన్‌కు, క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేవలం కొన్ని విద్యాసంస్థలు మూత తప్పితే పట్టణంలో బంద్ ప్రభావం కనిపించలేదు. బంద్‌లో మాలమహానాడు నేతలు మొహం చాటేయడం చర్చనీయంశంగా మారింది.

అల్లూరు: దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ బంద్ పిలుపులో భాగంగా మండలకేంద్రంలో దళితులు బంద్‌ను నిర్వహించారు. పాతబస్టాండు కూడలిలో వాహనాలను నిలిపివేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు మాట్లాడారు. కేంద్రం రాజ్యాంగంలోని ఎస్సీ, ఎస్టీ చట్టాలను నిర్వీర్యం చేస్తున్నట్లు ఆరోపించారు. రాబోవు రోజుల్లో ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉండేలా చట్టాలను సవరించి దళిత, గిరిజన వర్గాల జీవనాన్ని నీరుగార్చేలా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మండిపడ్డారు. మాల, మాదిగలందరూ ఒకేతల్లి బిడ్డ ల్లా మెలుగుతుంటామని నేటికీ అలానే ఉంటామన్నారు.

ఉలవపాడు: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన బంద్ మండలంలో ప్రశాంతంగా జరిగింది. అంబేద్కర్ ఆసోసియేషన్, మాలమహా నాడు, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు ఉలవ పాడుతోపాటు పలు గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాలను బంద్ పాటించేలా చేసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వర్గీకరణ వ్యతిరేక వినతి పత్రాలు అందచేశారు.

అభివృద్ధికి ఢోకా ఉండదు

- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి
- తుమ్మలపెంట రోడ్డుకు 1న శంకుస్థాపన.. జనవరి 1న ప్రారంభం
- మాజీ ఎమ్మెల్యే వంటేరుతో కలిసి జెండా ఐకాన్ సందర్శన



జాతీయ జెండా ఐకాన్ వద్ద ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, స్థానిక నేతలు

కావలి, ఆగస్టు 21: కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి ఢోకా ఉండదని అందుకు నిదర్శనమే సోమశిల ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించి ప్రాజెక్టుకు నిధుల కేటాయించడం అని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణా రెడ్డి అన్నారు. పట్టణంలోని ట్రంకు రోడ్డులోని 100అడుగుల జాతీయజెండా ఐకాన్‌ను బుధవారం సాయంత్రం ఆయన మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డితో కలిసి సందర్శించి అక్కడ సెల్ఫీలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కావలి-తుమ్మలపెంట రోడ్డు పనులకు సెప్టెంబరు 1న మహిళలతో శంకుస్థాపన చేయిస్తామన్నారు. అంతకుముందు కావలి నుంచి 9కి.మీ తుమ్మలపెంట వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ రోడ్డు పనులు ప్రారంభిస్తామన్నారు. జనవరి 1వ తేదీన రోడ్డ నిర్మాణ పనులు పూర్తి చేయించి నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటామన్నారు.

ప్రజలు నీవెంట ఉన్నారు : మాజీ ఎమ్మెల్యే వంటేరు

నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే కావ్య వెంటే ఉన్నారని మాజీ ఎమ్మెల్యే వంటేరు కొనియాడారు. వైసీపీ పాలనలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడని చెప్పారు. అవినీతిపరులను వదలవద్దని కావలి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డికి సూచించారు.

పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించండి : మోషే



లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న మోషే

కందుకూరు, ఆగస్టు 21: పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యం కల్పించాలని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌లో కలిసి వినతి పత్రం అందజేసినట్లు టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధి కార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలి పారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న కాలంలో అనేకమంది కుటుంబాలను సైతం పక్కనపెట్టి పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే ధృడసంకల్పంతో పని చేశారని, అలాంటి వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా, 2019- 24 మధ్యకాలంలో పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులలో, పార్టీ పదవులలో మొదటి ప్రాధాన్యం ఇస్తామని లోకేష్‌బాబు భరోసా ఇచ్చారని ఆయన తెలిపారు.

ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదినం

కావలి టౌన్, ఆగస్టు21: మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక వెంకటేశ్వర థియేటర్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. మెగా అభి మానుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా చిరంజీవి యువత జిల్లా నాయకులు ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు పాల్గొన్నారు. ముందుగా చింతాల కేక్‌కట్ చేయగా అభిమానులు తినిపించారు. అనంతరం పెద్దఎత్తున భాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో చేగు నారాయణ, సుందర్, బీ రాజు, సందీప్ పాల్గొన్నారు.

వైభవంగా గ్రామోత్సవం



బిట్రగుంట: బోగోలు మండలం సుందరగిరివారి కండ్రిక పాతూరులో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆంజనేయస్వామి, శంఖు, చక్ర నామాల గ్రామోత్సవంను వైభవంగా నిర్వహించారు. ఉదయం నవగ్రహహోమం, సాయంత్రం లక్ష్మీ కుంకుమ పూజను బ్రహ్మశ్రీ రాపూరు గోవిందరాజు ఆచారి యాగ్నిక బృందంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు మాజీ సర్పంచు కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, స్థానిక టీడీపీ నేతల ఆహ్వానం మేరకు కావలి ఎమ్మెల్యే దగు మాటి వెంకట క్రిష్ణారెడ్డి పూజల్లో పాల్గొన్నారు. రాత్రి ప్రతిష్ఠ విగ్రహాలకు పుష్పాభిషేకం, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

కొనసాగుతున్న ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు

కలిగిరి, ఆగస్టు 21: చంద్రారెడ్డిపాలెం కోదండరామ స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయం ప్రాంగణం వద్ద భక్తులు, నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. పంచగవ్య ఆరాధన, ప్రాసన, అధివాస హోమం, నిత్యహోతం, క్షీరాధివాస, జలధివాస, పంచగవ్యాధివాస కార్యక్రమాలను బ్రహ్మశ్రీవైఖానస ఆగమ భట్టారక టీటీడీ గోల్డ్ మెడలిస్ట్ నారాయణం వెంకటరమణ దీక్షితులు(తెల్లపాడు) ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులకు మూడుపూటలా అన్నసం తర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

నేడు స్వామివార్ల విగ్రహస్థాపన, కల్యాణం

ఆలయంవద్ద గురువారం సీతారామ, లక్ష్మణ హనుమత్ స్వామి వార్ల విగ్రహ స్థాపన, కలశస్థాపన అనంతరం సీతారామ కల్యాణం వేదపండితుల ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

బీఎల్వోలకు శిక్షణ తరగతులు

అల్లూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండల బీఎల్వోలకు తహసీల్దారు లక్ష్మీ నారాయణ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, జాబితాలోని తప్పులు, సవరణలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమిషనరు, ఎలక్షన్ సూపర్‌వైజర్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

వలేటివారిపాలెం: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ప్రసాద్‌బాబు తెలిపారు. మండలంలోని శాఖవరం రైతు సేవా కేంద్రంలో మొక్కలు నాటారు. శాస్త్రవేత్త లు డాక్టర్ జి వెంకటేష్, డాక్టర్ నిహారిక, డాక్టర్ జ్యోతి, మయాంక్, వీఏఏ గౌతమి పాల్గొన్నారు.

సాయిపేటలో రెండోరోజు ప్రత్యేక పూజలు

కొండాపురం, ఆగస్టు 21: సాయిపేటలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల్లో భాగంగా బుధవారం విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం మహాగణపతిపూజ, అగ్నికార్యం, విశ్వకర్మసూక్త, పురుష సూక్త, నారాయణసూక్త, రుద్రనమక చమకసూక్త హోమాలు, అభయాంజనేయస్వామికి విశేష పూజలు చేపట్టారు. సాయంత్రం విగ్రహాలకు పంచామృత మహాస్నపనం, మహాగణపతి తదితర పూజలు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

సొంత ఇంటి కల నెరవేర్చాలి

● ఎమ్మెల్యేకు యానాదుల వినతి

కందుకూరు, ఆగస్టు 21: నియోజకవర్గంలో యానాదుల కుటుంబాలకు నివాస స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని బుధవారం యానాది సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షుడు చేవూరి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు యానాదులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యానాదులకు నివాస స్థలాలు ఇవ్వడమే కాదు.. వారందరికీ పక్కాగృహాలు నిర్మించి ఇచ్చే బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కొమరగిరి మాల్యాద్రి, యాటగిరి ప్రసాదరావు, మల్లవరపు సీత, చలంచర్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలపై ప్రచారం నిర్వహించాలి

కావలి టౌన్, ఆగస్టు 21: పంచాయితీరాజ్ ఆధ్వర్యంలో ఈ నెల 23నుంచి జరుగనున్న గ్రామసభలపై ప్రచారం నిర్వహించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు తాళ్లూరు మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ విషయంపై బుధవారం కావలి ఈవో పీఆర్డీ మహేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట మండల కార్యదర్శి రాధాకృష్ణయ్య పాల్గొన్నారు.

బిట్రగుంట: గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో వెంకటసుబ్బారావు కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో మండలస్థాయి అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడారు. అలాగే తహసీల్దారు సురేష్‌బాబు, ఏపీవో శ్రీనివాసులు మాట్లాడారు. ఉపాధి కూలీలు, రైతులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రామసభలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఇన్‌చార్జి ఏతఈ శ్వేత, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

లింగసముద్రం: అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకంపై జరిగే గ్రామసభలను జయప్రదం చేయాలని ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ టిఏలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, కందుకూరు ఏపీడి జె బాబూరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించాలి

లింగసముద్రం, ఆగస్టు 21 : మండంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించాలని బిటిఎ, ఎస్టియు ఉపాధ్యాయ సంఘాల నేతలు ఎంఈఓ-2 శివకుమార్‌ను కోరారు. బుధవారం లింగసముద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో బిటిఎ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కల్లగుంట మోహన్‌రావు, ఎస్టియు మండల ప్రధాన కార్యదర్శి చాట్ల ప్రదీపరాజు, నేతలు ఎంఈఓ శివకుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీసు సంబంధ విషయాలు, డిప్యుటేషన్స్, సెలవులు తదితర సమస్యలు ఉన్నాయని, పని సర్దుబాటులో కూడా అన్ని యూనియన్స్‌ను పిలిచి పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా సంఘాల నేతలు మాధవరావు, వెంకట్రావు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

వలేటివారిపాలెం, ఆగస్టు 21 : భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కందుకూరు నియోజకవర్గ బీజేపీ సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు కోరారు. మండల కేంద్రమైన వలేటివారిపాలెంలో బీజేపీ మండల అధ్యక్షుడు డేవిడ్ కరుణాకరన్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో హరిబాబు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలన్నారు. బీజేపీ నాయకులు ప్రతి గ్రామంలో పర్యటించి సమస్యలను తెలుసుకొని అధికారులతో చర్చించి పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేష్, వెంకటేష్, నరసింహం, అబ్రహం, మంగి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంద్ర కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దగుమాటి

బిట్రగుంట: బోగోలు మండలం నాగులవరంకు చెందిన జిల్లా టీడీపీ నాయకుడు కాంద్ర రఘురామ నాయుడు తల్లి కాంద్ర రాగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణా రెడ్డి బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎం.నాగేశ్వరావు, నాగరాజు, ఎల్.మాధవరావు, ఎం.వెంకయ్య, సుధాకర్, కాంద్ర సతీష్ నాయుడు, రమేష్‌రెడ్డి, శ్రీనివాసులు, బీజేపీ మండల కన్వీనర్ ఎన్ఎస్‌యాదవ్ ఉన్నారు.

మోటారుసైకిల్ చోరీపై ఫిర్యాదు

కావలి రూరల్, ఆగస్టు21: మోటారుసైకిల్ చోరీపై బుధవారం కావలి రెండో పట్టణ పోలీసులకు ఇంజనీరింగ్ విద్యార్థి పులిబండ్ల వినీత్‌కుమార్ ఫిర్యాదు చేశాడు. స్థానిక విట్స్ కళాశాలలో ఇంజనీరింగ్ చదివే వినీత్ కుమార్ నార్త్ జనతాపేటలోని రామాలయం సమీపంలో రూంలో ఉంటున్నాడు. ఈ నెల 15న రూం వద్ద పార్కింగ్‌లో ఉంచిన బైక్ 16న ఉదయం కనిపించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ గోపిచంద్ కేసు నమోదు చేశారు.